RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

సంపుటి : 11 || సంచిక : 290 || గుంటూరు || గురువారం, ఏప్రిల్ 17, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12

# అవసరాలు తీర్చండి



- నేడు మీరు సాయం చేస్తే.. రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటాం
- స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వండి
- అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరిన సీఎం చంద్రబాబు
- దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నాం
- రాజధాని లేకపోవడం వల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలు ఉన్నాయి

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం 10 నెలలుగా తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానాల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించామని సీఎం అన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని... దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నా మని సీఎం అన్నారు. రాజధాని లేకపోవడం వల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలు ఉన్నాయని సీఎం వివరించారు. ఈ కారణంగానే ప్రజల భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేపట్టామని రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాష్ట్ర పర్యటనకు - మిగతా3లో



## రెండు రకాల గుర్రాలు.. గుజరాత్‌లో కాంగ్రెస్ వ్యూహంపై రాహుల్

- కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్నప్పటికీ రాష్ట్రంలో వాళ్లను (బీజేపీ) ఓడిస్తాం
- పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తాం
- ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటం
- ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసు

# ఏపీ రాజ్యసభ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల

### విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ
### మే 9న పోలింగ్




**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 16):**

ఏపీలో ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ ఎంపీ స్థానానికి ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించను న్నట్లు ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 22న నోటిఫికేషన్ జారీ చేస్తారు. 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 30న నామినేషన్ల పరిశీ లన ఉంటుంది. మే 2 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. మే 9న ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ఉంటుంది. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్లు లెక్కిస్తారు. 13వ తేదీలోపు ఈఎన్నికల ప్రక్రియ పూర్తికానుంది.

## రాజధానిలో టవర్ల నిర్మాణానికి టెండర్ల ఆహ్వానం



**అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది సీఆర్డీఏ. హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ. 1,126 కోట్లకు టెండర్‌లను ఆహ్వానించింది. అలాగే సచివాలయం 1, 2 టవర్ల కోసం రూ. 1,897 కోట్లకు, సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ. 1,664 కోట్లతో టెండర్లు జారీ చేసింది. మొత్తం 5 టవర్లను రూ. 4,668 కోట్ల వ్యయంతో చేపట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. మే 1న సచివాలయ, హెచ్?వోడీ టవర్లకు టెక్నికల్ బిడ్లను సీఆర్డీఏ తెరువనుంది. సచివాలయంలో ఉండే హెచ్‌వోడీలకు సంబంధించి 45 అంతస్థులతో ఒక టవర్ నిర్మాణం, మిగతా టవర్లు 40 అంతస్థులతో నిర్మాణం జరుగనుంది. ఈ సచివాలయం టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్టక్చర్‌తో నిర్మించాలని సీఆర్డీఏ టెండర్ షెడ్యూల్‌లో పేర్కొంది.



## సీఎన్‌జీ ఆటోలపై నిషేధం!

- సీఎన్‌జీ ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలతో భర్తీ చేయనున్నారనే వార్తలు
- సీఎన్‌జీతో నడిచే ఆటోరిక్షాలపై నిషేధం విధిస్తామన్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు
- ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా ఢిల్లీ సర్కార్ పనిచేస్తోంది
- త్వరలోనే 'ఈవీ పాలసీ 2.0'ను తీసుకురావడానికి సన్నద్ధం

# రాష్ట్రాలకు పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వాలి



- రాష్ట్ర పర్యటనలో ఆ సంఘ ప్రతినిధులను కలిసిన మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.
- ఆర్థిక సంఘానికి పార్టీ తరఫున విజ్ఞప్తి చేశాం
- ంద్రం నుంచి రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటా గురించి ప్రస్తావించాం
- ఆర్థిక సంఘంలో డాక్టర్ వైవీ రెడ్డి ఉన్నప్పుడు రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పన్నుల వాటాను తొలిసారిగా 32 శాతం నుంచి 42 శాతం వరకు పెంచుతూ సిఫార్సు

**విజయవాడ:**

రాష్ట్రాలకు పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వాలని 16వ ఆర్థిక సంఘానికి వైఎస్సార్‌సీపీ విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర పర్యటనలో ఆ సంఘ ప్రతినిధులను కలిసిన మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన అక్కడే మీడియాతో మాట్లాడారు. పన్నుల వాటా లెక్కకు 2011 జనాభా లెక్కల పరిగణన 1971 తర్వాత పలు రాష్ట్రాలలో జనాభా తగ్గింది. ఇప్పుడు ఆయా రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోంది. కాబట్టి పన్నుల వాటాలో ప్రత్యేక బోనస్ కూడా ఇవ్వాలని ఆర్థిక సంఘానికి బుగ్గన నివేదించారు. పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వాలి: 16వ ఆర్థిక సంఘానికి పార్టీ తరపున విజ్ఞప్తి చేశాం. కేంద్రం నుంచి రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటా గురించి ప్రస్తావించాం. 14వ ఆర్థిక సంఘంలో - మిగతా3లో



## వక్ఫ్ చట్టంపై మధ్యంతర ఉత్తర్వులు

- కేంద్రం ప్రభుత్వంతో పాటు ప్రతివాదులకు కోర్టు నోటీసులు జారీ

## మే 1 నుంచి 15 బ్యాంకుల విలీనం




- దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో మే ఒకటి నుంచి ఒక రాష్ట్రం ఒక ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు అనే విధానం అమలు
- తాజాగా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదన ప్రకారం 11 రాష్ట్రాల్లో 15 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విలీనం కోసం ఒక నోటిఫికేషను విడుదల
- ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఏకీకరణలో ఈ విలీనం నాలుగవ దశ అని తెలుస్తుంది



## గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు చిన్నారులు దుర్మరణం

- బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో ఘటన
- ఇంట్లో వంట చేస్తూ తల్లి బయటికి వెళ్లిన సమయంలో మంటలు సిలిండర్‌కు అంటుకుని పేలుడు సంభవించినట్లు ప్రాథమిక విచారణ

# సంపాదకీయం

## ఆ రెండు పార్టీల్లో నాయకత్వ సంక్షోభం

డొనాల్డ్ ట్రంప్ తన సుంకాలను ప్రకటించినప్పటి నుండి ప్రపంచం గందరగోళ పరిస్థితులు ఎదుర్కొంటోంది. భయంకరమైన అనిశ్చితిలో మునిగిపోయింది. మెక్సికో వంటి చిన్నదేశాలు సైతం ట్రంప్ ధోరణులను ఎండగడుతూ ఎదురు దాడులకు దిగుతున్నారు. కానీ, ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే భారత దేశ నాయకులు మాత్రం నిస్తేజంగా కనిపిస్తున్నారు. తమ రాజకీయ మనుగడ కోసం దగ్గరిదారులు వెతుకుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గత వారం తన నియోజక వర్గాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎక్కువగా ఆధ్యాత్మిక పోస్టులను సోషల్ మీడియాలో చేశారు. మహావీర్ జయంతి నాడు, 'భగవాన్ మహావీర్ ఆదర్శాలు నాతో సహా లెక్కలేనన్ని మందికి ఎంతో స్ఫూర్తినిచ్చాయి' అని పోస్ట్ చేశారు. వారణాసి నుండి, ప్రధానమంత్రి హనుమంతుడి జన్మదినం నాడు సంకట్ మోచన్ మందిరాన్ని సందర్శించగలిగినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ విశ్వనాథుని ఆశీర్వాదాలు తన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడానికి తనను ఎలా ప్రేరేపించాయో చెప్పారు. కొత్త వక్ఫ్ చట్టం, ప్రభుత్వం సాధించిన విజయాలు వంటి అంతర్గత అంశాలపై కొన్ని రాజకీయ అంశాలను కూడా ప్రస్తావించినా ప్రపంచాన్ని ఆర్థిక గందరగోళానికి నెట్టివేస్తున్న తన 'మిత్రుడు' ట్రంప్ గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేకపోతున్నారు. ట్రంప్ సుంకాల ప్రభావం గురించి ప్రతిపక్షాలు కోరినా పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం సాహసించలేదు. ఈ గందరగోళం నుండి భారతదేశ ప్రజలకు తగు రక్షణ కల్పిస్తానని ఒక్కసారి కూడా భరోసా ఇచ్చే ప్రయత్నం చేయలేదు. మరోవంక, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అహ్మదాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 84వ సమావేశంలో పాల్గొంటూ సుదీర్ఘమైన, ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు గాని అందులో కూడా ఈ సుంకాల గురించి ప్రస్తావించలేదు. కులజనాభా గణన, 50 శాతం పరిమితికి మించి దిగువ కులాలకు రిజర్వేషన్లు, దళితులు, ఒబిసిలు, గిరిజనులు నరేంద్ర మోడీ ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం కారణంగా ఆర్థికంగా ఎదగలేకపోవడం వంటి అంశాలకు పరిమితమయ్యారు. సుంకాలను ప్రస్తావించినా ట్రంప్ తన స్నేహితుడు మోడీని ఎలా నిరాశపరిచాడో ఎగతాళి చేయడానికి పరిమితమయ్యారు. తన సమక్షంలోనే డొనాల్డ్ ట్రంప్ సుంకాలను పెంచే తన ప్రణాళికల గురించి చెబుతున్నా ప్రధాని నిశ్శబ్దంగా కుర్చున్నారంటూ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో అటు బిజెపిలో మోడ, ఇటు కాంగ్రెస్‌లో రాహుల్ గాంధీ నాయకత్వాల పట్ల విశ్వాసం సన్నగిల్లుతుంది. మరో నాయకత్వం వైపు ఆయా పార్టీ శ్రేణులు చూస్తున్నారు. దానితో వారిద్దరూ దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యల పట్ల దృష్టి సారించే పరిస్థితులలో లేరని చెప్పవచ్చు. అంతకు ముందే ప్రధాని మోడీ నాగ్‌పూర్ పర్యటన సందర్భంగా ఆర్‌ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి, ఆ సంస్థ నాయకత్వంతో ఏర్పడిన అగాధాన్ని పూడ్చుకునే ప్రయత్నం చేశారనే వార్తలు వచ్చాయి. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బిజెపి సంస్థాగతంగా బలం పుంజుకుందని, గతంలో మాదిరిగా తమకు ఆర్ఎస్ఎస్ అండదండలు అవసరం లేదని, తమ వ్యవహారాలను తావే చూసుకోగలమని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఒక ఇంటర్వ్యూలో పేర్కొనడం సంఘ్‌పరివార్‌లో కలకలం రేపింది. దాని ప్రభావంతోనే 400 సీట్లతో గెలుస్తామని 'మోడీ గ్యారంటీ'గా చెప్పుకొంటూ ఎంతగా ప్రచారం చేసుకున్నా, 240 సీట్లకు పరిమితం కావాల్సి వచ్చింది. ప్రభుత్వం ఏర్పాటుకు టిడిపి, జెడి(యు) వంటి పక్షాలపై ఆధార పడాల్సివచ్చింది. ఇక మోడీ సారథ్యంలో బిజెపికి భవిష్యత్ లేదనే అభిప్రాయాలు బలం పుంజుకొని వస్తున్నాయి. ఆ తర్వాత జరిగిన హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో అసంభవం అనుకున్న విజయాలను బిజెపి సాధించడం వెనుక ఆర్ఎస్ఎస్ కార్యకర్తల వ్యూహాత్మక పనితీరే కారణం అని స్పష్టం కావడంతో ఇప్పుడు తమ భవిష్యత్ గురించి బిజెపి నేతలు ఆ సంస్థ వైపు చూడటం ప్రారంభించారు.

గతంలో ప్రధాన మంత్రిగా పలు సందర్భాలలో నాగ్‌పూర్ సందర్శించిన మోడీ ఏనాడూ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించే ప్రయత్నం చేయలేదు. అందుకనే 12 ఏళ్ళ తర్వాత ఇపుడు సందర్శించడం, ఈ సందర్భంగా తమ పరిపాలన తీరుపై పలు ప్రశ్నలను ఎదుర్కోవాల్సి రావడంతో ఆత్మరక్షణలో పడినట్లు కనిపిస్తున్నది. కొన్ని అంశాలపై గతంలో సైతం ఆర్ఎస్ఎస్- బిజెపిల మధ్య అంతరాలు ఏర్పడినప్పటికీ వాజపేయి హయాంలో పరస్పరం చర్చల ద్వారా అపరిష్కరించుకొనే వారు. నాటి ఆర్ఎస్ఎస్ అధినేత సుదర్శన్ నేరుగా వాజపేయిని కలిసి పరిష్కారం కనుగొనేవారు. ఏనాడూ సుదర్శన్ సూచనలను వాజపేయి పక్కనపెట్టిన ఉదంతాలు లేవు. వాజపేయి తన మంత్రివర్గంలో జస్వంత్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా తీసుకోవాలని రాష్ట్రపతి భవన్ మంత్రుల జాబితాను పంపిన అనంతరం సుదర్శన్ కలిసి ఎన్నికల్లో ఓటమి చెందిన వారిని మంత్రివర్గంలోకి తీసుకుంటే తప్పుడు సంకేతాలు వెడతాయని వారిస్తే, వంటనే ఆ పేరు మార్చారు. కానీ మోడీ తన మొదటి మంత్రివర్గంలో ఎన్నికల్లో ఓటమి చెందిన అరుణ్ జైట్లీ వంటి వారిని ఏకపక్షంగా తీసుకున్నారు. గత 11 ఏళ్ళల్లో ఏనాడూ వ్యక్తిగతంగా ఆర్ఎస్ఎస్ అధినేత డా. మోహన్ భగవత్‌తో కలిసి విధానపర అంశాలపై మోడీ సమాలోచనలు జరిపిన ఉదంతాలు లేవు. అందుకనే నేడు తమ మధ్య అగాధం ఏర్పడినట్లు గ్రహించినట్లు కనిపిస్తున్నది. దేశంలో అన్నిరాజకీయ పార్టీలు కుటుంబ పార్టీలుగా మారాయని భావిస్తున్న సమయంలో ఏకైక ప్రజాస్వామ్య పార్టీగా భావిస్తున్న బిజెపిలో సంస్థాగత ఎన్నికలలో ఏర్పడిన ప్రతిష్టంభన ఈ సందర్భంగా మోడీ నాయకత్వంపై నీలినీడలు ప్రసరింపచేస్తున్నాయి. బిజెపి అధ్యక్ష పదవి కాలపరిమితి మూడేళ్లు మాత్రమే. కానీ గత 11 ఏళ్ళల్లో ఇద్దరు మాత్రమే అధ్యక్షులుగా ఉన్నారు. ప్రస్తుత అధ్యక్షుడి కాలపరిమితి గత ఏడాది ప్రారంభంలోనే పూర్తయినా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకొనే సాహసం చేయలేక పోతున్నారు. 75 సంవత్సరాలకు పదవులను త్యజించాలనే వరవడిని ఏర్పాటు చేసిన మోడీ ఇప్పుడు తానే ఆ పరిస్థితి ఎదుర్కోవాల్సి రావడం ఈ ప్రతిష్టంభనకు మూల కారణంగా కనిపిస్తోంది. కొత్త ప్రధాని విషయం తేలితే గాని, కొత్త అధ్యక్షుడి విషయం తేలదని చెబుతున్నారు. గతంలో బిజెపిలో సంస్థాగత కార్యక్రమాలు నియమబద్ధంగా జరుగుతూ ఉండెడివి. ప్రతి ఏడాది రెండు సార్లు జాతీయ మండలి, మరో రెండు సార్లు జాతీయ కార్యవర్గ సమావేశాలు జరుగుతూ ఉండెడివి. కానీ ఇప్పుడు మొక్కుబడిగా మాత్రమే జరుగుతున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల అనంతరం ఇప్పటివరకు బిజెపి పార్లమెంటరీ సమావేశం జరగకపోవడం గమనార్హం. సభ నాయకుడిని ఓ పార్టీ ఎంపిలు ఎన్నుకొని, ప్రభుత్వం ఏర్పాటుకు ఇతర పార్టీల మద్దతు తీసుకోవడం ప్రజాస్వామ్యంలో ఆనవాయితీ. కానీ మొదటిసారిగా, గత ఏడాది మోడీని ఎన్నికల అనంతరం తమ నాయకుడిగా బిజెపి ఎంపిలు కాకుండా ఎన్‌డిఎ ఎంపిలు ఉమ్మడిగా ఎన్నుకున్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రతి బుధవారం జరిగే బిజెపి ఎంపిల సమావేశానికి బదులుగా ఇప్పుడు ఎన్‌డిఎ ఎంపిల సమావేశాలు జరుగుతున్నాయి. బిజెపి ఎంపిల సమావేశాలు జరిపితే ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు కురిపించేందుకు సిద్ధంగా కొందరు పార్టీ ఎంపిలు ఉన్నారనే భయంతోనే ఈ విధంగా చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. మోడీ బలమైన నాయకుడిగా అంతర్జాతీయంగా ప్రచారం పొందారు. రాజకీయంగా ఆయన ప్రభుత్వానికి అడ్డు అంటూ లేదు. అయినప్పటికీ కీలకమైన సమస్యలపై ఈ ప్రభుత్వం చురుకుగా వ్యవహరించడం లేదనే విమర్శలు చెలరేగుతున్నాయి. మణిపూర్‌లో రెండేళ్లుగా రావణకాష్ఠంగా చెలరేగుతున్న హింసాయుత సంఘటనల విషయంలో, ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో మొత్తం పాలనా యంత్రాంగం కేంద్రం కనుసన్నలలో నడుస్తున్నా దాదాపు ప్రతిరోజూ ఉగ్రవాదులతో కాల్పులు జరుగుతూ ఉండటం, ఎప్పుడో సమాధి అయినా ఖలిస్థాన్ తీవ్రవాదం తిరిగి పడగ విప్పడం, ఉత్తరాదిన రైతులలో అసంతృప్తి కొనసాగుతూ ఉండడం.. సమస్యల పరిష్కారంలో ఈ ప్రభుత్వ సామర్థ్యంపై ప్రశ్నలను తలెత్తే విధంగా చేస్తున్నది. మరోవంక, కాంగ్రెస్‌లో బాధ్యత లేకుండా పెత్తనం చెలాయింప చూస్తే రాహుల్ గాంధీ నాయకత్వం పట్ల విశ్వాసం సన్నగిల్లుతుంది. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయానికి బిజెపి అనుసరించిన ఎత్తుగడల ప్రభావం ఒక కారణమైతే, రాహుల్ బృందం అనుసరించిన అసమర్థ విధానాలు మరో కారణంగా ఆ పార్టీ నేతలు గుర్తిస్తున్నారు. అందుకనే ప్రియాంక గాంధీని కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా చేయాలనే డిమాండ్ బయలుదేరుతుంది. అయితే ఆమె నాయకత్వ సామర్థ్యం కూడా ఇప్పటివరకు నిరూపితం కాలేదు. చివరకు ఆమె భర్త కూడా పార్టీ కోరితే రాజకీయ ప్రవేశం చేస్తా అంటూ చాలాకాలంగా ఎదురు చూస్తున్నారు. బిజెపిలో నాయకత్వం ఒక బృందంగా చర్చలు జరిపి, నిర్ణయాలు తీసుకోవాలని చాలాకాలంగా ఆర్ఎస్ఎస్ పెద్దలు సూచిస్తున్నారు. కానీ, ఒకరిద్దరు వ్యక్తులే నిర్ణయాధికారంగా మారడంతోనే ఆ పార్టీ ప్రధానంగా పట్టు కోల్పోయే ప్రమాదం ఎదుర్కొంటున్నది. కాంగ్రెస్‌లో సైతం క్షేత్రస్థాయిలో పట్టుగల క్రియాశీల నాయకులను పక్కన పెట్టి రాహుల్ 'భజన బృందం' పెత్తనం చేస్తున్న కారణంగానే ఆయన విఫల నాయకుడిగా మిగిలిపోతున్నారు.

# అగ్నిప్రమాదాలపట్ల అప్రమత్తత ఏదీ?

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్నిప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవికాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏటా ఏప్రిల్ మూడవ వారంలో వారం రోజులపాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, ఆస్పత్రులు, కంపెనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతారు. ఆర్టీసీ బస్టాండ్లు, పెట్రోల్ బంకులు, మార్టు, అపార్ట్మెంట్లు, పాఠశాలలు, ఫ్యాక్టరీల, గ్యాస్ సరఫరా కేంద్రాల వద్ద డెమో నిర్వహిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తారు. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు, భూకంపాలు... ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్ని ప్రమాదం సమయంలో ప్రతి క్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించ గలిగితే, ఎక్కువ నష్టం కలుగకుండా నివారించ వచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన




గురించి వివరించాలి. విద్యుదాఘాతం, ఎండ వేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండా కాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది. ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్ట వచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు కంగారు, అయోమయానికి గురికాకుండ ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆసుపత్రులు, హోటళ్ళు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టు ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాలు చుట్టూ, ముందు భాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాలు ముందు పెద్ద సైజ్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ళు తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించటానికి మరో స్టెయిర్‌కేస్ సమకూర్చు కోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యా సంస్థలు, ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇళ్లల్లో వంట గ్యాస్‌కనెక్షన్లు, వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసు కోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయో గించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం , వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయ బడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడం వల్ల సామాన్యంగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. వీటి పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి. అగ్ని ప్రమాదం సంభించినపుడు ఇంటి తలుపులు మూసి పొరుగు వారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారమందించాలి. అగ్ని ప్రమాదం జరిగినపుడు కంగారు పడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. దుస్తులకు నిప్పంటుకున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నించక, నేలమీద పడుకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటం వల్ల మంటలను అర్పు కోవాలి. ఒళ్లు కాలి గాయమైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి.

# దేశాధ్యక్షుడు అయిన తత్వవేత్త

డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ (సెప్టెంబర్ 5, 1888 – ఏప్రిల్ 17, 1975) భారత దేశపు మొట్ట మొదటి ఉప రాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి. భారతీయ తాత్విక చింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టారని పేరెన్నిక గన్న మహా మహోపాధ్యాయుడు. రెండు పర్యాయాలు ఉప రాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారత దేశపు అత్యంత క్లిష్టకాలంలో (చైనా, పాకిస్తాన్లతో యుద్ధ సమయం) నాటి ప్రధానులకు మార్గనిర్దేశం చేశారు. మహా మేధావిగా, గొప్పవ్యక్తిగా, గొప్ప గ్రంథకర్తగా, తత్వవేత్తగా, ప్రపంచ దేశాల మన్ననను అందుకున్న రాధాకృష్ణన్ భారతీయ మహర్షుల కోవకు చెందిన వారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5- 1888న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరమున ఉన్న తిరుత్తణిలో తమిళ నాడుకు వలస వెళ్లిన తెలుగు దంపతులు అయిన సర్వేపల్లి వీరస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించారు. వీరా స్వామి ఒక జమీందారీలో తహసిల్దార్. వారి మాతృభాష తెలుగు. సర్వేపల్లి బాల్యము, విద్యా భ్యాసము ఎక్కువగా తిరుత్తణి, తిరుపతిలోనే గడిచి పోయాయి. ప్రాథమిక విద్య తిరుత్తణిలో సాగింది. తిరుపతి, నెల్లూరు, మద్రాసు క్రిస్టియన్ కాలేజీ మున్నగు చోట్ల చదివి ఎం.ఏ పట్టా పొందారు. బాల్యం నుండి అసాధారణమైన తెలివి తేటలు కలవారాయన. 21 సంవత్సరాలైనా దాటని వయసులో ఆయన మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ప్రొఫెసర్ అయ్యారు. తత్వశాస్త్రంలో ఆయన ప్రతిభను తెలుసుకుని, మైసూరు విశ్వ విద్యాలయం ఉపకులపతి హెచ్.వి.నంజుండయ్య ఆయనను పిలిపించి ప్రొఫెసర్ గా నియమించారు. ఆయన ఉపన్యాసాలను ఎంతో శ్రద్ధగా వినేవారు విద్యార్థులు. కలకత్తా విశ్వ విద్యాలయంలో ఆచార్య పదవి చేపట్టమని, డా. అశుతోష్ ముఖర్జీ, రవీంద్రనాథ టాగూర్‌లు కోరారు. దాంతో అతను కలకత్తా వెళ్ళారు. కలకత్తా విశ్వ విద్యాలయంలో ఆచార్యుడుగా వున్నప్పుడు అతను 'భారతీయ తత్వశాస్త్రం' అన్న గ్రంథం వ్రాశారు. ఆ గ్రంథం విదేశీ పండితుల ప్రశంస లందుకున్నది. 1931లో డా. సి.ఆర్.రెడ్డి గారి తర్వాత రాధాకృష్ణన్ ఆంధ్ర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సిలర్‌గా పనిచేశారు. అప్పట్లో డా. రాధాకృష్ణన్ పిలుపును అనుసరించి ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, హుమయూన్ కబీర్ వంటి మేధావులు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్లుగా పనిచేశారు. 1931లోనే రాధాకృష్ణన్ "లీగ్ ఆఫ్ నేషన్స్ 'ఇంటలెక్చ్యుయల్ కో–ఆపరేషన్ కమిటీ'" సభ్యులుగా ఎన్నుకో బడినారు. 1936లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రాచ్య మతాల గౌరవ అధ్యాపకునిగా అయినారు. చైనా, అమెరికా దేశాల్లో పర్యటించి పెక్కు ప్రసంగాలు చేశారు. 1946లో ఏర్పడిన భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు అయినారు. 1947 ఆగస్టు 14–15తేదీన మధ్య రాత్రి 'స్వాతంత్ర్యోదయం' సందర్భాన రాధాకృష్ణన్ చేసిన ప్రసంగం సభ్యులను ఎంతో ఉత్తేజపరిచింది. 1949లో భారత దేశంలో ఉన్నత విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టాలి అన్న లక్ష్యంతో ప్రభుత్వం ఒక కమిటి నియమించింది. దానికి అధ్యక్షుడు డా. రాధాకృష్ణననే. డా.రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ కోరిక మేరకు 1952–62 వరకు భారత ఉప రాష్ట్రపతిగా పనిచేశారు. రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయన శిష్యులు, అభిమానులు పుట్టిన రోజును ఘనంగా చేస్తామని కోరగా, దానికి బదులు ఆ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా చేయాలని అతను కోరారట. ఆరోజు నుంచే ఆయన పుట్టినరోజును "ఉపాధ్యాయ దినోత్సవం"గా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. రాధాకృష్ణన్ ది చాలాపేద కుటుంబం. ఉన్నత విద్య చదివించే స్తోమత లేదని తండ్రి వీరాస్వామి కొడుకును పూజారి వృత్తి చేయ మన్నారు. కానీ రాధాకృష్ణన్‌కు చదువంటే ప్రాణం. అందుకే ఉన్నత పాఠశాల చదువుకోసం తిరుపతి లోని మిషనరీ పాఠశాలలో చేరారు. ఇక అప్పటినుంచీ చదువంతా ఉపకార వేతనాల తోనే సాగి పోయింది. భోజనం చేసేందుకు అరిటాకు కూడా కొనలేని పరిస్థితుల్లో అతను నేలను శుభ్ర పరచుకొని భోజనం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. రాష్ట్రపతిగా ఉన్నప్పుడు వచ్చే వేతనంలో కేవలం 25 శాతం తీసుకుని మిగతాది ప్రధాన మంత్రి సహాయ నిధికి తిరిగి యిచ్చేవారు. ఆయన దృష్టిలో తత్వము అనేది జీవితాన్ని అర్థం చేసు కోవటానికి ఒక మార్గము, భారతీయ తత్వమును అర్థం చేసు కోవటం అనేది ఒక సాంస్కృతిక చికిత్సగా భావించే వారు. భారతీయ ఆలోచనా దృక్పధాన్ని పాశ్చాత్య పరిభాషలో చెప్పి, అందులో వివేకము, తర్కము ఇమిడి ఉన్నాయని చూపించి, భారతీయ తాత్విక చింతన ఏమాత్రం తక్కువ కాదని నిరూపించారు. మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తాత్విక శాస్త్ర ఉపన్యాసకుడిగా, ఉప ప్రాధ్యాపకుడిగా, ప్రాధ్యాపకుడిగా వివిధ పదవులను అలంక రించారు. 1918 నుండి 1921 వరకు మైసూరు విశ్వ విద్యాలయంలో తత్వశాస్త్ర ప్రాధ్యాపకుడిగా (ప్రొఫెసర్) పని చేసారు. 1921లో, అప్పటి భారతదేశం లోని కలకత్తా విశ్వ విద్యాలయంలో ముఖ్య తాత్విక పీఠమైన, కింగ్ జార్జ్ 5 చెయిర్ ఆఫ్ మెంటల్ అండ్ మోరల్ సైన్స్ కు రాధాకృష్ణన్‌ను నియమించారు. 1926 జూన్‌లో బ్రిటనులో జరిగిన విశ్వ విద్యాలయాల కాంగ్రేసులో కలకత్తా విశ్వ విద్యాలయానికి ప్రాతినిధ్యం వహించారు. తరువాత ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డు విశ్వవిద్యాలయం నిర్వహించే అంతర్జాతీయ తాత్విక కాంగ్రెస్‌లో సెప్టెంబర్ 1926లో కూడా కలకత్తా విశ్వ విద్యాలయానికి ప్రాతినిధ్యం వహించారు. 1931 నుండి 1936 వరకు ఆంధ్ర విశ్వ విద్యాలయానికి ఉపకులపతి (వైస్ ఛాన్సలర్)గా పని చేసారు. 1936లో, స్పాల్డింగ్ ప్రొఫెసర్ ఆఫ్ ఈస్టర్న్ రిలీజియన్స్ అండ్ ఎథిక్స్ అనే పీఠంలో ఆక్స్‌ఫర్డు విశ్వ విద్యాలయంలో 1952లో భారతదేశ ఉప రాష్ట్రపతి పదవిని అలంకరించే వరకు కొన సాగారు. 1939 నుండి 1948 వరకు బెనారస్ హిందూ విశ్వ విద్యాలయానికి ఉపకులపతి (వైస్ ఛాన్సలర్)గా, 1949 నుండి 1952 వరకు రష్యాలో భారత రాయబారిగా పని చేసారు. 1946 నుండి 1950 వరకు పలుమార్లు భారతదేశం తరుపున యునెస్కో సభ్యబృందానికి అధ్యక్షత వహించారు. 1948లో విశ్వ విద్యాలయాల విద్యా కమిషనుకు అధ్యక్షుడిగా భారత ప్రభుత్వంచే నియమింప బడ్డారు. 1948లో యునెస్కో కార్యనిర్వాహక బృందానికి అధ్యక్షుడిగా ఉన్నారు. 1952లో యునెస్కో అధ్యక్షునిగా ఎంపిక అయ్యాడు. 1962లో బ్రిటీషు ఎకాడమీకి గౌరవ సభ్యునిగా ఎన్నుకో బడ్డారు. 1931లో బ్రిటీషు ప్రభుత్వం వారు ఇచ్చే ప్రతిష్ఠాత్మక "సర్" బిరుదు ఆయనను వరించింది. 1954లో మానవ సమాజానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా భారత దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన "భారతరత్న" బిరుదు పొందారు. 1961లో జర్మనీ పుస్తక సదస్సు యొక్క శాంతి బహుమానం పొందారు. 1963 జూన్ 12న బకింగ్ హామ్ ప్యాలెస్ లోని ఆర్డర్ ఆఫ్ మెరిట్‌కి గౌరవ సభ్యునిగా ఎన్నుకో బడ్డారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వ విద్యాలయాలయిన ఆక్స్‌ఫర్డు, కేంబ్రిడ్జి, మొదలయిన వాటి నుండి వందకు పైగా గౌరవ పురస్కారాలు, డాక్టరేటులు సంపాదించారు.

# పుస్తకం హస్తభూషణం

## మస్తిష్క వికాస సాధనం!

నేటి డిజిటల్ యుగంలో "లుకింగ్ కల్చర్ పెరుగుతూ, రీడింగ్ కల్చర్ సన్నగిల్లుతోంది". చదవడం అనే కళ క్రమంగా కళావిహీనం అయిపోతున్నది. చదవడం అంటే తెలియని విషయాలను తెలుసుకోవడం, అజ్ఞాన చీకట్ల నుంచి జ్ఞానవెలుగుల వైపు అడుగులు వేయడం. చదవడానికి ఏకాగ్రత, తపన కావాలి. చదవడాన్ని అమితంగా ఇష్టపడితే ఏకాగ్రత దానంతట అదే వస్తుంది. స్మార్ట్‌ఫోన్ వచ్చాక సామాజిక మాధ్యమాల్లోంచి బయట పడడం అసాధ్యంగా తోస్తున్నది. ప్రతి నెల లేదా సంవత్సరంలో ఇన్ని పుస్తకాలు చదవాలనే నియమం పెట్టుకోవాలి. పుస్తకాలు కొనడం అలవాటు చేసుకోవాలి. ప్రపంచ పోకడలకు అనుగుణంగా మనం ఎదగడానికి అవసరమైనది చదువు అని నమ్మాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాల చదువుకు తప్పనిసరిగా సమయం ఇవ్వాలి. వారు ఇతర ఆసక్తిగల అంశాలకు సంబంధించిన పుస్తకాలను కూడా చదవడం అలవాటు చేసుకోవాలి. 'స్వానుభవంతో నేర్చుకున్న వారు అవివేకులు, ఇతరుల తప్పుడు అనుభవాలతో నేర్చుకున్న వారు వివేకవంతులు" అనే నినాదం విన్నాం. "నేను పుస్తకాలు కొన్న తర్వాత డబ్బు మిగిలితేనే తినుబండారాలు కొంటాను" అనే సూత్రం పాటిస్తూ పుస్తకాలు కొనడానికి, వ్యక్తిగత లైబ్రరీ నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. చదివితే తెలివి పెరుగుతుంది, మెదడు చురుకుగా పనిచేస్తుంది. తెలివితో సరైన ఉద్యోగం, సమాజంలో గుర్తింపు దొరుకుతాయి. ఉద్యోగంతో జీవితంలో స్థిరత్వం పెరుగుతుంది. స్థిరత్వంతో పౌర సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. పుస్తకాలు కొనడం, చదవడానికి సమయం ఇవ్వడం మంచి ప్రతిఫలాలను, జీవన సాఫల్య ఫలితాలను ఇస్తుందని తెలుసుకోవాలి. పుస్తకాలు కొని చదవకపోయిన యెడల మనం వెచ్చించిన ధనం వృథా అవుతుంది. ఇంట్లో పుస్తకాలు ఉంటే రోజు ఒకటి లేదా రెండు గంటలైనా చదవడం మంచిదని గమనించాలి. ప్రతి ఏట వంద వరకు పుస్తకాలు చదువే విధంగా మన జీవనశైలి ఉండాలి. వారాంత సెలవుల్లో చదవడానికి కొంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలి. మీ జీవనశైలిని బట్టి చదవడానికి సమయం కేటాయించాలి. మీరు ఎక్కువగా ప్రయాణాలు చేసేవారయితే ప్రయాణ సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించవచ్చు. బిడ్డకు పాలు పట్టే తల్లి కూడా పుస్తకాలను చదవవచ్చు. మనం తినేటప్పుడు, కార్యాలయాల్లో, పని ప్రదేశంలో, చివరికి వాష్ రూమ్‌లో కూడా ఆసక్తిగల వారు చదవవచ్చు. వారానికి సగటున 10 గంటలు చదివే అలవాటు ఉన్న వారు ఏడాదికి దాదాపు వంద పుస్తకాలు చదవవచ్చు. స్మార్ట్ ఫోన్ లేదా ల్యాప్ టాప్ తెరలపై సమయాన్ని వృథా చేయడం కన్న పుస్తక పఠనానికి అధిక సమయం ఇవ్వడం సముచితంగా ఉంటుంది. అందరు అన్ని రకాల పుస్తకాలను చదువలేరు. మనకు ఆసక్తి ఉన్న రంగాలకు సంబంధించిన పుస్తకాలను చదవడం మనకు ఇష్టంగా ఉంటుంది. ప్రముఖుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, సమకాలీన సమస్యల గూర్చి చర్చించే పుస్తకాలు, మనం ఎంచుకున్న రంగానికి లేదా వృత్తికి సంబంధించినవి, ప్రముఖ నవలలు, పేరెన్నికగన్న రచనలు లాంటివి ఏవైనా చదవవచ్చు. కౌమార దశ నుంచే చదవడాన్ని ముఖ్య అలవాటుగా చేసుకోవాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను చదవడం ఒక మంచి అలవాటు. పుస్తకాలు చదివేటప్పుడు ముఖ్యమైన విషయాలను నోట్ చేసుకోవడం మరువరాదు. పాక్షికంగా చదివిన పుస్తకం పేజీని పేపర్ ముక్క పెట్టి లేదా పేజీ మూల మలిచి గుర్తుంచుకోండి. మనకు నచ్చిన కొటేషన్లను నోట్ చేసుకోవాలి. చదవడానికి నియమ నిబంధనలు, సరైన సమయ సందర్భాలు అనేవి ఏవీ ఉండవు. పాఠకుడికి ఆసక్తి ఉంటే ఎడారిలో లేదా ఎండల్లో కూడా చదవవచ్చు. చదవడం వల్ల మనో విస్తృతి పెరుగుతుంది. సమాజం లోతులు అర్థం అవుతాయి. ఆత్మ విశ్వాసం అపారంగా పెరుగుతుంది. ప్రజాదరణ పెరుగుతుంది. పేరు ప్రఖ్యాతులు సాధిస్తారు. చదివి అర్థం చేసుకున్న విషయాలను ఆచరణలో పెడితే మీ వ్యక్తిత్వం మరింత ఇనుమడిస్తుంది. పుస్తకం హస్తభూషణమే కాదు మస్తిష్క వికాస సాధనం కూడా అని గుర్తుంచుకోవాలి. చదువును దుకాణంలో కొనడాని వీలు కాకపోవచ్చు, కాని పుస్తకాన్ని చదివి జ్ఞానాన్ని ఆర్జించవచ్చని మరిచి పోరాదు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి బెంజమిన్ ఫ్రాంక్లిన్

బెంజమిన్ ఫ్రాంక్లిన్ (జనవరి 17, 1706 – ఏప్రిల్ 17, 1790) అమెరికా విప్లవంలో పాల్గొని అమెరికా దేశాన్ని, రాజ్యాంగాన్ని స్థాపించిన విప్లవకారుల్లో ఒకడు. ఆయన బహుకళా ప్రావీణ్యుడు, గొప్ప రచయిత, చిత్రకారుడు, రాజకీయ నాయకుడు, శాస్త్రవేత్త, మేధావి. ఆయన కనిపెట్టిన వాటిలో "ఛత్వారపు కళ్ళద్దాలు", "ఓడోమీటర్ (ప్రయాణించిన దూరాన్ని సూచించేది)" మొదలగునవి చాలనే ఉన్నాయి. అగ్నిమాపక విభాగం, తపాలా సేవ, ఆసుపత్రి, లైబ్రరీ, అకాడమీ స్థాపనలో ఫ్రాంక్లిన్ ప్రధాన పాత్ర పోషించాడు. ఫ్రాంక్లిన్ "మొదటి అమెరికన్" అనే బిరుదుని కూడా పొందాడు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ 1706 జనవరి 17 ఆదివారం మసాచుసెట్స్‌లోని బోస్టన్‌లో జన్మించాడు. పిడుగులు పడి ఎన్నో విలువైన కట్టడాలు కూలిపోతూ ఉందడాన్ని చూసిన ఆయన, పిడుగుల బారి నుండి కట్టడాలను కాపాడటం కోసం "లైట్నింగ్ కండక్టర్" లను తొలిసారిగా 1752లో రూపొందించాడు. సముద్రం మీద కూడా ఎన్నో రకాల పరిశోధనలు చేసి సముద్రంలో చమురు వేస్తే దాని అలజడి తగ్గుతుందని కనుగొన్నాడు. ఆయన రూపొందించిన స్టౌవ్ లు, బై ఫోకల్ కంటి అద్దాలు ఇప్పటికీ వాడబడుతూ ఉన్నాయి. ఆమ్లీకృతంగా ఉన్న భూములలో సున్నం కలిపి తటస్థం చేయవచ్చని సూచించాడు. గాలి, వెలుతురు లేని చోట్ల అంటువ్యాధులు త్వరగా ప్రబలుతాయని కూడా హెచ్చరించాడు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ తండ్రి బెన్ బోధకుడిగా మారాలని కోరుకున్నాడు. ఎనిమిదేళ్ళ వయసులో అతన్ని వ్యాకరణ పాఠశాలకు పంపాడు. పది సంవత్సరాల వయస్సు వరకు కొత్త పాఠశాలలోనే ఉన్నాడు. తన పాఠశాల రోజుల నుండి, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఒక నావికుడు కావాలను కున్నాడు. అతని తండ్రి అంగీకరించ లేదు. బెన్‌ను తన అన్నయ్య ప్రింటింగ్ షాపులో నేర్చుకోవడానికి పంపాడు. బెన్ ఫిలడెల్ఫియా, తర్వాత ఇంగ్లాండ్‌లో ఈ అభ్యాసాన్ని కొనసాగించాడు. చివరికి ఫిలడెల్ఫియాలో తన సొంత ముద్రణ వ్యాపారాన్ని స్థాపించాడు. రాజకీయాలతో సంబంధం పెట్టుకునే ముందు, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఫిలడెల్ఫియాలో ఒక ప్రింటింగ్ షాపును కలిగి, 1747 లో ప్రింటింగ్ నుండి రిటైర్ అయ్యాక, ఫిలడెల్ఫియా యొక్క పోస్ట్ మాస్టర్, బ్రిటిష్ నార్త్ అమెరికా కో–డిప్యూటీ పోస్ట్ మాస్టర్ గా కూడా పనిచేశాడు. 1775 లో, అతను యునైటెడ్ స్టేట్స్ యొక్క మొదటి పోస్ట్ మాస్టర్ జనరల్ అయ్యాడు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ సుదీర్ఘ ఆవిష్కరణల జాబితాలో బైఫోకల్స్, మెరుపు రాడ్, గ్లాస్ అర్మోనికా, ఒక లైబ్రరీ కుర్చీ, ఈత రెక్కలు, దీర్ఘకాల పరికరం, ఫ్రాంక్లిన్ స్టవ్, కాథెటర్ తదితరులు ఉన్నాయి. 1741 లో, బెన్ ఫ్రాంక్లిన్ స్టవ్ అనే ఇనుప కొలిమిని కనుగొన్నాడు. బెన్ వయసు పెరిగేకొద్దీ అతని దృష్టి క్షీణించింది. అతను చదవడానికి ఇష్టపడ్డాడు. రెండు జతల గ్లాసుల మధ్య మారడం అలసి పోయాడు. ఒకటి విషయాలు దగ్గరగా చూడటానికి అతనికి సహాయ పడింది, మరొకటి దూరంగా చూడటానికి. అందువల్ల అతను రెండు జతల నుండి కటకములను సగానికి కట్ చేసి, ఆపై ప్రతి లెన్స్‌లో సగం ఒకే చట్రంలో ఉంచి, బైఫోకాల్స్‌ను కనుగొన్నాడు. తన జీవిత కాలంలో, బెంజమిన్ ఫ్రాంక్లిన్ అనేక రచనలు చేశాడు. బాగా తెలిసిన వాటిలో పూర్ రిచర్డ్ యొక్క అల్మానాక్ , రిచర్డ్ సాండర్స్ అనే మారుపేరుతో రాసిన వార్షిక ప్రచురణ తదితరాలు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం, అమెరికన్ ఫిలాసఫికల్ సొసైటీ, పెన్సిల్వేనియా హాస్పిటల్ మరియు ఫ్రాంక్లిన్ మరియు మార్షల్ కాలేజీని స్థాపించారు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ తన జీవిత కాలంలో అనేక అంతర్జాతీయ ప్రయాణాలు చేశాడు. 1776–84: ఫ్రాన్స్‌కు అమెరికన్ కమిషనర్‌గా పనిచేస్తూ, ఫ్రాన్స్‌తో కూటమి ఒప్పందంపై చర్చలు జరిపారు. ఫ్రాంక్లిన్ సుభాషితాలలో.... మరణానంతరం కూడా గుర్తుండాలంటే చదవదగిన పుస్తకాలు వ్రాయి లేదా వ్రాయదగిన పనులు చెయ్యి. తృప్తి పేదవాడ్ని ధనవంతుడిగా చేస్తుంది. అసంతృప్తి గొప్పవాణ్ణి పేదవాడిగా మారుస్తుంది. కోపంతో మొదలుపెట్టిన పని తప్పనిసరిగా అవమానాల పాలౌతుంది. ఖాళీ సమయం కావాలనుకుంటే సమయాన్ని సరిగ్గా వినియోగించు కోవాలి. కారణం లేకుండా ఎవరికి కోపం రాదు. అయితే ఎప్పుడో గాని సరైన కారణం ఉండదు. సహనం కలవాడు ఏదైనా సాధించగలడు. మంచి యుద్ధం, చెడ్డ శాంతి అనేది ఎప్పుడూ ఉండదు... ఆయనకు జీవిత కాలంలో ఎన్నో గౌరవ పురస్కారాలు లభించాయి. రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ లో అతను సభ్యుడిగా ఎన్నుకోబడ్డాడు. అమెరికా స్వాతంత్ర్యం కోసం కృషి చేసి, 1766 జూలై 4న స్వాతంత్ర్య ప్రకటన చేస్తూ సంతకాలు చేసిన వారిలో ఫ్రాంక్లిన్ కూడా ఉన్నాడు. 1777 లో రాజ్యాంగాన్ని రూపొందించేటప్పుడు ఇతను కూడా ఎంతగానో సహకరించాడు.

శాస్త్రవేత్తగా, రాజకీయవేత్తగా పరిణితి చెందిన ఆయన 1770 ఏప్రిల్ 17న మరణించాడు.

# యువ ఫిల్మ్ మేకర్స్ కోసం 'కీప్ఇట్‌షార్ట్' ఓటీటీ ప్లాట్‌ఫామ్ ప్రారంభం




హైదరాబాద్, ఏప్రిల్ 16, 2025: యువ ఫిల్మ్ మేకర్స్ ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా సినీ స్టోర్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో కీప్ఇట్‌షార్ట్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా సినీస్టోర్ టెక్నాలజీస్ సీఈఓ నాగేందర్ పోలమరాజు మాట్లాడుతూ ఇది దేశంలోనే మొదటి ఫిల్మ్, యానిమేషన్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఓటీటీ ప్లాట్‌ఫామ్ అన్నారు. యువ ఫిల్మ్ మేకర్స్ కు ప్రారంభ వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ ప్లాట్‌ఫామ్ ప్రతిభను వెలికి తీసేందుకు, గుర్తింపు పొందేందుకు ఇతరులతో కలిసే అవకాశం పొందేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 1,500 పైగా ఫిల్మ్ ఇనిస్టిట్యూషన్స్, 1,200 యానిమేషన్ ఇన్సిట్యూట్లకు చెందిన ఐదు లక్షలపైగా ప్రస్తుత, పూర్వ విద్యార్థులు కలరన్నారు. ఈ ప్లాట్‌ఫామ్ ప్రారంభంలో వెయ్యి నుంచి పన్నెండు వందల షోరీల్స్ లేదా టీమ్ ఎంట్రీలు (ఒక్కో టీమ్‌లో కనీసం ఐదుగురు సభ్యులు) అందుకుంటుందని అంచనా ఉందన్నారు. దీని ద్వారా ఆరు వేలకు పైగా యువ ఫిల్మ్ మేకర్స్ పాల్గొననున్నారని అర్థం అవుతుందన్నారు. ఈ కీప్ఇట్‌షార్ట్ వేదిక వినూత్న డిజిటల్ టూల్స్ అందుబాటులోకి తెచ్చి డేటా ఆధారిత నిర్ణయాల ద్వారా సినిమా తయారీ వ్యవస్థను ప్రజలందరికీ అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ ప్లాట్‌ఫామ్ దర్శకత్వం, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, కథా రచన, స్క్రీన్ రైటింగ్ రంగాల్లో సృజనాత్మకతకు ఒక వేదికను అందిస్తుంది తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఫిల్మ్, యానిమేషన్ ఇన్సిట్యూట్లు, మీడియా గవర్నింగ్ బాడీలు ఈ ప్లాట్‌ఫామ్‌తో కలిసి పని చేయడానికి ఆసక్తి వ్యక్తం చేస్తున్నాయన్నారు. చాలా ప్రొడక్షన్ హౌసులు ఈ ప్లాట్‌ఫామ్‌పై ఆసక్తి చూపుతుండటం విశేషం అన్నారు. కొత్త కథలు, వినూత్న ఆలోచనలు వినిపించే విద్యార్థుల కోసం ఇప్పటికే స్కౌటింగ్ చేస్తున్నారన్నారు. వినోద రంగంలో కొత్త శైలితో కూడిన ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు.

యువ ఫిల్మ్ మేకర్స్ చేతుల్లోకి తిరిగి అధికారం పెట్టడానికి కీప్ఇట్‌షార్ట్ ను నిర్మించామన్నారు. ప్రతిభ ఉన్నవాళ్లు పైకి రావాలన్నారు. దీనికి పరిచయాలు ఉండాల్సిన అవసరం లేదన్నారు. చదువుకుంటున్నప్పుడే దర్శకత్వం, కథ రాయడం, ఎడిటింగ్, సౌండ్ లాంటి పనులు చేయడానికి కీప్ఇట్‌షార్ట్ ఒక మంచి వేదిక అన్నారు. వాళ్లు తీసే సినిమాలు ఇండస్ట్రీలో పెద్ద వాళ్లకి కూడా చేరుతాయన్నారు. విద్యార్థుల కష్టానికి తగిన గుర్తింపు రావాలన్నదే తమ లక్ష్యమన్నారు.

# చౌక ధరల దుకాణాల్లో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారన్న ప్రచారం అవాస్తవం

**జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్**



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 16(వుదయం ప్రతినిధి)చౌక ధరల దుకాణాల్లో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారన్న ప్రచారం అవాస్తవమని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్ బుధవారం ఒక ప్రకటలో పేర్కొన్నారు అసత్య ప్రచారాలు చేస్తే క్రిమినల్ కేసుల నమోదు చేస్తామని ఆయన తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో చౌక దుకాణాలు ద్వారా ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారంపై వెల్లడించారు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి, సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అలాంటి ప్రచారాలు ప్రజలు నమ్మొద్దని ఆయన సూచించారు. జిల్లాలో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం చేస్తున్నారని ప్లాస్టిక్ బియ్యం సరఫరా లేదని అవి పోషకాలు కలిగిన ఫోర్టిఫైడ్ బియ్యమని, ప్రజలు ఆందోళన చెందొద్దని సూచించారు.

# ఎండబెట్ల గ్రామంలో సన్న బియ్యం పంపిణీ పరిశీలన,

**నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 16(వుదయం ప్రతినిధి)బుధవారం నాగర్ కర్నూల్ మండలం ఎండబెట్ల గ్రామంలోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ విధానాన్నిఅదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం , నాగర్ కర్నూల్ తహసిల్దార్ తబితరాణి తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు ..పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ అన్నారు. రేషన్ దుకాణంలోని బియ్యం నాణ్యతను ,బియ్యం సంచుల తుకాలను పరిశీలించిన అనంతరం , జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలందరికీ నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించిందని, అర్హత గల ప్రతి పేదవాడికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ,రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు . జిల్లాలో 558 రేషన్ షాపుల ద్వారా 2,43,107 రేషన్ కార్డ్ దారులకు 4946.455 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తద్వారా పేద ప్రజలందరికి లబ్ధి చేకూరుతుందని వివరించారు .జిల్లాలో 100 శాతం చౌక ధరల దుకాణాల ద్వారా అర్హత గల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ పథకం వల్ల పేద మరియు మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు.

# మహిళా సంఘాలలోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

**767 సంఘాలకు కోటి 87 లక్షల 4 వేల 524రు వడ్డీ రాయితీ మంజూరు.**
**బస్సు కొనుగోలుకు చైతన్య మండల సమైక్యకు 30 లక్షల నిధులు మంజూరు.**
**ముఖ్యమంత్రి ఏనుములకు, ఎమ్మెల్యే దొంతి ఫ్లెక్సీకి పాలాభిషేకం.**
**చైతన్య మండల సమైక్య ఆధ్వర్యంలో పాలాభిషేకం.**
**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి.**
**ఏపీఎన్ సుధాకర్.**



ఖానాపురం ఏప్రిల్ 16 వుదయం ప్రతినిధి.పల్లె నుంచి పట్నం వరకు ఉన్న మహిళ సంఘాలను సంఘాలలోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్షయమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి చైతన్య మండల సమైక్య మహిళా సంఘాలకు మండల ప్రజలకు తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో చైతన్య మండల సమైక్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చైతన్య మండల సమైక్య ఏపీఎన్ అధ్యక్షురాలు అన్ని సంఘాల బాధ్యులు సంఘ సభ్యులతో పాటు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి కోటి 87 లక్షల 4వేల 524 రూపాయలు వడ్డీ రాయితీ చెక్కులను చైతన్య మండల సమైక్య మహిళా సంఘాలకు వారు అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మండల సమైక్య ఏపీఎం సుధాకర్ మాట్లాడుతూ ఇప్పటివరకు రెండుసార్లు వడ్డీ రాయితీ మాఫీ ప్రభుత్వం నుంచి చైతన్య మండల సమైక్య సంఘాల మహిళలకు చెక్కుల రూపంలో మంజూరు అయ్యాయని తెలుపుతూ మొదటి విడతలో భాగంగా డిసెంబర్ 2023 నుండి మార్చి 2024 వరకు 699 సంఘాలకుగాను వడ్డీ రాయితీ 72 లక్షల 99 వేల 343 రూపాయలు మంజూరయ్యాయని తెలుపుతూ రెండో విడత ఏప్రిల్ 2024 నుండి డిసెంబర్ 2024 వరకు 767 సంఘాలకుగాను వడ్డీ రాయితీ మాఫీ కోటి 87 లక్షల 4 వేల 524 రూపాయలు మంజూరు అయ్యాయని తెలుపుతూ, ఇప్పటివరకు రెండు విడతలో భాగంగా ప్రభుత్వం నుంచి తిరిగి మహిళా సంఘాలకు 2 కోట్ల 60 లక్షల 3వేల 867 రూపాయలు మంజూరు అయ్యాయని అలాగే ప్రభుత్వం నుండి చైతన్య మండల సమైక్య సంఘాలకు బస్సు కొనుగోలు కోసం 30 లక్షలు మంజూరయ్యాయని చైతన్య మండల సమైక్య మహిళా సంఘాలకు ఏపీఎన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పోలోజు కవిత, కోశాధికారి పరిటాల కృష్ణకుమారి, సీసీలు నూర్ ఉన్నిసా బేగం, కరుణా, గ్రామపంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజ మహిళా సంఘాల సీఏలు శ్రీదేవి, పద్మ, యాకుబీ, లక్ష్మీ, భవాని, సునీత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలి,

**వడదెబ్బ గురించి విస్తృత అవగాహన కల్పించాలి,**
**ఓ అర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి,**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 16(వుదయం ప్రతినిధి)బుధవారం నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండలం తాడూరు గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేస్తూ సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్, మందులు నిల్వచేయి స్టోర్ రూమ్ లను పరిశీలించి, ఆయా వార్డుల్లో రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ %ా% ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేటట్లు చూడాలని వైద్యులకు సూచించారు. ఒపీని అనుసరించి సరిపడా మందులు అందుబాటులో ఉండేటట్లు చూడాలన్నారు. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న కారణంగా ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా అవగాహన కలిగించాలని, వడదెబ్బకు గురైన వ్యక్తులకు వెంటనే ప్రథమ చికిత్స అందించేటట్లు విస్తృత అవగాహన కల్పించాలని వైద్యులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో సేవలు అందించాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం , జిల్లా వైద్య అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, సంబంధిత వైద్యాధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలకు విఘతం కలిగిస్తే కేసులు తప్పవు-తుడుం దెబ్బ



కొత్తగూడ ఏప్రిల్ 16(వుదయం ప్రతినిధి ):ఏజెన్సీ చట్టాలాకు విఘతం కలిగిస్తే కేసులు తప్పవని తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనెం సందీప్ కూమార్ అన్నారు. బుధవారం కొత్తగూడ మండల ఎంపీడీఓ కి ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ"కొత్తగూడ మండల కమిటీ అధ్యక్షులు పూనెం సందీప్, మల్లెల సారయ్య ప్రధాన కార్యదర్శి వినతి పత్రం అందజేశారు.భారత రాజ్యాంగం గుర్తించిన 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో 1/59,1/70, పేసా-1996 చట్టలు అమలులో ఉన్నందున ఏజెన్సీ చట్టాలను పరిగణం లోకి తీసుకొని గౌరవించి ఏజెన్సీ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న " ఇందిరమ్మా ఇళ్ల " నిర్మాణం లో ఆదివాసీ లకే అవకాశం కల్పించాలని" పేసా గ్రామ కమిటీ"ల ధ్వారానే లబ్ది దారుల ఎంపిక జరగాలని ఏజెన్సీ చట్టలకు విఘతం కల్గించే అధికారులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలపడం జరిగింది.గత ప్రభుత్వం తెలంగాణ రాష్టం లో ప్రవేశ పెట్టిన "గృహ జ్యోతి " పథకం ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలనే లబ్ది దారులుగ ఎంపిక చేయాలనీ ఆదివాసీలకి 1/59,1/70,పేసా చట్టలు అమలులో ఉన్నందున వారి హక్కులు, చట్టలకు హాని కల్గించ వద్దు అని తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ 20 అక్టోబర్ 2023 న ఇచ్చిన కోర్ట్ జర్జి మెంట్ కాపీ ని జత చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో పూనెం సందీప్ కుమార్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు, మల్లెల సారయ్య ప్రధాన కార్యదర్శి, ఈసం రాంగ రావు పేసా మొబలైజర్ పాల్గొన్నారు.

**నర్సాపూర్ (జి) తాగునీటి ఇబ్బంది రాకుండా చూడాలి**

ఆదిలాబాద్, ఏప్రిల్16(వుదయం ప్రతినిధి): వేసవి దృష్ట్యా గ్రామాల్లో త్రాగు నీటి ఎద్దడి రాకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని నర్సాపూర్ జి తాహశీల్దార్ శ్రీనివాస్ సూచించారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అయన మాట్లాడుతూ మార్గదర్శకాలకు అనుగుణంగా అనుసరించి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు.

# ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**




హనుమకొండ, ఏప్రిల్ 16(వుదయం జిల్లా ప్రతినిధి) : ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కుడా ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనులు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనుల పురోగతి గురించి కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జంక్షన్ నిర్మాణానికి సంబంధించిన మ్యాపును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జంక్షన్ నిర్మాణం, సుందరీకరణ పనులు దాదాపు 80 శాతం వరకు పూర్తయ్యాయని మిగతా పనులను పది రోజుల్లో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఫౌంటెన్ నిర్మాణం, గ్రీనరీ ఏర్పాటు, శిల్పాలు, విద్యుత్ లైట్లు, హై మాస్ట్ లైట్లు, సైన్ బోర్డులు, జిబ్రా క్రాసింగ్ ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. బస్టాండ్ ప్రాంగణం, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను కలెక్టర్ పరిశీలించారు. క్యాంటీన్ ఏర్పాటు బాగుందని, విజయవంతంగా క్యాంటీన్ నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జంక్షన్ నిర్మాణం, సుందరీకరణ పనుల గురించి అధికారులకు కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభతో అధికార పార్టీ అడ్రస్ గల్లంతు.

*అధికార పార్టీని ప్రజలు అసహించుకుంటున్నారు.*
*ఎప్పుడు ఎన్నికలు పెడతారో వార్ వన్ సైడ్ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.*
*స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ కదిలి సభను విజయవంతం చేయాలి.*
*రజితోత్సవ సభ కోసం రెండు వేలు విరాళం.*
*బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్.*





ఖానాపురం ఏప్రిల్ 16 వుదయం ప్రతినిధి. ఈనెల 27న వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఎల్కతుర్తి వద్ద బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రజతోత్సవ భారీ బహిరంగ సభతో అధికార పార్టీ అడ్రస్ లేకుండా పోతుందని అధికార పార్టీని ప్రజలు అసహించుకుంటున్నారని ఎప్పుడు ఎన్నికలు పెడతారో వార్ వన్ సైడ్ కోసం ప్రజలు రైతులు మహిళలు ఎదురుచూస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ గౌడ్ ఇంటి వద్ద బిఆర్ఎస్ పార్టీ సన్నాక సమావేశం ఏర్పాటు చేసి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ చైర్మన్ పాల్గొని బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను నాయకులు కార్యకర్తలతో కలసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 27న నిర్వహించే రజితోత్సవ భారీ బహిరంగ సభకు మండలంలోని 21 గ్రామ పంచాయలతీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు రైతులు మహిళలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో తరలివచ్చి రజితోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈనెల 27న నిర్వహించే రజితోత్సవ భారీ బహిరంగ సభకు ఖర్చుల నిమిత్తం మాజీ ఎంపీటీసీ బోడ పూలునాయక్ స్వచ్ఛందంగా 2 వేల రూపాయలను మండల పార్టీ అధ్యక్షుడికి, మాజీ ఎంపీపీకి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వల్లెపు శ్రీను, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజహర్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, నాయకులు రెడ్డి నాగార్జున్ రెడ్డి, వేజెల్ల కిషన్ రావు, తరాల శ్రీనివాస్, మర్రి రామస్వామి, రాగం సత్యం, కుందనపల్లి సుధాకర్, బొప్పిడి పూర్ణచంద్రరావు, వేములవల్లి కృష్ణారావు, ఉప్పు రాజు, తరాల నరేష్, గంగాపురం రాజు, యాకయ్య, చెన్నూరు సత్యం, మహమ్మద్ గులాం, గొల్లపూడి శివప్రసాద్, నజీర్, కమని ప్రకాష్, తూన%శీ% నాగరాజు, వడ్డె రాజశేఖర్, గుల్లపల్లి విజయ్, దుర్సోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో మల్లేశ్వరి హత్యకు నిరసనగా స్వేరోస్ తరగతుల బహిష్కరణ..

**అమ్మఒడి సుభద్ర శ్యామల.**



పరకాల ఏప్రిల్ 16( వుదయం ప్రతినిధి): ప్రేమ పేరుతో మోసగించి పెళ్లి చేసుకోమనేసరికి ఇబ్బందులు పెడుతూ నానా రకాలుగా నయవంచన గురిచేసి మరొక స్త్రీని వివాహం ఆడడం కుక్కల జానారెడ్డి అనే వ్యక్తి విష మిచ్చి చంపేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన కుక్కల జానారెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని స్వేరో నెట్వర్క్ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు చిలుకబత్తిని వీరన్న ఆదేశాల మేరకు ఫెరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మఒడి సుభద్ర శ్యామల ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో సాంకేతిక విద్య పాలిటెక్నిక్ బిఈడి కళాశాలల తరగతుల బహిష్కరణ చేయడం జరిగింది.మల్లేశ్వరి స్వేరో హత్యకు నిరసనగా తరగతుల బహిష్కరణ సంతాపం ర్యాలీ చేయడం జరిగింది. తనను ప్రేమించి మోసం చేశాడనే నిలదీసి నందుకు నల్లగొండ జిల్లా నిడమానూరు మండలం బొక్క ముంతలపాడు గ్రామ వాసవిరాలు ధర్మారపు మల్లీశ్వరి (27) ని అదే గ్రామ వాస్తవ్యుడు కుక్కల జాన్ రెడ్డి ప్రేమ పేరుతో మోసగించి మల్లీశ్వరిని కాకుండా మరొకరి పెళ్లి చేసుకున్నాడని మనస్థాపనతో పెద్దల సమక్షంలో పిలిపించి అడిగినందుకు ఆవేశపడిన అగ్రవర్ణాల కుల వ్యవస్థ చివరకు మల్లీశ్వరిని విషంతో బలవంతంగా చిత్ర హింసలు పెట్టి తానే సూసైడ్ నోట్ రాసుకుందని రాసి విషపు తాగించి హత్య చేసిన కుక్కల జానారెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి ఖైదీ చేయాలని స్వేరో ఇంటర్నేషనల్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షురాలు అమ్మ ఒడి సుభద్ర శ్యామల డిమాండ్ చేశారు మల్లీశ్వరి స్వేరో ఆత్మకు శాంతి చేకూరి ఎందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు అన్ని ప్రధాన కేంద్రాలు కోడలిల వద్ద స్వేరో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు కొవ్వొత్తుల ర్యాలీ తో నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు.మల్లీశ్వరిని జాన్ రెడ్డి సోమవారం తెల్లవారుజామున హాస్టల్ మరుగుదొడ్డి ప్రాంతంలో విషం తాగించి హత్య చేసి బయటికి పోకుండా తన రాజకీయ బలంతో అగ్రకుల అభయ హస్తాలతో బయటికి రాకుండా చేస్తున్నాడని అందుకోసం చేరు నెట్వర్క్ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి గారికి త్వరలోనే మల్లీశ్వరి హత్యపై సమగ్ర విచారణ జరిపేందుకు హత్య చేసిన జానారెడ్డిని వెంటనే ఖైదీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి మెమోరాండం సమర్పిస్తామని స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తెలిపారు.ఈ సమాజంలో అణగారిన మహిళలు విద్యార్థుల పై అగ్రవర్ణాల అగత్యాలు బారినపడి ఎంతోమంది సోదరమణులు మృత్యువాత పడుతున్నారని దానిలో కొన్ని బయటకు వస్తున్నాయి కొన్ని బయటకు రాకుండా భయపెట్టి హత్య చేస్తామని భయభ్రాంతులకు గురిచేసి ఫిర్యాదు చేయకుండా ఆపేస్తున్న అగ్రవర్ణాలు వారి పెత్తందారుల పై అగ్రకులాలవారిపై సమగ్ర న్యాయ విచారణ జరిపించి ఈ తెలంగాణ రాష్ట్రంలో మహిళాభ్యున్నతిది ఉచిత బస్సు ఇవ్వడమే కాదు మహిళలను అగ్రవర్ణాల దొంగలు ప్రేమ పేరుతో నయవంచన చేసి మోసగించి అత్యలు చేసే ఆత్మహత్యలుగా చిత్రీకరిస్తున్న యొక్క రెడ్డి అహంకార అగ్రవర్ణాల మహిళలను వారి చిత్ర హింసలు పెట్టి హత్య చేస్తున్న అంతకులందర్నీ స్వేరో ఇంటర్నేషనల్ లో నెట్వర్క్ ఆధ్వర్యంలో అరెస్ట్ చేసే వరకు దశలవారుగా ఉద్యమిస్తామని స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మఒడి సుభద్ర శ్యామల తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్వేరో నెట్వర్క్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఎల్తూరి శ్రీ వర్ధన్ వినయ్ అజయ్ శిల్ప సృజన మంజు బిందు శ్రీ సాయి కల్పన విదర్భ స్వేరో విజయ్ వినయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాంజీ గోండు స్ఫూర్తిగా తీసుకొని నిర్మల్ గడ్డ నుండే ఉద్యమబాట

## వలసవాద లంబాడలను తొలగించాలి..?
## లంబాడాలు ఎస్టీలు అవుతారా..?
## వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ



నిర్మల్ జిల్లా 16 ఏప్రిల్ 2025 (వుదయం ప్రతినిధి)ఆదివాసి తెగలను వర్గీకరణ చేసి ఉప తెగలకు న్యాయం చేయాల్సిందేనని, ఎస్టి తెగలలో రెండు తెగలు మాత్రమే లబ్ధి పొందుతున్నాయని, రాజకీయంగా, ఉద్యోగపరంగా, ఆర్థికంగా ఆ రెండు తెగలే బలపడ్డాయని, మిగతా తెగలకు అన్యాయం జరుగుతుందని త్వరలోనే రాంజీ గోండు నివాళులు అర్పించి ఉద్యమం ప్రారంభించినట్లు,నిర్మల్ జిల్లా నుండి వర్గీకరణ కోసం ఆదివాసి నాయక పోడు రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పోరు బాట పట్టనున్నారు. ఇప్పటికే ఉప తెగల నాయకులు సమన్వయ సమయసం ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. కొందరు రాజకీయ పబ్బం కోసం ఆదివాసి ఉప తెగలను ఓటు బ్యాంకుగా మనసుకుంటున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా ఆదివాసీ గిరిజన తెగలలో ఎంతో వెనుకబడిన తెగలు,ఉప తెగలు ఉన్నాయి. అదివాసి గిరిజన తెగలలో అనేక సమస్యలున్నాయి. పీటీజి తెగల తోపాటు ఉప తెగలు అభివృద్ధికి నోచుకోలేదు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం ఆదివాసులు సరైన రీతిలో లబ్ధి పొందలేకపోయారు. వలసవాద లంబాడాలను ఆదివాసిలలో కలిపి ప్రభుత్వాలు ఆదివాసులను పూర్తిగా అన్యాయానికి గురిచేసాయి. షెడ్యూల్ ఏరియాలలో కనీసం చట్టాలు అమలు చేయకపోవడం, గిరిజనేతరులు ఆదివాసీల భూములను అక్రమించుకొని, చట్టాలు ఉల్లంఘించి అక్రమంగా దోచుకుంటున్నా ప్రభుత్వాలు రాజకీయ లబ్ధి కోసం వారిని పట్టించుకోలేదు. సుప్రీంకోర్టు తీర్పు వల్ల అసలైన ఆదివాసులకు నష్టం జరిగే పరిస్థితి నెలకొంది. 1976లో అమల్లోకి వచ్చిన షెడ్యూల్ కులాలు ,షెడ్యూల్ తెగల ఆదేశాల సవరణ చట్టం ప్రకారం షెడ్యూల్ తెగల జాబితా ప్రకారమే వర్గీకరణ చేస్తే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. 1956వ సంవత్సరంలో అదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ లో బహుళార్థసాదక గిరిజన అభివృద్ధి పథకాన్ని ప్రారంభించారు. అలాగే వరంగల్ జిల్లాలోని నర్సంపేట విశాఖపట్నంలోని అరకు పాడేరు లో కూడా ప్రారంభించారు. రెండో పంచవర్ష క ప్రణాళికా వ్యూహం ఫలితాలు సంతృప్తికరంగా ఉండడంతో మరింత విస్తరింపజేశారు. గిరిజన ప్రాంతాలలో గిరిజన అభివృద్ధి ఏజెన్సీని ఏర్పాటు చేసి ఆదివాసుల అభివృద్ధికి మరింత కృషి చేశారు. 1974, 75 సంవత్సరంలో గిరిజన ఉప ప్రణాళికను రూపొందించి. అభివృద్ధి పనులు అందే విధంగా ఆనాటి ప్రభుత్వాలు కృషి చేసినప్పటికీ కొన్ని రాజకీయ పార్టీలు అవసరాల నిమిత్తం ఓటు బ్యాంకు వలస వాద లంబాడాలను ఎస్టీ తెగలలో చేర్చి ఆదివాసుల ఉసురుతీస్తున్నారు. 1976లో జనతా ప్రభుత్వం ఎమర్జెన్సీ పరిపాలన తీసుకువచ్చి ఇందిరా గాంధీ ఓటు బ్యాంకు నిమిత్తం లంబాడాలను విద్యను అభ్యసించేందుకు ఎస్టీలలో చేర్చారు. కానీ దాన్ని ఆసరా చేసుకోని ఆదివాసులకు వచ్చే అన్ని విధాల అభివృద్ధి పలాలను ఒక లంబాడ జాతి మాత్రమే లబ్ధి పొందుతూ రాజ్యాంగ పరంగా, రాజకీయ, ఉద్యోగ పరంగా అధికారికంగా బలమైన శక్తిగా ఎదిగి ఈరోజు ఆదివాసిలలోని 9 తెగలను అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నా ప్రభుత్వలకు కళ్ళు కానిపించడం లేదా.. జనాభా ప్రాతిపాదికంగా రిజర్వేషన్లు చేస్తే నష్టపోయేది ఆదివాసీ గిరిజనులు మాత్రమే, 1976లో ఆ లంబాడాలను కలిపే ముందు జనాభా ఎంత శాతం ఉందో ఆ నిష్పత్తి ప్రకారమే, వర్గీకరణ రిజర్వేషన్లు కల్పిస్తారా..? లేక మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, రాజస్థాన్ నుండి వలస వచ్చిన లంబాడాలను కూడా జనాభా లెక్కల్లోకి తీసుకొని రిజర్వేషన్లు అమలు చేస్తారా..? ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం ఆదివాసి తెగలలో అలజడి సృష్టించే విధంగా సుప్రీంకోర్టు తీర్పు ఉందని చెప్పాలి. ఆనాడు ఇందిరా గాంధీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లకు లంబాడా వలసవాదులు పెరిగి, ఇప్పుడు 20 లక్షల జనాభాగా చూపించడం దేనికి సంకేతము ప్రభుత్వం గమనించాలి. రాబోయే రోజులలో తెలంగాణను పరిపాలించే దిశగా లంబాడాలు అడుగులు వేస్తున్న సందర్భంలో సుప్రీంకోర్టు తీర్పు వారికి మరింత బలం చేకూర్చిందా అనే ఆలోచన వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో 9 తెగల పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకుంటే మరింత ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి. 2011 జన గణన ప్రకారం కూడా జనాభా లెక్కలు తప్పుడు లెక్కలు వస్తున్నాయి. ఒక ఆదిలాబాద్ జిల్లాలోని గోండు, నాయకపోడు తెగలు రెండు లక్షల 50 వేల పైగా ఉంటాయి. నాయకపోడు తెగ తెలంగాణలోని 9 జిల్లాలలో ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం గోండు, నాయకపోడు తెగలు రెండు లక్షల 97 వేల 831 రాష్ట్ర వ్యాప్తంగా చూపడం ఈ లెక్కలు పూర్తిగా తప్పిదమే. కోయ నాలుగు లక్షల 80 వేల 391, కోలం 44 వేల 800 లు, ఎరుకల 1,44,000, ఒక లంబాడ 20 లక్షల 46 వేల జనాభా చూపడం ఈ జనాభా లెక్కల ప్రకారం చూస్తే ప్రభుత్వ లెక్కలన్నీ తప్పుల తడకగానే కానస్తున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం 31 లక్షల 79000, అయితే 2014 జనాభా ప్రకారం 36 లక్షల 44 వేల జనాభా అంటే ఏ తెగ జనాభా పెరిగింది.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన చేసిన సర్వేలలో ఏ తేగ జనాభా లెక్కలను ప్రభుత్వం ప్రకటించాలి. ఆదివాసి సంఘాల ప్రతినిధులను, మేధవలను పిలిచి, వీధి విధానాలపై మాట్లాడి ఆదివాసి తెగలను వర్గీకరణ చేయాలని, అప్పుడే ఆదివాసి తెగలకు న్యాయం జరుగుతుందని, ఆదివాసి ఉద్యమం ప్రారంభం కాకముందే ప్రభుత్వం ముందు రావాలని కోరుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఆదివాసి ఉప తెగలు కార్యాచరణ మొదలు చేయనున్నట్లు తెలుస్తుంది.

వర్గీకరణకై నాయకపోడ్ల పోరుబాట

భారతదేశంలోని ఎనిమిది రాష్ట్రాలలో ఉన్న ఆదివాసి నాయకపోడ్ల కు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని, ఆయన రాష్ట్రాలలో ఉన్న నాయక పోడు నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు, అలాగే ఉమ్మడి జిల్లాలో ఉన్న ఉప తెగలతో సమావేశము ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. ఉప తెగలు ఏకమైతే మరోసారి ఆదివాసి ఉద్యమం తీవ్ర స్థాయికి చేరనుంది. కొందరు రాజకీయం గా పబ్బం గడుపుకునేందుకు అప్పుడప్పుడు తిరమీదికి వస్తు, ఉప తెగలకు రాజకీయంగా తొక్కేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే జరుగుతే ఆదివాసి పేరుతో చేస్తున్న రాజకీయం చేస్తున్న నాయకులకు ముచ్చటలు పట్టించనున్నారు. ఇప్పటికైనా ఉప తెగలకు ప్రద్యానత ఇవ్వాలని, లేదంటే ఎవరు దారి వారిదే అని అంటున్నారు. ఇక ఏం జరుగుతుందో వేచి చూద్దాం

# ఆయుష్మన్ ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ డిఎంహెచ్ఓ సాంబశివరావు



వరంగల్/వర్ధన్నపేట, ఏప్రిల్ 16(వుదయం ప్రతినిధి) : పల్లె దవాఖనను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆకస్మికంగా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను బుధవారం వర్ధన్నపేట మండలంలోని కట్రియాల, ఇల్లందు గ్రామాలలో పర్యటించి వైద్యాధికారులను , వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల, సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు.అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసావాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు.సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు.

ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారుకాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నది

ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని ఎండ దెబ్బకు గురి అయిన వారికి ప్రథమ చికిత్స చేయాలని ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు.ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మరియు ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు %ూ=ూ% కార్నర్ పెట్టాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు స్థానిక పల్లె దవఖాన డాక్టర్ కమల్ కిశోర్ , ఎల్డి కంప్యూటర్ నాగరాజు, మరియు వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# 13,14వ డివిజన్ లో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర...

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13,14 డివిజన్ లలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి డివిజన్లకు కాలినడకతో ప్రజల మధ్యకు వెళ్లి దేశం గొప్పతనం, రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో




చైతన్యం కలిగిస్తున్న జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ లో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ మీకు మేమున్నాం అనే హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడియాల ఇందిరా, జగదీష్ యాదవ్, జగన్ యాదవ్, వెంగయ్య చౌదరి, చిట్ల దివాకర్, సురేష్ యాదవ్, కుమార్ యాదవ్, మామిళ్ళపల్లి శ్రీనివాస్, లింగాల గంగాధర్, టేకుల ప్రవీణ్, వర్మ రాజు,వీ రబాబు, జక్కా మధుసూదన్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ఏలూరి సత్య (నాని), కృష్ణమరాజు, శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకును ప్రారంభించిన శంభీపూర్ క్రిష్ణ...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపేట్ 26వ వార్డులోని కేవీఆర్ వ్యాలీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు మల్లంపేట్ శాఖాను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, నాయకులు శ్రీశైలం యాదవ్, కొసరు రవి, కాలనీ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్, బ్రాంచ్ మేనేజర్ చిరంజీవి, కాలనీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది నెలల్లో కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకం మాజీ ఎంపీ బిజేపి రాష్ట్ర నాయకులు ఆజ్మీర సీతారాం నాయక్..



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ పట్టణంలో ఈ నెల 19,వ తారీఖున అంబేద్కర్ సెమినార్ సభను విజయవంతం చేయాలని మాజీ ఎంపీ బిజేపి రాష్ట్ర నాయకుల అజ్మీరా సీతారాం నాయక్,తెలిపారు ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ ఆర్గనైజర్ సెక్రెటరీ చంద్రశేఖర్ జీ, హాజరవుతారని తెలిపారు..ఈ సందర్భంగా అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ... కేసీఆర్ పాలనపై 9 సంవత్సరాలలో ప్రజలకు వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పై 9 నెలల్లోనే ప్రజల నుంచి తీవ్రస్థాయిలో వ్యతిరేకత వచ్చిందని తెలిపారు... రాజ్యాంగాన్ని బిజెపి పార్టీ ఎప్పుడైనా సవరించిందని సీతారాం నాయక్ కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు...106 సార్లు రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ సవరించిదని తెలిపారు.. బిజెపి జాతీయ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తే మన మీద మనమే ఉమ్ము వేసుకున్నట్టు ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, చీకటి మహేష్ గౌడ్, బాసాని నాగేష్,మండల అధ్యక్షుడు గణేష్, పట్టణ అధ్యక్షుడు దేవా, లకన్ కుమార్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన పరకాల ఎమ్మెల్యే..

**ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి.**

పరకాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం గీసుకొండ మండల కేంద్రంలో దౌడు సంపత్ రాజకుమారి సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ సత్య శారద మరియు అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి భోజనం చేశారు. అనంతరం లబ్ధిదారులకు ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయమని,సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.పేదలు సన్నబియ్యం తినాలనే లక్ష్యంతోనే సన్నబియ్యం పథకం ప్రారంభించినట్లు చెప్పారు.సన్నబియ్యం సరఫరాలో



ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. త్వరలో ఇందిరమ్మ అభయస్తం పేరుతో 9 రకాల సరుకుల కిట్లను పంపిణీ చేయబోతున్నాం అన్నారు.

# గ్యాస్ సబ్సిడీ విడుదల చేయాలి

**సివిల్ సప్లై ,ఫుడ్ ఇన్ స్పెక్టర్ అధికారులు తనిఖీలు చేయాలి**



బెల్లంపల్లి, ఎప్రిల్ 16 (వుదయం ప్రతినిధి)వంట గ్యాస్ సబ్సిడీ వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ తాండూర్ మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ బుధవారం మండల నయాబ్ తహశీల్దార్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సబ్సిడీ రూపంలో వంట గ్యాస్ ను అందజేస్తుందని అన్నారు. వంట గ్యాస్ సిలిండర్ ధర 927 రూపాయలు ఉండగా అందులో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ 327 రూపాయలు గ్యాస్ వినియోగదారుడి అకౌంట్ లోకి రావాల్సి ఉండగా ప్రతినెల రావడంలేదని అన్నారు.సుమారుగా గత ఆరు నెలల నుండి సబ్సిడీ రాకపోవడంతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే వంట గ్యాస్ సిలిండర్లు బ్లాక్ లో ఎక్కువ ధరలకు అమ్మకుండా ఇతర వ్యాపార సముదాయాలకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సివిల్ సప్లై, ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులు నేటి వరకు మండలంలో తనిఖీలు చేసిన దాఖలాలు లేవని ఆరోపించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు నివేదించాలని డీఎస్ కోరారు.

## ఐకేపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సంగారెడ్డి, ఏప్రిల్16వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో ఐకేపి అధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిన్నారం మండలం బీఆర్ఎస్ అధ్యక్షుడు గోపగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలను మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమలో శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్, రమేష్, బిక్షపతి, ఐకేపీ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి ఆస్కారం లేదు

- ఎమ్మెల్యే సహకారం.. 45 లక్షల సిసి రోడ్ల మంజూరు
- రాజకీయ గురువు తాళ్లూరి బాబు
- మండల నాయకుడు తాళ్లూరు బాబు





మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ /( వుదయం ప్రతినిధి) డోర్నకల్ : ప్రజలకు అవినీతి రహిత పాలన అందించడమే కాంగ్రెస్ ధ్యేయమని కాంగ్రెస్ మండల నాయకుడు తాళ్లూరి హనుమంతరావు(హనుమ) అన్నారు.బుధవారం చాపలతండా,ఉయ్యాలవాడ,గుర్రాలకుంట గ్రామాల్లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉయ్యాలవాడ గ్రామంలో ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ సహకారంతో ఉయ్యాలవాడ గ్రామానికి 45 లక్షల సిసి రోడ్లు మంజూరయ్యాయని అన్నారు.పదేళ్ల కాలంలో శిలాఫలకాలు,శంకుస్థాపనలతోనే సరిపెట్టారని ఆరోపించారు.రానున్న రోజుల్లో గ్రామాన్ని అభివృద్ధి పరుగులు పెట్టిస్తానని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వంలో తమ పార్టీలో చేరిన వారికే సంక్షేమ పథకాలను ఇస్తామని అనేవారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రజలందరికీ ఫలాలు అందుతున్నాయని ఆయన అన్నారు.దివంగత తాళ్లూరు బాబు తమకు రాజకీయ గురువు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్, కాలా రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జగదీష్, సొసైటీ డైరెక్టర్ పెద్దిని నరసింహారావు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తేజావత్ వెంకన్న, అంగోతి వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసం శేఖర్, గ్రామ అధ్యక్షుడు జువాజి రామారావు, లక్ష్మణ్, బావుసీంగ్, రాము, వినోద్ కుమార్, పగిలిపాల వెంకన్న, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# మంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి)భూభారతి పోర్టల్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మద్దూరు మండలంలోని ఖాజీపూర్ లో గురువారం నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సు కు హాజరవుతున్న రెవెన్యూ, సమాచార పౌరా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున ఖాజీపూర్ లో బుధవారం మంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షించారు.

గ్రామంలోని రెండు స్థలాలను చూసిన కలెక్టర్ మండల పరిషత్ పాఠశాల ఎదురుగా ఉన్న స్థలంలో భూభారతి రెవెన్యూ సదస్సుకు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా గురువారం రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూ భారతి సదస్సును మండలంలోని ఖాజీపూర్ లో ప్రారంభించనున్నారు. అందుకోసం ఖాజీపూర్ లో ఏర్పాట్ల ను కలెక్టర్ దగ్గరుండి పరిశీలించారు. మంత్రి చే ప్రారంభించే భూభారతి సదస్సుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలొమ్, ఆర్డిఓ రామచందర్ నాయక్, మద్దూర్ తహసిల్దార్ మహేష్ గౌడ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డిఎం అండ్ హెచ్ ఓ

– దావకానలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు



వరంగల్, ఏప్రిల్ 16(వుదయం జిల్లా ప్రతినిధి) : ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరములు కత్రియాల, ఇల్లంద వర్ధన్నపేట మండలంలో పర్యటించి వైద్యాధికారులను , వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసావాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని ఆయన సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారుకాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. వైద్యాధికారులు మరియు సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేశారు.సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నదిఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని ఎండ దెబ్బకు గురి అయిన వారికి ప్రథమ చికిత్స చేయాలని మరియు ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మరియు ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు %ా=ా% కార్నర్ పెట్టాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు స్థానిక పల్లె దవఖాన డాక్టర్ కమల్ కిశోర్ , ఎల్డి కంప్యూటర్ నాగరాజు, మరియు వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# అయిజ కి ప్రభుత్వ (ఏటిసి) వృత్తి విద్యా కళాశాలను మంజూరు చేయాలి

జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి



అలంపూర్ ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి)అయిజ పట్టణ కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ఎస్. రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 16 నెలల కాలంలో సుమారు 16 ప్రభుత్వ ఏటిసి / ప్రభుత్వ ఐటిఐ వృత్తి విద్యా కళాశాలలు రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాలకు మంజూరు చేయటం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో దక్షిణాన చిట్ట చివరి ఆంధ్ర,కర్ణాటక, తెలంగాణ సరిహద్దులతో కూడిన పట్టణం అయినా అయిజ పట్టణానికి ప్రభుత్వ ఐటిఐ/ఏటీసీ వృత్తి విద్య కళాశాల అవసరం లేదా అని ప్రశ్నించారు.ఇక్కడ ప్రజలకు వృత్తివిద్య కళాశాల ఏర్పాటు కావడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడం ఇష్టం లేదా, ఇక్కడి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మరియు అధికార పార్టీ నాయకులు ముఖ్యమంత్రి ని అడగడం లేదా అని అన్నారు. 2026 నియోజక వర్గాల పునర్విభజనలో భాగంగా అయిజ నియోజకవర్గము ఏర్పాటు అయినట్లయితే మీరు ఇక్కడ పోటీ చేయరా అని అన్నారు. అయిజ పట్టణానికి సంబంధించి అవసరమైన విద్య సంస్థల ఏర్పాటుపై పూర్తి నిర్లక్ష్య ధోరణితో అధికార పార్టీ నాయకులు, ఎమ్మెల్య,ఎమ్ పి,ఎమ్మెల్సీ లు ఉన్నారు. ఇక్కడ ప్రజలకు వారి పిల్లలకు ఉన్నత విద్య అవసరం లేదా అని అన్నారు. ఇక్కడ ప్రజలతో ఓట్లు వేయించుకొని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయ కుండా ప్రజలను మోసం చేస్తున్నారు. ముఖ్యమంత్రి దృష్టికి అయిజ పట్టణ అభివృద్ధి గురించి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, మాజీ ఎమ్మెల్యే ఎప్పుడైన తీసుకెళ్లారా అని అన్నారు. అయిజ పట్టణానికి అవసరమైన ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటు పై రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఏమైనా ప్రణాళికలు ఉన్నాయా , ఇప్పటికైనా అయిజ పట్టణానికి అవసరమైన ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటుకై అధికార,ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రి ని కలవండి మంజూరు చేయించండి. లేని పక్షంలో అయిజ పట్టణ మండల ప్రజలతో కలిసి విద్యాసంస్థల ఏర్పాటుకై ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు, వీరయ్య ఆచారి, లక్ష్మణ్ ఆచారి, నర్సింహా ముదిరాజ్, రఘు, రాజు,టి. నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

జై బాపు జై భీమ్ ప్రచార యాత్ర ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



వెల్దండ 16 ఏప్రిల్ (వు దయం ప్రతినిధి) అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు జై బాపు , జై భీమ్ కార్యక్రమాన్ని మండల పరిధిలోని చెదురుపల్లి, పోచమ్మ గడ్డ తండా గ్రామాలలో నిర్వహించారు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే భారత రాజ్యాంగంపై నాయకులు ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు పూర్తిస్థాయిలో అమలు చేశారని ప్రత్యక్ష పార్టీలు తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్నారని ప్రజలు నమ్మరాదని దేశంలో ఏ రాష్ట్రంలో చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తున్నారని కార్యకర్తలు వీటిని పూర్తిస్థాయిలో ప్రజలకు తెలియపరచాలని సూచించారు కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సంజీవ యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్, పర్వత్ రెడ్డి, మీసాల అంజయ్య, రామచంద్రం, పంతుల నాయక్, అలీ, పుల్లయ్య, శేఖర్, నారాయణ, రమేష్, పాల్గొన్నారు

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జీ బానోత్ రూప్ సింగ్



కొత్తగూడ ఏప్రిల్ 16(వుదయం ప్రతినిధి ):భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశంలోని ప్రతి పౌరునికి ఉందని భారత రాజ్యాంగం ను కాపాడుకుందాం అని కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బానోత్ రూప్ సింగ్ అన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో బుధవారం మండలం లోని తాటి వారి వేంపల్లి. మాసంపల్లి తండా.గోపాలపురం కార్లయి గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టారు.అహింస శాంతి సిద్ధాంతాలను కాపాడుకోవాల్సిందుకే ఏఐసీసీ ఉద్యమ కార్యచరణ రూపొందించిందని బిజెపి తప్పుడు విధానాలను తిప్పికొట్టాలని కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల ఇన్చార్జి బానోత్ రూఫ్ సింగ్ గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండలాల నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటింటికి భారత రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య. చల్ల నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. లావణ్య వెంకన్న జిల్లా నాయకులు. బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి. ఇర్ప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి. కాడబోయిన జంపయ్య వైస్ ఎంపీపీ బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాయితోజు ఉపేంద్ర చారి బ్లాక్ కమిటీ నాయకులు. నోముల ప్రశాంత్ జిల్లా యూత్ నాయకులు కేదాసు ప్రసాద్ క్లస్టర్. తాటి వారి వేంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షురాలు తాటి వసంత. కార్లయి గ్రామ కమిటీ అధ్యక్షులు ఇర్ప వెంకన్న. మాసంపల్లి తండా గూగుల్ భీమా గోపాలపురం అధ్యక్షులు సుధాకర్ శ్రీను. తాటి వారి వేంపల్లి సోలం వెంకన్న కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల పార్టీ అధ్యక్షులు నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# సిరిపురం రైతు వేదికవద్ద వరి ధాన్యం సేకరణ కేంద్ర ం ప్రారంభం



మధిర ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) మధిర మండలం సిరిపురం గ్రామంలో రైతు వేదిక వద్ద ఐకెపి ఆధ్వర్యంలో వరి సేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన ఏపీఓ శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్. ఈ సందర్భంగా సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని గింజ బీరు పోకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ కూడా అందజేస్తుందని దళారులకు గాని మధ్యవర్తులకు రైతులు ధాన్యము అమ్మి నష్టపోవద్దని సూచించారు ప్రజా పాలన ద్వారా రైతులకు మేలు చేసే విధంగా ధాన్యం సేకరణ చేపట్టడానికి సహకరిస్తునదని కావున ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు అలాగే అకాల వర్షాలకు తడవకుండా రైతులు ధాన్యాలపై తార్పాలిన్ కవర్ల ద్వారా ధాన్యం తడవకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు రైతులు పక్షపాతిగా ఉ ంటూ రైతుల సంక్షేమం కోసం ఆలోచిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కకి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి

కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి,ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి,ఖమ్మంపాటి సునందరావు, నండ్రు విజయరావు, ఐకెపి సభ్యురాలు యామాల రాధా శీలం వెంకటరావమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి ఐదు కోట్ల నిధులు మంజూరు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ ఏప్రిల్ 16 (వు దయం ప్రతినిధి) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాల లో విద్యార్థులకు మౌలిక వసతుల ఏర్పాటు, అదనపు గదుల నిర్మాణానికి ఐదు కోట్ల నిధులు మంజూరుకు సహకరించిన మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, బచ్చు రామకృష్ణ లను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభినందించారు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో వెల్దండ మండలానికి పెద్ద పీట వేశారని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు ఈ సందర్భంగా ఆ పాఠశాలలో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నేత బాలాజీ సింగ్, జిల్లా విద్యాధికారి రమేష్, మండల తాసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంఈఓ చంద్రుడు, ప్రిన్సిపాల్ శ్రీధర్ మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమామలీల సంజీవ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, రషీద్, అలీ సాబ్, పుల్లయ్య, నారాయణ, రమేష్, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

దేవరకొండ, ఏప్రిల్16(వుదయం ప్రతినిధి): దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. బుధవారం మదనాపురంలో జరుగుతున్న శ్రీశ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు. లక్ష్మీ నర్సింహా స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, పవన్, ఇతర నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరో వస్తారు ఏమో ఇస్తారని కాకుండా మానవత్వం చాటుకున్న గురజాల గ్రామస్తులు.


మృతుడు దాసరి కొమ్మాలు కుటుంబానికి రూ. 49 వేలు అందజేత



నర్సంపేట ఏప్రిల్16వుదయం ప్రతినిధి): నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో కనీసం ఇల్లు కూడా లేని కడు నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి కొమ్మాలు ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందగా గ్రామానికి చెందిన కొందరు మిత్రులు ఒక బృందంగా ఏర్పడి ఆ కుటుంబానికి రూ 49 వేలు అందజేసి మానవత్వం చాటారు. అడిగిన అన్నం పెట్టని ఈ రోజులలో గురజాల గ్రామానికి చెందిన కొంతమంది యువకులు ఒక మిత్రబృందం ఏర్పడి మా గ్రామంలో మా కళ్ళ ముందు తిరిగిన వ్యక్తి చనిపోయి వారి కుటుంబ ఇబ్బందుల్లో ఉ ంటే చూడలేక మానవత్వాన్ని చాటుకుంటూ సమాజంలో మనసున్న మహాత్ములు ఇంకా ఎందరో ఉన్నారని నిరూపించుకున్నారు. గ్రామానికి చెందిన మర్ధ రవీందర్ గౌడ్, గొలనకొండ వేణులు. వీరు సామాజిక మాధ్యమాల ద్వారా ఆర్థిక సహాయం కోరగా 5 వేలు, 3 వేలు, 2 వేలు, వెయ్యి, 500 వందల రూపాయలు ఇలా 72 మంది ఎవరికి తోచిన విధంగా వారు రూ. 49 వేలు విరాళం అందించి తమ దాతృత్వాన్ని చాటి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బండారి వెంకటేశ్వర్లు, ఎస్.ఐ., మర్ధ రవీందర్, గొలనకొండ వేణు, వీరబోయిన కృష్ణ, డక్క శ్రీనివాస్, మర్ద లక్ష్మణస్వామి, మర్ధ అనిల్, గుర్రం అచ్చయ్య, గొడిశాల శ్రీనివాస్, బండారి చందర్, బండారి చిన్న వెంకటేశ్వర్లు, చిన్నపెల్లి సాంబశివుడు, మంచిక రాజు, పర్స మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 16(వుదయం ప్రతినిధి)మద్దూర్ మండల కేంద్రంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రం లో సౌకర్యాలు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రారంభమైనప్పటి నుంచి ఇంత వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారని నిర్వాహకులను ఆమె అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో తేమ కొలిచే యంత్రంతో ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు.నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు చేయాలని ఆమె ఆదేశించారు.కొనుగోలు చేసిన ధాన్యం ను టాగ్ చేసిన మిల్లు కు రవాణా చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రం కు వచ్చిన ధాన్యం తేమ శాతం పరిశీలించి రైతులకు వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం కు తూర్పార పట్టి, ఆర పోసి,తాలు,మట్టి లేని నాణ్యత ప్రమణాల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్న%శీ%దున రైతులు ధాన్యం తడవకుండా తగు



జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం శుభ్రం చేయుటకు ప్యాడీ క్లీనర్, టార్పా లిన్ లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పల్లె గడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని కూడా తనిఖీ చేసి అక్కడి నిర్వాహకులకు వరి కొనుగోలుకు సంబంధించి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలొమ్, తహసిల్దార్, రెవెన్యూ, సింగిల్ విండో అధికారులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ తో ప్రతి పేదవాడి ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్.



పరకాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ... దేశంలో ఎవ్వరూ చేయలేని విధంగా ఏ రాష్ట్రం కూడా ఇవ్వలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేయడం తెలంగాణ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పేద బడుగు బలహీన వర్గాలకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి రేవంత్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసింద్రు అదే విధంగా ఈ సన్న బియ్యం పంపిణీ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులు చాలీచాలని ఆకలితో అలమటించేవారు అటువంటి వారి కోసం ఈ కార్యక్రమం వారి ఆకలి తీరుస్తుంది. బిజెపి నాయకులు సన్నబియ్యం మేం మా వాటా కూడా ఉందని సంకలు కొట్టుకుంటున్న బిజెపి నాయకులు భారతదేశంలో ఉన్నటు వంటి బిజెపి పాలిత ప్రాంతాలలో ఎక్కడనన్న సన్న బియ్యం పంపిణీ చేసినట్లు తెలపమనండి ఒక్కసారి ఆలోచన చేసుకోవాలి కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంటే ఓర్వలేక డీలర్ షాపులలో ఫ్లెక్సీలు పెట్టుకుంటూ ప్రచారం చేసుకుంటున్నారు సిగ్గు అనిపిస్తే లేదా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బడ్జెట్లో గుండు సున్నా ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని మోసం చేసి 15 లక్షల రూపాయలు అకౌంట్ లో వేస్తానని రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అనేక హామీలు ఇచ్చిఈ రోజు చేతులు దులుపు కుంటుంది బిజెపి ప్రభుత్వం. కులాలతో మతాలతో విభజిస్తూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ సాహెబ్ అంబేద్కర్ను పార్లమెంట్లో అవమానపరిచిన బిజెపి కేంద్రమంత్రులు ఈరోజు రాజ్యాంగ స్ఫూర్తి ద్వారానే వాళ్లు చట్టసభల్లో ఉన్న విషయాన్ని మరిచి ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడడం భారతదేశ సమాజానికి వారు ఏ రకమైనటువంటి ఆలోచన ను ప్రజలు గమనిస్తున్నారు. త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని కొయ్యడ శ్రీనివాస్ పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ఎక్స్ ఎంపీపీ రామ్మూర్తి చందుపట్ల రాఘవరెడ్డి చిన్నలగోనాథ్ మడికొండ సంపత్ పసుల రమేష్ రఘుపతి గౌడ్ దుబాసి వెంకటస్వామి పురండ్ల వేణు పబ్బ శ్రీనివాస్ ధర్నా వేణుగోపాల్ బొమ్మకంటి చంద్రమౌళి దుప్పటి సాంబశివుడు బొచ్చు శ్రీనివాస్ బొచ్చు మోహన్ కిషోర్ రమేష్ సదయ్య రాజేష్ కుమార్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు..

# పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

మక్తల్, ఏప్రిల్16వుదయం ప్రతినిధి): నారాయణపేట పట్టణంలోని వేదాంత పాఠశాల యాజమాన్యం అంబేడ్కర్ జయంతి రోజు విద్యార్థులకు సెలవు ఇవ్వకుండా పాఠాలు బోధించారని, పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం డీఈవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ భాను ప్రకాష్ కు విశ్వహిందూ పరిషత్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఏప్రిల్ 14న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినప్పటికీ ఉత్తర్వులు ఉల్లంఘించారని, అంబేడ్కర్ ను అవమాన పరిచారని అన్నారు. నాయకులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం.!



హనుమకొండ, ఏప్రిల్ 16(వుదయం జిల్లా ప్రతినిధి) : మండుటెండల్లో ప్రజలకు తాగునీరు అందించాలనే ఉదాత్త లక్ష్యంతో హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 16న (బుధవారం) రెడ్ క్రాస్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎ. వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ముందుగా రెడ్ క్రాస్ మినరల్ వాటర్ ప్లాంట్ మరియు తలసీమియా కేంద్రాన్ని సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న చిన్నారులతో ముచ్చటించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తలసీమియా బాధితుల కోసం రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ, పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "మండుటెండల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన ఈ చలివేంద్రం సేవా దృక్పథానికి ప్రతిరూపం. నా పరిమితుల్లో నేనున్న సహాయం రెడ్ క్రాస్ కు అందించేందుకు సిద్ధంగా ఉన్నాను" అని అన్నారు.

ఈ సందర్భంగా రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, "పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు వ్యాపారాలు, పనుల నిమిత్తం బయటకు వచ్చే సందర్భంలో తాగునీటి కొరత ఎదుర్కొనకుండా ఉండేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశాం" అని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ని రెడ్ క్రాస్ సభ్యులు పూల మొక్కను బహూకరించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డా. పి. విజయ్ చందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు డా. ఎం. శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డా. కె. సుధాకర్ రెడ్డి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణ రెడ్డి, రెడ్ క్రాస్ వైద్యులు డా. జె. కిషన్ రావు తదితరులు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత కంటి శుక్లాల పరీక్షా శిబిరం ..

**శిబిరంలో 38మందికి కంటి ఆపరేషన్లు,142 మందికి కంటి పరీక్షలు**



జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వి.స్వరాజ్యలక్ష్మి నాగర్ కర్నూల్ ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి)జిల్లావైద్య మరియు ఆరోగ్య శాఖ,జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ సంయుక్తంగా బుధవారం నాడు నిర్వహించిన ఉచిత కంటి శుక్లాల పరీక్షా శిబిరాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి.స్వరాజ్య లక్ష్మి ప్రారంభించారు. ఈశిబిరము నాగర్ కర్నూల్ జిల్లా పాత కలెక్టరేట్లోని కార్యాలయంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వయస్సు రీత్యా కంటి శుక్లాలు ఏర్పడతాయని తెలియజేశారు. ముఖ్యంగా వృద్ధులలో కంటిలో శుక్లాలు ఏర్పడడం వల్ల తాత్కాలిక అంధత్వం కలుగుతుంది. ఇది కేవలం కంటికి శస్త్ర చికిత్స నిర్వహించి ఐ.ఓ.ఎల్.ను అమర్చడం ద్వారా చాలా సులభంగా సరి చేయవచ్చనితెలియజేశారు. క్షేత్రస్థాయిలోని సిబ్బంది కంటిలో శుక్లాలుగల అనుమానితులందరినీ జిల్లాలో డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసే కంటి పరీక్ష శిబిరానికి తరలించాలని మహిళ,పురుష ఆరోగ్య కార్యకర్తలకు,ఆశా కార్యకర్తలకు సూచనలు చేశారు. ఈరోజు ఏర్పాటు చేసిన కంటి పరీక్షా శిబిరంలో 142మందిని పరీక్షించి అర్హులైన 38 మందికి ప్రాథమికంగా రక్త పోటు,మధుమేహ పరీక్షలు నిర్వహించి మహ మహబూబ్ నగర్ లోని ఎనుగొండ లోగల లయన్స్ రాంరెడ్డి హాస్పిటల్ కు ప్రత్యేక అంబులెన్స్ ద్వారా పంపించారు. ఈ కార్యక్రమంలో నేత్రాధికారి కొాట్ర బాలాజీ,డిపిఓ రేనయ్య,అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్.శ్రీనివాసులు,బాదం రాజేష్,హెల్త్ ఎడ్యుకేటర్ నర్సింహా,డిపిఎంఓ సుకుమార్ రెడ్డి,ప్రకాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి ఆగమైన రైతన్నలు.

**గాలి బీభత్సానికి నేలకొరిగిన పంట పొలాలు...**





పరకాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి ): పరకాల నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో మంగళవారం రోజు రాత్రి సంభవించిన గాలి దుమారం ఈదురుగాల్లు వడగళ్ల వర్షం కారణంగా వరి మొక్కజొన్న మిర్చి టమాటా బెండ వంకాయ వివిధ రకాల పలు పంటలు బలమైన గాలుల కారణంగా విపరీతమైన పంట నష్టం వాటిల్లనట్లు రైతులు తెలిపారు. అకాల వర్షం వడగళ్ల వాన కారణంగా చేతికొచ్చిన పంట ఒక వారం పది రోజుల్లో కోసి ఆరబెట్టి అమ్ముకునే నేపథ్యంలో ఇంత పెద్ద మొత్తంలో ఆస్తి నష్టం జరగడం చాలా బాధాకరమని పంట పొలాల పై రైతులు అప్పులు తెచ్చి మరి క్రిమిసన్నహారక మందులు స్ప్రే చేసి బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి మరి ఎరువులను చల్లి పంట చేనులపై పెట్టుబడి పెడితే, అకాల వర్షం వచ్చి మమ్మల్ని ఆగం చేసిందంటూ రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరకాల పట్టణంలో వ్యవసాయ మార్కెట్లో ఆరబోసిన వరి ధాన్యం కాస్త వర్షం కారణంగా వరదకు గురై ధాన్యం పూర్తిగా తడిసి కొట్టుకుపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వర్షం కారణంగా నష్టపోయిన రైతులను గుర్తించి వారికి నష్టపరిహారం అందించాలని రైతు సంఘాలు రైతులు కోరారు.

# నూతన చట్టం పై ప్రజలకు షెడ్యూల్ ప్రకారంగా అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 16(వుదయం ప్రతినిధి)భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు మండలస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి సమావేశపు హాలులో తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావర్లతో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలపై రూపొందించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహణకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు ప్రతి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అవగాహన సదస్సులకు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చేలా గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని సూచించారు. రెవెన్యూ శాఖలో పని చేసే ప్రతి ఉద్యోగికి ఈ నూతన చట్టంపై సమగ్రమైన, స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చినపుడు, వారికి చట్టం యొక్క నిబంధనలు, ప్రయోజనాలు సులభంగా అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో భూ భారతి హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి ప్రజలకు సహాయతను అందచేయాలని ఆదేశించారు. గతంలో ఉన్న ధరణి స్థానంలో ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన భూ భారతి చట్టం యొక్క విధి విధానాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు. భూ భారతి చట్టంపై ప్రజల యొక్క స్పందన సేకరించాలని అన్నారు. అవగాహన సదస్సులలో నూతన చట్టం ఏ విదంగా అమలు జరుగుతుంది, చట్టం యొక్క ప్రధాన లక్ష్యం ప్రజలకు తెలియచేయాలని తెలిపారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నిష్పక్షపాతంగా భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అక్రమాలకు పాల్పడితే సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుతో పాటు శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకోవడంతో జరుగుతుందని, విధుల నుండి తొలగించడం కూడా ఉంటుందని, చాలా జాగ్రత్తగా చట్టం ప్రకారం సేవలు అందించాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహణపై మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అవగాహన కార్యక్రమాలు విజయవంతానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం రైతుల చుట్టం అనే నాలుగు పేజీలతో కూడిన పుస్తకాన్ని తహసీల్దార్లకు అందచేశారు. అంతకు ముందు భూ భారతి చట్టం యొక్క విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని మండలాల తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావర్లు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి శ్రీనివాస్ మాదిగని సన్మానించిన కొమ్ము విజయ్ కుమార్



కొండపాక ఏప్రిల్16వుదయం (ప్రతినిధి): ఎస్సీ వర్గీకరణ, సామాజిక న్యాయం కోసం, మాదిగ కుల అభ్యున్నతే ధ్యేయంగా విద్యార్థి దశ నుండి సుమారు 24 సంవత్సరాల కాలం మందకృష్ణ మాదిగ తో నడిచి, ఆయన సూచించిన న్యాయమైన ప్రతి పోరాటంలో ముందుండి, క్రియాశీలక పాత్ర పోషించిన లింగంపల్లి శ్రీనివాస్ మాదిగని బుధవారం రోజు కొండపాక కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఘనంగా సన్మానించారు ఎస్సీ సెల్ సిద్దిపేట్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయకుమార్. అనంతరం అయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన జయంతోత్సవాలలో భాగంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు ప్రస్తుత సిద్దిపేట్ జిల్లా ఇన్చార్జిగా పనిచేసిన జాతీయ నేత లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ కు అయన ఉద్యమ నేపథ్యాన్ని గుర్తించి "దళిత రత్న "అవార్డు వరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో పెద్దమాతరి బాబు మాదిగ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు పుట్ల యేసు, కన్వీనర్ పుట్ల ప్రసాద్, పొన్నాల రాజేష్, కన్వీనర్ ముత్యాలు యాదగిరి, సామ్రాట్ ప్రకాష్ మాదిగ ఎంఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, పిన్నింటి శ్రీహరి ఎమ్మెస్పి సీనియర్ నాయకులు, లింగంపల్లి రాకేష్ ఎమ్మెస్సార్ జిల్లా కోకన్వీనర్, బొడ్డు బాలరాజు, కొమ్ము భాను తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పై చర్య తీసుకోవాలని విద్యాశాఖ అధికారికి వీహెచ్ పి ఫిర్యాదు



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 16(వుదయం ప్రతినిధి)

నారాయణపేట పట్టణంలోని సివిల్ లైన్ లో ఉన్నటువంటి వేదాంత విద్యాలయం పాఠశాల యాజమాన్యం పై చర్య తీసుకోవాలని నారాయణపేట విశ్వ హిందూ పరిషత్ జిల్లా విద్యాశాఖ అధికారికి బుధవారం ఫిర్యాదు చేశారు. ఏప్రిల్ 14 డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జాతీయ సెలవు దినముగా ఉన్నప్పటికీ, పాఠశాలకు సెలవు ప్రకటించకుండా విద్యార్థినీ విద్యార్థులను పాఠశాలకు పిలిపించి తరగతులను నిర్వహించారని వారు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మహనీయుని అవమానపరిచిన యజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని వారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారికి రిమాండ్ చేశారు.

# జన్నారంలో కలెక్టర్ కుమార్ దీపక్ సుడిగాలి పర్యటన



జన్నారం, ఏప్రిల్ 16(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని పలు గ్రామాలలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలోని పోన్కల్ రైతు వేదికలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్నారు. అనంతరం పోన్కల్, రేండ్లగూడ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలును ప్రారంభించారు. అలాగే కిష్టాపూర్ గ్రామంలో ఉన్న కస్తూరిబా, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ డి. లక్ష్మీనారాయణ,పిఎసిఎస్ చైర్మన్ రవి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్,మోహన్ రెడ్డి,మచ్చ శంకరయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, ఆర్డీవో శ్రీనివాస్,తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి,జిల్లా, మండల వ్యవసాయ అధికారులు, స్థానిక ఏపిఎం సిహెచ్ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు

పెద్దపల్లి, ఏప్రిల్16వుదయం (ప్రతినిధి): భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతిపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 17 నుంచి 28 వరకు మండలస్థాయిలో భూ భారతి చట్టంపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తామని, రెవెన్యూ అధికారులు హాజరై చట్టంలోని అంశాలను వివరిస్తారని తెలిపారు.

# అకాల వర్షం.. అపార నష్టం

కరీంనగర్, ఏప్రిల్16వుదయం (ప్రతినిధి):ముత్తారం మండలంలో అకాల వర్షం రైతన్నకు తీవ్ర నష్టం మిగిల్చింది. వడగండ్ల వాన, ఈదురు గాలులతో కూడిన వర్షానికి వరి, మొక్కజొన్న, మామిడి పంటకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు వాపోయారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి పలు గ్రామాల్లో వరి, మొక్కజొన్న పంట నేలవాలగా, మామిడి కాయలు నేలరాలి రైతులు నష్టపోయారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా





అశ్వరావుపేట, ఏప్రిల్16వుదయం (ప్రతినిధి): అశ్వారావుపేట మండలం దురదపాడు పంచాయతీ పాలగుంపు గ్రామం లో ఇటీవలే అగ్ని ప్రమాదానికి గురై 3ఇల్లు పూర్తిగా కాలి పోవడంతో ఈరోజు అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యేమెచ్చా నాగేశ్వరరావు బాధిత కుటుంబసభ్యులకు బియ్యం,వంట సామగ్రి,నిత్యవసర సరుకులు,దుప్పట్లు,అలాగే స్థానికంగా ఉన్న పాస్టర్లు కుటుంబానికి 2ఇనుప మంచాలు ఏర్పాటు చేయగా వాటిని కూడా మెచ్చా చేతుల మీదుగా అందజేశారు. నష్ట పరిహారం తొందరగా అందేవిధంగా అధికారులతో మాట్లాడుతానని వారికి బరోసా కల్పించారు.

తదనంతరం సున్నంబట్టి గ్రామంలో సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మెచ్చా నాగేశ్వరరావును శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందేశారు.

పాకలగూడెం పాకలగూడెం గ్రామం లో నల్లని వెంకటేశ్వరరావు అనే రైతు తన నాలుగు ఎకరాల్లో మునగ పంట సాగు చేయగా ఇటీవలే కురిసిన భారీ వర్షానికి పంట నష్టం జరగడంతో ఈరోజు మెచ్చా పరిశీలించారు. వెంటనే ప్రభుత్వం మునగ రైతులను ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకన్న బాబు,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్, మోహన్ రెడ్డి, తాడేపల్లి రవి,బిర్రం వెంకటేశ్వరరావు,మాజీ ఎంపీటీసీ రాజు,వైస్ ప్రెసిడెంట్ రాజులు, కుర్రం కన్నయ్య,కాకా మధు,బరగడ కృష్ణ,గాద్రల తాటి రాజులు,గంగులు,యుగంధర్,చిన్న సత్యనారాయణ,నరేష్, మిండ శ్రీను,ప్రసాద్,చంద్రం,కాక చంద్రం,తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి




జన్నారం, ఏప్రిల్ 16(వుదయం విలేకరి) భూ భారతిలో అన్ని సమస్యలను పరిష్కారించుకోవచ్చన్నీ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం ఉదయం జన్నారం పట్టణంలోని రైతు వేదికలో భూ భారతి పై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి భూమికి సంభందించి రికార్డులను నిర్వహించడం జరుగుతుందని, తప్పులను సవరించే అవకాశం కూడా ఉందని అన్నారు. ఆ రికార్డుల ఆధారంగా అధికారులు, సిబ్బంది సర్వే చేసి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పండుగలా తరలాలి

ములుగు, ఏప్రిల్16వుదయం (ప్రతినిధి): ఈ నెల 27న వరంగల్లో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు అభిమానులు పండుగ వాతావరణంలో తరలి రావాలని గట్లమాల్యల బీఆర్ఎస్ వి అధ్యక్షుడు చింటూ గౌడ్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గం నుండి విద్యార్థి, యువ నాయకులతో పాదయాత్రలో భాగంగా ఈనెల 25న రంగధంపల్లి చౌరస్తా నుండి ఎమ్మెల్యే హరీష్ రావు సాయంత్రం 4 గంటలకు పాదయాత్ర ప్రారంభిస్తారని తెలిపారు.

# గురుకులాన్ని సందర్శించిన అంబేద్కర్ సంఘ నాయకులు...



కోరుట్ల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్ లో గల రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను అంబేద్కర్ సంఘ నాయకులు బుధవారం సందర్శించి పరిశీలించారు గత రెండు రోజులుగా పాఠశాలలోని పలువురు విద్యార్థులు జ్వరాలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరుతున్న సందర్భంగా వారు పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాబును కలిసి జరిగిన పరిస్థితుల గురించి ఆరా తీశారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ బాబు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం ఐదుగురు విద్యార్థులకు జ్వరం వచ్చిందని మరుసటి రోజు మరో అయిదురికి జ్వరం వచ్చినట్లు తెలిపారు వీరిని ఆసుపత్రికి తీసుకెళ్తే పాఠశాలలో ఉన్న మిగతా విద్యార్థులకు కూడా పరీక్షలు చేశారని అందులో కొంత మందికి జ్వరం ఉన్నట్లు నిర్ధారణ అయితే ఆసుపత్రికి తీసుకువచ్చామన్నారు ఇది కాస్త వైరల్ కావడంతో కొంత ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు పాఠశాలలోని అందరు విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నారని ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలు రాస్తున్నారని తెలిపారు అనంతరం అంబేద్కర్ సంఘ నాయకులు మాట్లాడుతూ గురుకులాలలో పేద విద్యార్థుల విద్యను అభ్యసిస్తారని విద్యతోపాటు ఆరోగ్యం పై కూడా శ్రద్ధ చూపాలని కోరారు ఒకరిద్దరికీ ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే ఆసుపత్రిలో చూపించాలని సూచించారు గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులు అనేక ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని తెలిపారు ఈకార్యక్రమంలో నాయకులు బలిజ రాజారెడ్డి ఉయ్యాల నర్సయ్య పొట్ట లక్ష్మణ్ ఉయ్యాల శోభన్ బద్ది మురళీధర్ గురు మంతుల సత్తయ్య సామల వేణుగోపాల్ బలిజ సంతోష్ కుమార్ అన్నం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# శ్రీవారిని దర్శించుకున్న నీలం మధు

పటాన్చెరు, ఏప్రిల్16వుదయం (ప్రతినిధి): కలియుగ దైవం, తిరుమల వెంకటేశ్వర స్వామిని నీలం మధు ముదిరాజ్ దర్శించుకున్నారు. బుధవారం తెల్లవారుజామున సుప్రభాత సేవలో ఆయన స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. వైకుంఠ వాసుడు, దేవదేవుడు శ్రీనివాసుడు ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# సమాజ నిర్మాణ కోసం జై సంవిధాన్ పాదయాత్ర

దేవరకద్ర,ఏప్రిల్16వుదయం (ప్రతినిధి): దేవరకద్ర మండలం వెంకటాయపల్లి, గద్దెగూడెంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూనేటి అంజల్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడి సత్యం, అహింస భావాలను పాటిస్తూ గాంధీ, అంబేద్కర్ ఆలోచన విధానాలని ఆచరించి సమ సమాజ నిర్మాణ కోసం పాటుపడాలన్నారు.

# స్కూల్ ఫీజు కట్టలేదని పరీక్షలకు అనుమతించని యాజమాన్యం

భువనగిరి, ఏప్రిల్16వుదయం (ప్రతినిధి): భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన మాంటిస్సోరి స్కూల్లో విద్యార్థులు ఫీజు చెల్లించలేదని.. స్కూల్ యాజమాన్యం పరీక్షలకు అనుమతించలేదు. దీంతో యాజమాన్య వైఖరిపై ఏబీసీపీ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఇందులో భాగంగా స్కూల్ ఫర్నీచర్ను ధ్వంసం చేశారు.
ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.

# రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

సికింద్రాబాద్, ఏప్రిల్16వుదయం (ప్రతినిధి): అనారోగ్యంతో రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ పందరి కథనం ప్రకారం నిజామాబాద్ జిల్లా బిక్నూర్ గ్రామానికి చెందిన డి. మారుతి (33) కూలీ పనులు చేస్తుంటాడు. కొద్ది రోజుల క్రితం పక్షవాతం రావడంతో కుడి కాలు, చేయి పనిచేయడం లేదు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు.!



వరంగల్ /రాయపర్తి ఏప్రిల్ 16( వుదయం ప్రతినిధి) : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శృతి తెలిపారు. బుధవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు డాక్టర్ శృతి వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది సుమన్, వెంకటయ్య, గణేష్, కపిల్ మరియు గోపాలమిత్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి.



ఖానాపురం ఏప్రిల్ 16 వుదయం ప్రతినిధి. మండలంలోని గొల్లగూడెంతండకు చెందిన మూడు యాకుబ్ సరోజన దంపతుల కూతురి వివాహానికి జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు హాజరై నూతన వధూవరులు సునీల్ అర్చనాపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొదుపుగంటి మధుసూదన్ రావు, పరిటాల నాగేశ్వర్ రావు, పల్స రమేష్, శ్రీశైలం, ఖాదర్ పాషా, గుగులోత్ కిషన్ నాయక్, బాధవత్ రవి, మూడు అజిత్, గుగులోత్ హాచ్య, గుగులోత్ సోమ్లా, బానోతు కళ్యాణ్, బానోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు..

# దళిత రత్న అవార్డు అందుకున్న కాశపోగు జాన్



గద్వాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం ఎస్సీ షెడ్యూల్ కులాలు మహనీయుల జయంతుల ఉత్సవాల సందర్భంగా 2025 అవార్డులను ఎంపిక చేసింది. ఇందులో భాగంగా దళితరత్న అవార్డుకు దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా బుధవారం హైదరాబాదులో కాశపోగు జాన్, డేవిడ్ లు దళిత రత్న అవార్డును అందుకున్నారు. దళితులను ఐక్యం చేయడంలో తమ వంతు పాత్ర పోషించిన కాశపోగు జాన్, డేవిడ్ లకు దళిత రత్న అవార్డు రావడం అభినందనీయమని పలువురు దళితులు కొనియాడారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీతలు కాశపోగు జాన్, డేవిడ్ లు మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దళిత జర్నలిస్టులను ఐక్యం చేయడం, వారి హక్కులను సాధించడమే తమ ధ్యేయమన్నారు. అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని తేలిపారు. దీంతో ఆయన ప్రభుత్వానికి, జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, దళిత సంఘాల నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మోసాలకు పాల్పడిన ప్రధానోపాధ్యాయుడు సస్పెండ్

వెల్దండ ఏప్రిల్ 16 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల రావిచెట్టుభావి తండాలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు పాలడి.కిషోర్ ప్రైవేటు చిట్టీల, ఫైనాన్స్ ఆర్థిక వ్యవహారాలు నడిపిస్తూ చిట్టిలోని సభ్యులకు డబ్బులు తిరిగి వారికి ఇవ్వకుండా మోసం చేశారు. విషయము జిల్లా విద్యాధికారి కి సమాచారం అందడంతో.అందుకుగాను జిల్లా విద్యాధికారి విచారణ చేపట్టి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని పాఠశాల విధుల నుండి సస్పెన్షన్ చేసినట్లు మండల విద్యాధికారి తెలిపారు

# మధిర డిపో మేనేజర్ శంకర్రావును సత్కరించిన ఉపాధ్యాయులు విద్యార్థులు



మధిర ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) మధిర డిపో మేనేజర్ శ్రీ శంకర్రావు గారిని ఘనంగా సన్మానించిన మధిర జిల్లా పరిషత్ హరిజనవాడ వాడ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు,విద్యార్థులు. ఈ విద్యా సంవత్సరం ఎంప్లాయిస్ కాలనీ హాస్టల్ వద్ద నుండి జిల్లా పరిషత్ జిల్లా వాడ పాఠశాల వరకు పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకై పాఠశాల ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు వెనువెంటనే బస్సు సౌకర్యమును కల్పించిన డిపో మేనేజర్ శంకర్రావుకి పాఠశాల హెచ్ఎం విజయ శ్రీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతూ డిపో మేనేజర్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల బస్సు విషయంలో సహకరించిన ఆర్టీసీ మెకానికల్ ఇంచార్జ జి వెంకటేశ్వర్ రావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గాదె రామిరెడ్డిని, తల్లపురెడ్డి చిన్న నర్సిరెడ్డిని ఘనంగా సత్కరించడం జరిగినది. మా పాఠశాలకు అన్ని విషయాల్లో సహకరిస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కృష్ణవేణి, ప్రజా సేవకులు వంగవీటి రాజశేఖర్ ని, బీసీ హాస్టల్ వార్డెన్ శ్రీనివాసరావు ని, ఎస్టి హాస్టల్ వార్డెన్ బానోతు సునీత ని పాఠశాల హెచ్ఎం విజయ శ్రీ ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

# ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కదలిరావాలి

## –చెన్నూరు నియోజక వర్గ ఇంచార్జీ డాక్టరు రాజారమేష్



రామకృష్ణాపూర్ /ఏప్రిల్ 16(వుదయం ప్రతినిధి) ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ సభకు సంబందించిన వాల్ రైటింగ్ తో ప్రజలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఉత్సాహపరుస్తు, చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ గోడ ప్రతలు అంటించే కార్యక్రమము లో పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు,నాయకులు,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 14,15,17,18,20 వార్డు లలో వాల్ పోస్టర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్, బడికలసంపత్,ఆలుగుల సత్తయ్య,మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య,బోయినపల్లి అనిల్ రావు,చంద్రమౌళి,ఓదెలు,మేకల రమేష్,వేనంక శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులురామిడిలక్ష్మీకాంత్,ఆశనవేణి సత్యనారాయణ,టైలర్ రాజు,చంద్ర కిరణ్,కుర్మ దినేష్,దేవి సాయి కృష్ణ, శివ,మణి,నూనె రాజేందర్,లు పాల్గొన్నారు.

# రేషన్ షాప్ పై సివిల్ సప్లై అధికారుల ఆకస్మిక దాడులు



లక్షెట్టిపేట, ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని కోర్టు ఏరియాలో గల 12వ నెంబర్ చౌక ధరల దుకాణంలో రేషన్ బియ్యం అక్రమ నిల్వల సమాచారంతో సివిల్ సప్లై అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. బుధవారం కోర్టు ఏరియాలో 12 వ నెంబర్ చౌక ధరల దుకాణం లో సివిల్ సప్లై అధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ భూమేష్ పంచనామ నిర్వహించగా దొడ్డు బియ్యం 12వ షాపులో 60 క్వింటాళ్ల 31 కిలోలకు బదులుగా 21 క్వింటాళ్ల 50 కిలోలు ఉన్నాయన్నారు. 38 క్వింటాళ్ల 20 కిలోలు తక్కువగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా సన్న బియ్యం 30 క్వింటాళ్లకు గాను 13 క్వింటాళ్ల 90 కిలోలు తక్కువగా ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. షాపు నిర్వాహకులు కే అనసూర్య పై 6(ఏ) కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో సివిల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.కాగా, గతంలో కూడా ఇదే చౌక ధరల దుకాణంపై అధికారులు 6ఏ కేసు నమోదు చేశారు.

# వివాహ వేడుకకు హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప

వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్



అలంపూర్ ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ లాల్ గౌడ్ కుమార్తె వివాహ వేడుకకు అలంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో జోగులాంబ ఆలయ కమిటీ ధర్మకర్త విశ్వనాథ రెడ్డి, ఎర్రవల్లి సర్పంచ్ జోగుల రవి, మునగాల లక్ష్మి నారాయణ రెడ్డి, దీన్నే సోమి రెడ్డి, మైనర్ బాబు, బడే సాబ్ తదితరులు పాల్గొని ఆశీర్వదించడం జరిగింది.

# నీటి సమస్య పరిష్కరించాలని రాస్తా రోకో



బెల్లంపల్లి, ఎప్రిల్16 (వుదయం ప్రతినిధి)తాండూరు మండలం మాదారం టౌన్ షిప్ లో రోజుల తరబడి సింగరేణి కుళాయి నీళ్లు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నమని కార్మిక కుటుంబ సభ్యులు గోలేటిలోని నాలుగు స్తంబాల చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎల్లుండి వరకు మాదరంలో నీటి సమస్య పరిష్కరం కానీ ఎడల జి.యం కార్యలయం ముందు వంట వార్పు చేస్తాం అని హెచ్చరించారు. రెండు రోజుల్లో నీటి సమస్యను పరిష్కరిస్తామని సింగరేణి అధికారులు హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

# భూ భారతి పై అవగాహన కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్

మంచిర్యాల, ఏప్రిల్16వ్రుదయం ప్రతినిధి): మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో బుధవారం ఉదయం రైతు వేదిక భూభారతి పై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అవగాహన కల్పించారు. భూభారతిలో భూ సమస్యలకు ఖచ్చితమైన పరిష్కారం లభిస్తుందని అయన అన్నారు. ప్రతి భూమికి సంబంధించి రికార్డులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ రికార్డుల ఆధారంగా అధికారులు, సిబ్బంది సర్వే చేసి సమస్యలను పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ లో చేరుకలు

ఆసిఫాబాద్, ఏప్రిల్16వ్రుదయం ప్రతినిధి): కాగజనగర్ మండలం కడంబ గ్రామ పంచాయితీ యూవకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కూమర్ సమక్షంలో పార్టీలో చేరటం జరిగింది. బుధవారం కాగజ్నగర్ పట్టణంలోని ఆర్ఎస్పీ నివాసంలో వారికి పార్టీ కండువాలు కప్పి అసహ్వానించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం అవడం, 15 నెలల కాలం అంతా అబద్దపు హామీలతో కాలం గడిపేసిందని, పథకాలు, హామీలు, అన్ని ఉత్త మాటలని విమర్శించారు.

# ప్రజల్ని ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదు

కూకట్పల్లి, ఏ ఏప్రిల్16వ్రుదయం ప్రతినిధి):కూకట్పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ను కలవడానికి నియోజకవర్గానికి చెందిన మహిళలు బుధవారం వచ్చి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో మంచినీరు అందక చాలా ఇబ్బంది పడుతున్నామని అన్నారు. గత పదేళ్ల కాలంలో మంచినీటికి ఎప్పుడు ఇబ్బంది పడిన దాఖలాలు లేవని వారు తెలిపారు.

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలి...

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**
**సీరియల్ నెంబర్ ప్రకారం రైతుల దగ్గర నుంచి నాణ్యమైన పంట కొనుగోలు...**
**ధాన్యం తరలింపు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే జరగాలి...**
**ఎప్పటికప్పుడు ధాన్యం తరలింపు జరిగేలా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలి...**
**జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలోని ఆత్మ నగర్ ఆత్మకూరు వరి ధాన్యం సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**



జగిత్యాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు బుధవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మెట్పల్లి పట్టణంలోని ఆత్మ నగర్ మహిళా సమాఖ్య ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మెట్ల చిట్టాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని ఎలక్ట్రికల్ తూకం ఎప్పటికప్పుడు చూడాలి కలెక్టర్ తెలిపారు ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ వడగళ్ల పడుతాయి కాబట్టి తాటి పత్తర్లు అందుబాటులో తాగునీరు ఉండేలా చూడాలని ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు ధాన్యం తరలింపు అంశంలో రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలను కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలన్నారు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ డాటా ఎంట్రీ చేయాలని కలెక్టర్ తెలిపారు ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు గ్రేడే ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయల సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందన్నారు కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చిన సీరియల్ నెంబర్ ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేపట్టాలన్నారు జిల్లా కలెక్టర్ వెంట మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ డిఆర్డిఓ పిడి రఘువరన్ జిల్లా కో కోపరేటివ్ డిసిఓ మనోజ్ కుమార్ ఎంపీడీవో ఎమ్మార్వో లు సివిల్ సప్లై అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గేమ్ ఆన్ ప్లే జోన్ని ప్రారంభించిన పిఎసి చైర్మన్ అరికపూడి గాంధీ మరియు ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ





హైదరాబాద్,ఏప్రిల్16వ్రుదయం పతినిధి): మారుతున్న కాలానుగుణంగా పిల్లల మనోభావాలకు తగ్గట్టుగా వారికి వినోదాన్నీ అందించాలని పిఎసి చైర్మన్ అరికపూడి గాంధీ అన్నారు. బుధవారం షేర్ లింగంపల్లి నియోజకవర్గంలోనీ మదీనాగూడ లోని ఇన్ఫినిటీ మాల్ లో ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ ఏరియాను ప్రభ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా పిల్లలకి అందుబాటులో వివిధ కంప్యూటర్ గేమింగ్ విధానం రావడం ఎంతో సంతోషించదగిన విషయమని ఆయన అన్నారు. ఇదే సందర్భంలో అరికెపూడి గాంధీ మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లలు విద్యతోపాటు వివిధ క్రీడలలో మరియు మానసికోల్లాసానికి తోడ్పడే ప్లేజ్ నవస రంఎంతైనా ఉందని ఆయన అన్నారు. వేసవి సెలవులలో మరియు ఆటవిడుపుల లో మన చందానగర్ లో గేమాన్ ప్లే జోన్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అభిలాష్ శ్రావ్య మాట్లాడుతూ అందరికి అందుబాటులో పిల్లల మనోవికాసానికి పనికి వచ్చే అన్ని రకాల గేమింగ్ వస్తువులు మా దగ్గర ఉన్నాయని వారు తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఆట లో పిల్లల్ని ప్రోత్సహించడానికి వివిధ పద్ధతులలో ప్రోత్సాహకాలు కూడా అందించడం జరుగుతుందని వారు తెలిపారు. చిన్న పెద్ద వయసుతో సంబంధం లేకుండా అందరూ సందడిగా గేమ్స్ ఆడుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని వారు తెలిపారు. వర్చువల్ గేమ్స్ బౌలింగ్ సాఫ్ట్ ప్లే, క్రికెట్ ,హ్యూమన్ క్లబ్, కార్నివాల్ గేమ్స్, డ్యాషింగ్ కార్స్ గేమ్స్ ,అందరూ బాట్ లోకి తీసుకొచ్చామని వారు తెలిపారు. ఇవి కాకుండా పుట్టినరోజు వేడుకలకు కావలసిన అన్ని ఏర్పాట్లు ఉంటాయని వారు తెలియజేశారు. కార్యక్రమంలో గేమ్ ఆన్ నిర్వాహకులు, డైరెక్టర్ బాజీ, నటులు సామ్రాట్ ,రోల్ రైడా, గాయత్రి భార్గవి ,జనార్ధన్ మహర్షి, మరియు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గావ్ చలో బస్తీ చలో...

**స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి...**
**భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చెన్నమనేని వికాస్ రావు**



కోరుట్ల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు బిజెపి సత్తా చాటాలని వేములవాడ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు చెన్నమనేని వికాస్ రావు అన్నారు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నాయకులు కార్యకర్తలతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గావ్ చలో బస్తి ఛలో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి కార్యకర్త ముందుండాలన్నారు అలాగే పలు విషయాలపై చర్చించారు అనంతరం గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ను సందర్శించారు విద్యార్థులతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి బిజెపి సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు కంటే సత్యనారాయణ దశరథరెడ్డి బండ అంజయ్య పాలెపు నరేష్ ధర్మపురి జలంధర్ రాజ మల్లయ్య గట్ల అశోక్ మ్యాకల రాజేష్ ప్రణయ్ సాయి రెడ్డి పిడుగు ఆనంద్ రెడ్డి యాటకర్ల అశోక్ నరేందర్ దేవరాజం నాయకులు కథలాపూర్ మహేష్ ప్రతాప్ చిలుముల శ్రీను బైకని రాజు సునీల్ జీవన్ నరేడ్ల రవి ప్రమోద్ కిషోర్ వీరేందర్ శ్రీకర్ గణేష్ ప్రణయ్ శ్రీకాంత్ రాజేష్ శివ శ్రీహరి వెంకటేష్ గణేష్ నితిన్ కమలాకర్ గంగాధర్ గాండ్లోజు స్వామి ప్రసాద్ విష్ణు వినోద్ రాజేందర్ దయ్యా ప్రశాంత్ సత్యం సురేష్ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్

# వ్యాగన్ ఆర్ నయా ఎడిషన్..

## ప్రత్యేకతలు తెలిస్తే షాక్



భారతదేశంలోని ప్రజలకు సొంత కారు అనేది ఓ ఎమోషన్. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు కారు కొనుగోలు చేయాలని ఆశపడుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీ మారుతీ సుజుకీ బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లను రిలీజ్ చేస్తూ ఉంటుంది. ముఖ్యంగా మారుతీ సుజుకీ అంటే మధ్యతరగతి ప్రజలకు ప్రత్యేక అభిమానం. అయితే ఇటీవల బడ్జెట్ ఫ్రెండ్లీ కారు అయిన మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్‌ను ఆ కంపెనీ అప్‌డేట్ చేసింది. మారుతి సుజుకి వ్యాగన్ఆర్ చాలా కాలంగా భారతీయ కార్ల కొనుగోలుదారులను ఆకర్షిస్తుంది. ముఖ్యంగా కొత్త అప్‌డేట్స్, స్థిరమైన అమ్మకాల పనితీరుతో ఈ కారు ఇతర బడ్జెట్ కార్లకు గట్టి పోటీనిస్తుంది. తాజా అప్‌డేట్‌లో మారుతి సుజుకి వ్యాగన్ఆర్ కారులో ఆరు ఎయిర్‌బ్యాగ్స్‌ను సెట్ చేసి ప్రయాణికుల భద్రతకు కీలక చర్యలు తీసుకున్నారు. హార్టెక్ట్ ప్లాట్ ఫామ్, హై టెన్సైల్ స్టీల్ నిర్మాణంతో వచ్చే వ్యాగన్ఆర్ ఇప్పుడు క్రాష్ జరిగినప్పుడు మెరుగైన రక్షణను అందించేలా రూపొందించారు. వరుసగా నాలుగు ఆర్థిక సంవత్సరాలుగా అంటే 2022, 2023, 2024, 2025 సంవత్సరాల్లో వ్యాగన్ఆర్ భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన కారుగా నిలిచింది. తాజా ఆర్థిక సంవత్సరంలోనే 1,98,451 యూనిట్లు అమ్ముడయ్యాయి. ఇప్పటి వరకు 3.37 మిలియన్లకు పైగా యూనిట్లు అమ్ముడయ్యాయి. వ్యాగన్ఆర్ భారతీయ వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. వ్యాగన్ ఆర్ కారు ఇది 65 బీహెచ్‌పీ, 89 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేసే 1.0 లీటర్ పెట్రోల్ ఇంజిన్, 88 బీహెచ్‌పీ, 113 ఎన్ఎం అందించే 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్, 56 బీహెచ్‌పీ, 82 ఎన్ఎం ఉత్పత్తి చేసే సీఎన్‌జీ వేరియంట్‌లో అందుబాటులో ఉంది. పెట్రోల్ ఇంజిన్లను 5 స్పీడ్ మాన్యువల్ లేదా 5 స్పీడ్ ఏఎంటీ జత చేయవచ్చు. అయితే సీఎన్‌జీ వేరియంట్‌ను మాన్యువల్ గేర్బాక్స్ మాత్రమే అందిస్తారు. సీఎన్‌జీ పవర్ ట్రెయిన్ కొనుగోలుదారుల్లో అత్యంత ప్రజాదరణ పొందింది. వ్యాగన్ఆర్ రోజువారీ సౌలభ్యం, సౌకర్యాన్ని పెంచే లక్షణాలతో నిండి ఉంది. ఇది సౌకర్యవంతమైన నిల్వ కోసం 60:40 స్ప్లిట్ సీట్లు, స్టైలిష్ క్యాబిన్ అనుభూతి కోసం డ్యూయల్-టోన్ ఇంటీరియర్స్, డ్రైవింగ్ సౌలభ్యం కోసం టిల్ట్ స్టీరింగ్, డ్రైవర్‌కు సమాచారం అందించడానికి మల్టీ-ఇన్ఫర్మేషన్ డిస్ప్లేను అందిస్తుంది. ఇతర ఉపయోగకరమైన చేర్పుల్లో వెనుక పార్సిల్ ట్రే, హీటర్తో ఎయిర్ కండిషనింగ్, ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లేకు మద్దతు ఇచ్చే 17.78 సెం.మీ టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ ఉన్నాయి. 25 సంవత్సరాల క్రితం ప్రవేశ పెట్టిన వ్యాగన్ఆర్, టాటా ఇండికా, దేవూ మాటిజ్, హ్యుందాయ్ శాంట్రో వంటి చాలా కార్ల ఉత్పత్తిని నిలిపేశారు.

# ఇకపై కదిలే రైళ్లలోనూ ఏటీఎం సేవలు..!



ఇండియన్ రైల్వే సరికొత్త ప్రయోగం చేపట్టింది. ఇకపై కదిలే రైళ్లల్లో కూడా ఎటిఎం సర్వీసును సెంట్రల్ రైల్వే ప్రయాణీకులకు అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటికే పంచవటి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయోగాత్మకంగా ఎటిఎం సర్వీసును ఏర్పాటు చేశారు. ట్రయల్ రన్‌ను అధికారులు పరిశీలించారు. ఈ ప్రయోగం విజయవంతమైతే దేశ వ్యాప్తంగా అన్ని రైళ్లలో ఎటిఎం సర్వీసులు రానున్నాయి. రైల్వే అధికారులు మాట్లాడుతూ %ొ% మొదటిసారిగా ముంబయిమన్మాడ్ పంచవటి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయోగాత్మకంగా ఏటీఎంను ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజూ నడిచే ఈ ఎక్స్‌ప్రెస్‌లో ఓ ప్రైవేట్ బ్యాంకుకు చెందిన ఎటీఎంను ఏసీ ఛైర్‌కార్ కోచ్‌లో ఏర్పాటు చేశామన్నారు. త్వరలో పూర్తిస్థాయిలో ఈ సదుపాయాన్ని ప్రయాణ ికులందరికీ అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. పంచవటి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయోగాత్మకంగా దీన్ని ఏర్పాటు చేశామని, సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ స్వప్నిల్ నీలా తెలిపారు. కోచ్‌లో గతంలో తాత్కాలిక ప్యాంట్రీగా వినియోగించిన స్థలంలోనే ఏటీఎం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే రైలు ముందుకు వెళేటప్పుడు భద్రతా పరంగా ఇబ్బందులు లేకుండా షట్టర్ డోర్ అమర్చారనీ, దీనికి సంబంధించిన కోచ్‌లో కూడా అవసరమైన మార్పులు మన్మాడ్ వర్క్‌షాప్‌లో చేశామని స్పష్టం చేశారు. అయితే ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినల్ నుంచి మన్మాడ్ జంక్షన్ వరకు ప్రతిరోజూ పంచవటి ఎక్స్‌ప్రెస్ వెళుతుంది. దాదాపు 4 గంటల 30 నిముషాల్లో గమ్యస్థానానికి చేరుకునే ఈ రైలు ఆ మార్గంలో కీలకంగా ఉంది. అందుకే ముందుగా ఈ రైల్లో ప్రయోగాత్మకంగా ఏటీఎం సేవలను అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. త్వరలోనే మిగతా మార్గాల్లో కూడా రైళ్లలో ఏటీఎం సేవలు అందించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఎగిసిన వాణిజ్య లోటు

## మార్చిలో 21.5 బిలియన్లకు చేరిక



ప్రపంచ మార్కెట్‌లో భారత ఎగుమతులు డీలా పడటంతో మరోవైపు దిగుమతులు పెరగడంతో దేశ వాణిజ్య లోటు రికార్డ్ స్థాయిలో పెరుగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వాణిజ్యలోటు 14.05 బిలియన్ డాలర్లతో మూడు ఏళ్ల కనిష్ట స్థాయి వద్ద నమోదు కాగా.. తిరిగి మార్చిలో ఏకంగా 21.54 బిలియన్లకు ఎగిసింది. ఒక్కసారిగా దిగుమతులు పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. గడిచిన మార్చిలో భారత సరుకుల దిగుమతులు 11.3 శాతం పెరిగి 64.51 బిలియన్ డాలర్లకు పెరిగాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇవి ఫిబ్రవరిలో 50.96 బిలియన్లుగా నమోదయ్యాయి. 2025 మార్చిలో సరుకుల ఎగుమతులు మాత్రం 0.7 శాతం పెరిగి 41.97 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25లో స్థూల భారత ఎగుమతులు స్వల్పంగా 0.08 శాతం పెరిగి 437.42 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. మరోవైపు దిగుమతులు 6.62 శాతం పెరిగి రూ.720.24 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. "గతేడాది సరుకుల ఎగుమతుల్లో పెరుగుదలను సాధించాము. ముఖ్యంగా పెట్రోలియంయేతర ఎగుమతులు ఎక్కువగా చోటు చేసుకున్నాయి. ఈ రంగం ఏకంగా 6 శాతం వృద్ధిని కనబర్చింది.'' అని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. 2024-25లో బంగారం దిగుమతులు 58.01 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఇంతక్రితం ఏడాది 45.54 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.




# కాగ్నిజెంట్‌తో సిటిజన్స్

## ఫైనాన్సియల్ భాగస్వామ్యం

అమెరికా కేంద్రంగా పని చేస్తోన్న ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ సిటిజన్స్ ఫైనాన్సియల్ గ్రూప్ తమ ఆవిష్కరణల వేగవంగానికి కాగ్నిజెంట్‌లో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఆ సంస్థ ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ వ్యూహాన్ని అమలు చేయడానికి వీలుగా హైదరాబాద్‌లో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ఏర్పాటు చేసినట్టు ప్రకటించింది. మంగళవారం దీనిని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంచనంగా ప్రారంబించారు. ఇది భారత్‌లోనే తన మొట్టమొదటి జీసీసీ అని సిటిజన్స్ ఫైనాన్సియల్ వెల్లడించింది. దీని ద్వారా 1,000 కంటే ఎక్కువ ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కాగ్నిజెంట్ కొత్త జీసీసీ సెంటర్ ద్వారా ఎంటర్‌ప్రైజ్ టెక్ సామర్థ్యాలు, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ ప్లాట్‌ఫామ్‌లు, డేటా అనలైజ్, ఉత్పత్తి ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. నిజానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా పనిచేస్తుందన్నారు. సిటిజన్స్ బ్యాంక్, కాగ్నిజెంట్ చేతులు కలపడంతో, భారతదేశ జీడీపీకి 1 ట్రిలియన్ డాలర్లు అందించే మొదటి రాష్ట్రంగా అవతరించే లక్ష్యానికి తెలంగాణ దగ్గరగా ఉందని మంత్రి అన్నారు.

# పసిడి ప్రియులకు అలర్ట్..

## తగ్గిన బంగారం..



బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. అంతర్జాతీయంగా ఆర్థిక ఉద్రిక్తతలతో పసిడి ధర చుక్కలనంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు రోజు రోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో పసిడి ధర రికార్డు స్థాయికి చేరింది. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో పసిడి ధర 96వేల మార్క్‌కు చేరుకుంది. వాస్తవానికి మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంతకాలం నుంచి పెరుగుతున్న ధరలతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. కాగా.. తాజాగా బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. 16 ఏప్రిల్ 2025 బుధవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.87,190, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.95,170 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,700 లుగా ఉంది. కాగా.. బంగారం పది గ్రాములపై రూ.10 మేర, వెండి కిలోపై రూ.100 మేర ధరలు తగ్గాయి. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,190, 24 క్యారెట్ల ధర రూ.95,170 గా ఉంది.విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,190, 24 క్యారెట్ల ధర రూ.95,170గా ఉంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,340, 24 క్యారెట్ల ధర రూ.95,320 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,190, 24 క్యారెట్ల ధర రూ.95,170 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,190, 24 క్యారెట్ల రేటు రూ.95,170 గా ఉంది.బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,190, 24 క్యారెట్ల ధర రూ.95,170 గా ఉంది.

# 67 నెలల కనిష్ట స్థాయికి ద్రవ్యోల్బణం

ఓ వైపు ప్రపంచ ఆర్థికవ్యవస్థలో కీలక మార్పులు వస్తున్న వేళ.. భారతదేశంలో ద్రవ్యోల్బణం రేటు రికార్డ్ స్థాయిలో 67 నెలల కనిష్ట స్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో మార్చి 2025లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.34%గా నమోదైంది. ఇది అనేక మంది సాధారణ ప్రజలకు ఉపశమనం కలిగించే విషయమని చెప్పవచ్చు. ఇదే సమయంలో ఆహార పదార్థాల ధరలు కూడా తగ్గడం కూడా దేశంలో ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గడానికి ప్రభావితం అయినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని సమీక్షించుకుంటూ తదుపరి వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. 2025 మార్చి నెలలో భారతదేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.34%కి పడిపోయింది. ఇది గత 67 నెలలలోనే కనిష్ట స్థాయికి చేరింది. ఫిబ్రవరిలో 3.61%గా ఉన్న ద్రవ్యోల్బణం, మార్చిలో 3.34%కి చేరుకుంది. ఇది R.B.I లక్ష్యంగా ఉండే 4% ద్రవ్యోల్బణం రేటు కంటే 0.66% మేర తక్కువగా ఉండటం విశేషం. దీంతో రాబోయే నెలల్లో భారతీయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ద్రవ్యోల్బణం తగ్గడం వల్ల ప్రజలకు రాబోయే సమయాలలో మరింత ఆర్థిక ఉపశమనం కలుగుతుంది. ప్రత్యేకంగా ఆహార పదార్థాల ధరలు కూడా ఈ సమయంలో తగ్గుతున్నాయి. ఫిబ్రవరి 2025లో ఆహార ద్రవ్యోల్బణం 3.75% గా ఉండగా, మార్చిలో 2.69%కి పడిపోయింది. ఇది ప్రజలకు అనుకూలంగా మారుతూ, వారి ఖర్చులపై పెద్దమొత్తం ప్రభావం చూపిస్తుంది. ఆహార ధరలు తగ్గినట్లయితే, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.

# జాతీయం – అంతర్జాతీయం



## వక్ఫ్ బిల్లు పిటిషన్లపై నేడు సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ : ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదించేసుకుంది. ఈ నేపథ్యంలో ఈ బిల్లుపై పలు రాజకీయ పార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలు చేశాయి. దీంతో ఈ బిల్లుకు సంబంధించిన పిటిషన్లను నేడు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజరుకుమార్, కె.వి విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించనుంది. కాగా, ఎఐఎంఐఎం, ఆప్, టిఎంసి, డిఎంకె, టివికె, వైఎస్సార్‌సిపి, సిపిఐ, ఆర్‌జెడిలతోపాటు ఇతర కొన్ని రాజకీయ పార్టీలు వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలు చేశాయి. ఏప్రిల్ 7వ తేదీన ఈ పిటిషన్లను విచారణ జాబితాలో చేర్చాలని ప్రముఖ సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ పేర్కొన్నారు. మరోవైపు వక్ఫ్ సవరణ చట్టాన్ని కొట్టేసినా, లేదా మార్చినా పరిపాలన, చట్టపరమైన పరిణామాలను ఎత్తిచూపుతూ.. బిజెపి పాలిత ఆరు రాష్ట్రాలు హర్యానా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, అస్సాంలు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశాయి.

## యోగి సర్కార్ పై అఖిలేష్ యాదవ్ ఆగ్రహం

ఉత్తరప్రదేశ్ లోని యోగి ఆధిత్యనాథ్ ప్రభుత్వంపై సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ విమర్శలు గుప్పించారు. ఎటావాలోని చంబల్ లోయలలో పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్, పర్యావరణ విధ్వంసం జరిగిందని ఆరోపించారు. యుపి ప్రభుత్వం నేతృత్వంలోని అధికారులు అక్కడున్న పెద్ద పెద్ద కొండలు అదృశ్యం కానున్నాయని ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. యోగి అధిత్యనాథ్ ప్రభుత్వం దిగువ, ఉన్నత స్థాయి అధికారులతో కలిసి చారిత్రాత్మక సుమేర్ సింగ్ కోట సమీపంలోని చిన్న, పెద్ద కొండలను బస్తీ, గోరఖ్‌పూర్ వంటి ప్రాంతాలుగా మార్చేస్తారా అని యాదవ్ ప్రశ్నించారు. ఒకప్పుడు కొండలు ఉన్న చోట పాక్షికంగా చదును చేయబడిన ప్రకృతి దృశ్యాన్ని చూపించే వీడియో క్లిప్‌ను ఆయన ఎక్స్ లో పోస్టు చేశారు. కొత్త అధికారులు వస్తారు, వెళ్తారని, కానీ అవినీతి గొడ్డలితో నరికివేసి, కుట్ర ద్వారా ధ్వంసం చేసిన చంబల్ కొండలు తిరిగి ఎలా తెస్తారని ఘాటు విమర్శలు చేశారు. పర్యావరణ్ కహే ఆజ్ కా, నహి చాహియే బిజెపి (నేటి వాతావరణం పేరుతో, మనకు బిజెపి అవసరం లేదు) అని అఖిలేష్ యాదవ్ ఎక్స్ లో పేర్కొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ ఇద్దరు మావోయిస్టులు మృతి

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించారని పోలీసులు బుధవారం తెలిపారు. ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఒక ఎకే-47 రైఫిల్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలు సంఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు. ఆ ప్రాంతంలో శోధన ఆపరేషన్ కొనసాగుతుందని బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ చెప్పారు. కొండగావ్, నారాయణ్‌పూర్ జిల్లాల సరిహద్దులోని కిలాం-బార్గుమ్ గ్రామాల అటవీప్రాంతంలో మంగళవారం రాత్రి భద్రతా సిబ్బంది సంయుక్తంగా నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్‌కు బయలుదేరినప్పుడు ఈ కాల్పులు జరిగాయనిఆయన తెలిపారు. కొండగావ్‌కు చెందిన జిల్లా రిజర్వ్ గార్డ్, రాష్ట్ర పోలీసులలోని రెండు విభాగాలైన బస్తర్ ఫైటర్స్‌కు చెందిన సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు.




## బోయింగ్ విమానాల డెలివరీ తీసుకోవద్దు

బీజింగ్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చైనా తనదైన శైలిలో ఝలక్ ఇస్తోంది. టారిఫ్‌ల పెంపుతో ఇప్పటికే ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదరగా.. తాజాగా యుఎస్‌కు చెందిన అతిపెద్ద విమానాల తయారీ సంస్థ బోయింగ్ నుంచి ఎటువంటి డెలివరీలను స్వీకరించవద్దని ఆదేశించింది. అదే విధంగా విమాన యాన రంగంలో ఉపయోగించే ఎలాంటి విడి భాగాలను అమెరికా నుంచి కొనుగోలు చేయవద్దని తెలిపింది. ఇందుకు ప్రత్యామ్నాయ మార్గాలను కల్పించనున్నట్లు విమాన సంస్థలకు హామీ ఇచ్చింది. ట్రంప్ ఇటీవల చైనాపై 145 శాతం సుంకాలు వేయగా.. అదే ప్రతీకారంతో చైనా కూడా 125 శాతం సుంకాలు వేసి అమెరికాకు పెను సవాల్‌ను విసిరింది. గత వారం చైనా మినహా అన్ని దేశాలపై పెంచిన సుం కాల అమలును ట్రంప్ తాత్కాలికంగా నిలిపేశారు. ఈ అంశంలోనూ చైనా ఆగ్రహంగా ఉంది. తాజాగా అమెరికా నుంచి చైనా తీసుకునే బోయింగ్ విమానాల డెలివరీలను నిలిపివేయాలని ఆ దేశ విమానయాన తయారీ సంస్థలను ఆదేశించింది. చైనా- అమెరికా వాణిజ్య యుద్ధం దెబ్బకు బోయింగ్ పరిస్థితి దారుణంగా మారిందని రిపోర్టులు వస్తోన్నాయి. ఇప్పటికే ఆ సంస్థ గత కొన్నేళ్లుగా నష్టాల్లో కొనసాగుతోంది. బోయింగ్‌కు చైనా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. వచ్చే 20 ఏళ్లలో ఈ రంగంలో చైనా వాటా 20 శాతంగా ఉండొచ్చని అంచనా.

2018లో బోయింగ్ మొత్తం ఆర్డర్లలో చైనా 25 శాతం వాటాను కలిగి ఉన్నాయి. చైనా తాజా నిర్ణయంతో బోయింగ్ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇటీవల అరుదైన ఖనిజాలు, మాగెట్‌ల ఎగుమతులను చైనా నిలిపివేయడంతో అమెరికా నానా అవస్థలు పడుతోంది.

## ఆఫ్ఘనిస్తాన్, ఫిలిప్పీన్స్ లలో భూకంపం

ఆఫ్ఘనిస్తాన్: ఆఫ్ఘనిస్తాన్‌లోని హిందూకుష్ ప్రాంతంలో బుధవారం 5.6 తీవ్రతతో భూకంపం సంభవించిందని యూరోపియన్-మెడిటరేనియన్ భూకంప కేంద్రం(ఈఎంఎస్సీ) తెలిపింది. దాదాపు 1,08,000 జనాభా కలిగిన బాగ్లాన్ నగరానికి తూర్పున 164 కి.మీ దూరంలో, 121 కి.మీ లోతులో భూకంప కేంద్రం ఉందని ఈఎంఎస్సీ తెలిపింది. మొదట 6.4 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు ఈఎంఎస్సీ నివేదించింది. మరోవైపు దక్షిణ ఫిలిప్పీన్స్‌లో కూడా 5.6 తీవ్రతతో మరో భూకంపం సంభవించిందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యుఎస్జీఎస్) తెలిపింది. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు ఇప్పటివరకు సమాచారం లేదని పేర్కొంది. మిండానావో ద్వీపం తీరంలో భూకంపం 30 కిలోమీటర్ల లోతులో ఉందని యుఎస్జీఎస్ తెలిపింది. ఫిలిప్పీన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్నిపర్వత శాస్త్రం, భూకంప శాస్త్రం మైతుమ్ పట్టణానికి నైరుతి దిశలో 43 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించింది. భూకంపం వల్ల గణనీయమైన నష్టం జరగలేదని స్థానిక అధికారులు ఎఎఫ్పీకి తెలిపారు. భారత్ లోని ఢిల్లీలో కూడా భూప్రకంపనలు సంభవించాయని తెలుస్తోంది.

## జమ్మూ కాశ్మీర్‌కు అతి త్వరలో రాష్ట్ర హోదా పునరుద్ధరణ

శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరణ అతి త్వరలో జరుగుతుందని తాను ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మంగళవారం తెలియజేశారు. పుల్వామా జిల్లాలో ఒక వంతెనను ప్రారంభించిన అనంతరం ఒమర్ అబ్దుల్లా విలేకరులతో మాట్లాడారు. 'తగిన సమయం ఆసన్నమైందని భావిస్తున్నాం, అసెంబ్లీ ఎన్నికల దరిమిలా ఆరు మాసాలు గడిచాయి. (కేంద్ర హోమ్ శాఖ మంత్రి) అమిత్ షా ఇక్కడికి వచ్చారు, ఆయనతో నేను విడిగా భేటీ అయ్యాను, సంతృప్తికరంగా సాగింది%ుడ% జెకెకు త్వరలో రాష్ట్ర హోదా లభిస్తుందని ఇప్పటికీ ఆశిస్తున్నాను' అని ఒమర్ చెప్పారు. వక్ఫ్ సవరణ చట్టంపై చర్చను అధికార పార్టీ అడ్డుకుందన్న ప్రతిపక్షాల ఆరోపణపై సిఎం స్పందిస్తూ, బిల్లును పార్లమెంట్ ఆమోదించినందున వాయిదా తీర్మానాన్ని అనుమతించజాలమని స్పష్టం చేశారు. 'చివరి రోజు స్పీకర్ సర్వ స్పష్టం చేశారు. సభ్యులు వాయిదా తీర్మానాన్నిన తీసుకురావడం బహుశా పొరపాటు అయి ఉంటుంది. జెకె ప్రభుత్వ పనులపై చర్చకు మాత్రమే వాయిదా తీర్మానాన్ని తీసుకురావాలి, ప్రభుత్వం స్పందించవలసి ఉ



ంటుంది. వక్ఫ్ బిల్లును మేము తీసుకురానందున ఆ వాయిదా తీర్మానాన్ని ఆమోదించి ఉంటే మేము ఎలా స్పందించి ఉండేవారం చెప్పండి. దానిని కేంద్రం పార్లమెంట్‌లో ఆమోదించింది' అని ఒమర్ పేర్కొన్నారు. అసెంబ్లీలో వేరే నిబంధనల కింద ఒక తీర్మానాన్ని అనుమతించి ఉండవచ్చు. అయితే, అది ఇప్పటికే ఆమోదముద్ర పొందింది. నేషనల్ కాన్ఫరెన్స్ సహా అనేక పార్టీలు సుప్రీం కోర్టును ఆశ్రయించి, కోర్టుకు తమ అభిప్రాయాలు నివేదించాయి. ఇప్పుడు ఎస్‌సి ఏమి చెబుతుందో చూస్తాం' అని ఆయన తెలిపారు. వంతెన ప్రారంభంపై ఒమర్ వ్యాఖ్యానిస్తూ, 2014 వరదలకు కొట్టుకుపోయిన 11 ఏళ్ల తరువాత దక్షిణ కాశ్మీర్‌లో చరార్ ఎ షరీఫ్‌ను అనుసంధానించే వంతెనను తిరిగి నిర్మించవలసిరావడం దురదృష్టకరమని అన్నారు.


## హార్వర్డ్ యూనివర్శిటీకి నిధుల నిలిపివేత

బోస్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ డిమాండ్లను ధిక్కరించినందుకు హార్వర్డ్ యూనివర్శిటీకి దాదాపు 230 కోట్ల డాలర్ల ఫెడరల్ నిధులను నిలిపివేసినట్లు అమెరికా విద్యా శాఖ ప్రకటించింది. భిన్నత్వం, సమానత్వం, అందరినీ కలుపుకుని పోవడం వంటి కార్యక్రమాలను ఆపివేయాలని అమెరికా డిమాండ్ చేసింది. అయితే ఆ డిమాండ్లను అంగీకరించని యూనివర్శిటీ యాజమాన్యం వీటిపై పోరాడాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చింది. యూదు వ్యతిరేక వాదంతో ట్రంప్ ప్రభుత్వం చేసే డిమాండ్లను అంగీకరించేది లేదని స్పష్టం చేసింది. దీనివల్ల దాదాపు 900కోట్ల డాలర్ల మేరకు వర్శిటీ నిధులు ముప్పులో పడ్డాయి. యూనివర్శిటీలో యూదు వ్యతిరేక నిరసనలను కట్టడి చేయాలని,




అలాగే మెరిట్ ప్రాతిపదికన ఇచ్చే ప్రవేశాలను ఆపివేయాలని, నియామక విధానాలను కూడా సవరించుకోవాలని ఇలా పలు డిమాండ్లు చేసింది. భిన్నత్వం లేదా వైవిధ్యతపై తమ అభిప్రాయాలు పంచుకోవాలని కోరింది. పాలస్తీనా అనుకూల ఆందోళనకారులను ధరిస్తున్న ఫేస్‌మాస్క్‌లను నిషేధించాలని, నిరసనల సమయంలో యూనివర్శిటీ భవనాలను ఆక్రమించిన విద్యార్థులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. అయితే వైట్‌హౌస్ చేస్తున్న డిమాండ్లు యూనివర్శిటీకి హక్కులకు సంబంధించిన మొదటి సవరణను ఉల్లంఘిస్తున్నాయని హార్వర్డ్ అధ్యక్షుడు అలాన్ గార్బర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఒక లేఖ విడుదల చేశారు. టైటిల్ 4 కింద ప్రభుత్వానికి గల చట్టబద్ధమైన పరిమితులను అతిక్రమిస్తున్నాయని పేర్కొన్నారు. మతం, రంగు, లేదా జాతిని బట్టి విద్యార్థుల పట్ల వివక్ష ప్రదర్శించరాదని టైటిల్ 4 పేర్కొంటోంది

## రాబర్ట్ వాద్రాను ప్రశ్నించిన ఇడి



న్యూఢిల్లీ : హర్యానా భూములకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో వాణిజ్యవేత్త, లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బావగారు రాబర్ట్ వాద్రాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మంగళవారం ప్రశ్నించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. తనను ఇడి సమన్ చేయడాన్ని 'రాజకీయ కక్షపూరితం'గా వాద్రా ఆక్షేపిస్తూ, ఇంతకుముందు ఇడి ప్రశ్నించినప్పుడు తాను గంటల తరబడి సంస్థ ముందు కూర్చున్నానని, వేలాది పేజీలు పంచుకున్నానని, కానీ ఇప్పటికీ ఆ సంస్థ తనపై కేసులు రేకెత్తిస్తోందని ఆరోపించారు. 56 ఏళ్ల వాద్రా మధ్య ఢిల్లీలో సుజన్ సింగ్ పార్క్ ప్రాంతంలోని తన నివాసం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఎపిజె కలామ్ రోడ్‌లోని ఇడి ప్రధాన కార్యాలయానికి నడుస్తూ వెళ్లారు. ఇడి కార్యాలయానికి వెళుతూ దారిలో విలేకరులతో వాద్రా మాట్లాడుతూ, 'ఇది రాజకీయ కక్ష తప్ప వేరేమీ కాదు. మైనారిటీల కోసం నేను మాట్లాడినప్పుడల్లా వారు నన్ను నిలువరించే ప్రయత్నం చేస్తారు, మమ్మల్ని అణగదొక్కుతారు%ుడ% వారు పార్లమెంట్‌లో రాహుల్ (గాంధీ)ని కూడా నిలువరించే ప్రయత్నం చేశారు. ఇది సంస్థలను దుర్వినియోగం చేయడమే, ఇది రాజకీయ కక్షే' అని ఆరోపించారు. 'గతంలో వలె వారితో నేను సహకరిస్తాను' అని వాద్రా చెప్పారు. వాద్రాను మొదట ఈ కేసులో ఈ నెల 8న సమన్ చేసినట్లు, కానీ ఆయన విచారణకు రాకుండా సరికొత్త తేదీని కోరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. కేరళ వయనాడ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా భర్త అయిన రాబర్ట్ వాద్రాపై దర్యాప్తు హర్యానా శికోహ్‌పూర్‌లోని ఒక భూముల ఒప్పందంతో ముడిపడినది. దర్యాప్తు 2008 ఫిబ్రవరిలో ఒక భూముల ఒప్పందానికి సంబంధించినది. వాద్రా ఆధ్వర్యంలోని స్కైలైట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 7.5 కోట్ల ధరకు ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సంస్థ నుంచి గురుగ్రామ్‌లోని శికోహ్‌పూర్‌లో 3.5 ఎకరాల స్థలం కొనుగోలుకు సంబంధించినది ఆ ఒప్పందం. ఆ భూమి మార్పు కొన్ని గంటల్లోనే జరిగిందనే ఆరోపణ వచ్చింది. హర్యానా పోలీసులు 2018లో ఆ ఒప్పందంపై ఒక కేసు దాఖలు చేశారు. ఇడి మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద ఆయన వ్మాలాన్ని నమోదు చేస్తుందని అధికార వర్గాలు తెలియజేశాయి. వేరే మనీ లాండరింగ్ కేసులో ఇడి వాద్రాను అనేక సార్లు ప్రశ్నించింది.

## సోనియా, రాహుల్ పై ఇడి ఛార్జిషీట్

న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ ఎంపీలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మంగళవారం చార్జీషీటు దాఖలు చేసింది. కాంగ్రెస్ ఓవర్ సీస్ యూనిట్ చీఫ్ శామ్ పి ట్రోడా, సుమన్ దూబే తో సహా మరికొందరు ముఖ్యనేతల పేర్లను కూడా చార్జిషీటులో పేర్కొంది. సోనియా, రాహుల్, ఇతర నాయకులు, యంగ్ ఇండియన్ అనే ప్రైవేటు కంపెనీతో సహా పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని, నేరపూరిత కుట్ర పన్నారని ఫిర్యాదులో ఆరోపించింది. కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 25వ తేదీ చేపట్టనున్నట్లు స్పెషల్ కోర్టుతెలిపింది. ఈడీ చర్య పై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. కేంద్రప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని పార్టీ



సీనియర్ నేత జైరాం రమేశ్ ఆరోపించారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ప్రతిపక్ష నాయకులను బెదిరించడానికి ప్రభుత్వ ఏజెన్సీలను వాడుకుంటున్నారని ఆయన దుయ్యపట్టారు. ఏప్రిల్ 11న ఈడీ ఢిల్లీ, ముంబై లక్నోలోని పలు ఆస్తుల రిజిస్టార్‌లకు నోటీసులు జారీ చేసింది. అసోసియే ట్ జర్నల్స్ లిమిటెడ్‌కు చెందిన ఆస్తులు ఇవి. వీటిని యంగ్ ఇండియన్ లిమిటెడ్ సంస్థ సేకరించింది. ఈ కంపెనీ ముఖ్యంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీల యాజమాన్యంలో ఉంది. అసోసియేట్ జర్నల్స్ లిమిటెడ్ కు చెందిన ఈ ఆస్తుల విలువ 988 కోట్ల రూపాయలు. మనీలాండరింగ్ పాల్పడడం ద్వారా ఈ ఆస్తులు సేకరించినట్లు దర్యాప్తులో తేలిందని ఈడీ పేర్కొంది. కాగా ఒక అడ్జుడికేటింగ్ అథారిటీ ఆస్తుల అటాచ్ మెంట్ ను ధ్రువీకరించిన తర్వాత ఈడీ ఈ చర్యలు ప్రారంభించింది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం తెలుగు విద్యార్థిని పరిస్థితి విషమం

టెక్సాస్: అమెరికా టెక్సాస్‌లోని డెంటన్ నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థినిలు తీవ్రంగా గాయపడగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన గత శనివారం తెల్లవారుజామున జరిగింది. ఎన్.బోనీ బ్రే స్ట్రీట్ డబ్ల్యు. యూనివర్శిటీ డ్రైవ్ సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన దీప్తి వంగవోలు, ఆమె స్నేహితురాలు కలిసి గత శనివారం తెల్లవారుజామున కాలినడకన ఇంటికి చేరుకోబోతుండగా,



వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం వారిద్దరినీ ఢీకొట్టింది. వెంటనే ఆ వాహనం డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. దీప్తి తలకు లోతైన గాయం అయిందని, ఆమెకు శస్త్ర చికిత్స జరుగుతోందని స్థానిక మీడియా తెలిపింది. మరో విద్యార్థిని కూడా తీవ్రంగా గాయపడిందని అయితే ఆమెకు ప్రాణాపాయం లేదని అమెరికా మీడియా నివేదికలు తెలిపాయి. డెంటన్ పోలీసులు ఈ హిట్ అండ్ రన్ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న డ్రైవర్‌ను, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించడానికి ప్రజల సహాయం కోరుతూ అధికారులు ప్రకటన విడుదల చేశారు..

## ఢిల్లీ, ముంబయి రెడ్ జోన్‌లో ఉన్నాయి:

కాలుష్యం విషయంలో ఢిల్లీ, ముంబయి రెడ్ జోన్‌లో ఉన్నాయని, దేశ రాజధానిలో మూడు రోజుల ఉంటే అనారోగ్యం పాలవడం ఖాయమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. పరిస్థితి ఇదేవిధంగా కొనసాగిత దేశ రాజధానిలో నివసించే ప్రజల ఆయుర్దాయం పది సంవత్సరాలు తగ్గుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికైనా శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలని మంత్రిర సూచించారు. రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ఆర్థిక వ్యవస్థకుఇచ్చే ప్రాధాన్యాన్ని పర్యావరణానికి కూడా ఇవ్వాలనే అభిప్రాయాన్ని గడ్కరీ వ్యక్తం చేశారు. కాలుష్యానికి పెట్రోల్, డీజెల్ ప్రధాన కారణమని ఆయన అన్నారు. వాహనాల్లో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరమని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు. భారత్ సుమారు రూ. 22 లక్షల కోట్లు విలువ చేసే శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటున్నదని ఆయన గుర్తు చేశారు. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించవలసిన సమయం ఆసన్నమైందని గడ్కరీ అన్నారు. 5 ట్రిలియిన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు.

## దారుణం.. వెంటిలేటర్‌పై ఉన్న ఎయిర్ హోస్టెస్‌పై లైంగిక దాడి

వెంటిలేటర్‌పై ఉన్న ఎయిర్ హోస్టెస్‌పై లైంగిక దాడి పాల్పడ్డ దారుణ సంఘటన హర్యానాలో చోటుచేసుకుంది. గురుగ్రామ్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి సిబ్బంది.. ఐసియులో వెంటిలేటర్‌లో ఉన్న ఎయిర్ హోస్టెస్ పై లైంగిక దాడికి పాల్పడ్డారని పోలీసులు మంగళవారం తెలిపారు. 46 ఏళ్ల మహిళ తాను బస చేసిన హోటల్‌లోని స్విమ్మింగ్ పూల్ లో ఈత కొట్టిన తర్వాత అస్వస్థతకు గురవడంతో ఏప్రిల్ 5న బాధితురాలు గురుగ్రామ్ ఆసుపత్రిలో చేరిందని అధికారులు తెలిపారు. నిందితుడిని గుర్తించడానికి ఆసుపత్రిలోని సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం డిశ్చార్జ్ అయిన బాధితురాలు తన భర్తకు జరిగిన విషయం చెప్పి పోలీసులకు ఫిర్యాదు చేసిది. "ఏప్రిల్ 6న, నేను వెంటిలేటర్‌లో ఉన్నప్పుడు కొంతమంది ఆసుపత్రి సిబ్బంది నాపై లైంగిక దాడి చేశారు" అని ఆమె ఫిర్యాదులో వెల్లడించింది. ఎయిర్ హోస్టెస్ ఫిర్యాదు ఆధారంగా.. సోమవారం ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీనిపై గురుగ్రామ్ పోలీసు అధికారి మాట్లాడుతూ.. "బాధితురాలి వాంగ్మూలాన్ని కోర్టులో మేజిస్ట్రేట్ ముందు నమోదు చేశాము.

# చక్కని ఆరోగ్యం

## బొప్పాయిని పరగడుపున ఒక్కసారి తిని చూడండి..!



బొప్పాయి పండు మన ఆరోగ్యానికి చాలా లాభాలు అందించే ఒక అద్భుతమైన పండు. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం, చర్మ ఆరోగ్యం పెంచడం, బరువు తగ్గించడం, గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం వంటి అనేక ప్రయోజనాలను కలిగి ఉంటుంది. ప్రతి రోజు ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. బొప్పాయి పండు అన్ని సీజన్లలో దొరుకుతుంది. దీని రుచి అద్భుతంగా ఉండటమే కాకుండా.. ఆరోగ్య ప్రయోజనాలు కూడా చాలా ఉంటాయి. బొప్పాయి తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అందరికీ తెలిసిందే. కానీ ముఖ్యంగా ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం అనేది ఎంతో ప్రయోజనకరం. ఇందులో ఉన్న పోషకాలు శరీరాన్ని శక్తివంతం చేయడంలో జీర్ణక్రియను మెరుగుపరచడంలో ఇంకా ఇతర అనేక సమస్యలను తొలగించడంలో సహాయపడతాయి. బొప్పాయిలో పాపైన్ అనే ఎంజైమ్ ఉండడం వల్ల అది జీర్ణక్రియను సజావుగా చేయడానికి సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వలన అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తొలగిపోతాయి. దీనిలో ఉన్న ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థను సమర్ధవంతంగా పనిచేయించడంలో బాగా సహాయపడుతుంది. బొప్పాయి తినడం వల్ల శరీరంలోని మలినాలు తొలగిపోతాయి. ఇది కాలేయం పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనిలోని ముఖ్యమైన పోషకాలు లివర్ డిటాక్సిఫికేషన్‌ను ప్రోత్సహిస్తాయి. కాలేయం శుభ్రంగా ఉండటం ద్వారా జీర్ణ వ్యవస్థ కూడా క్రమబద్ధంగా పనిచేస్తుంది. ఈ విధంగా బొప్పాయి తినడం ద్వారా ఆరోగ్యకరమైన జీవక్రియను పెంపొందించవచ్చు. బొప్పాయిలో విటమిన్ S చాలా అధికంగా ఉంటుంది. ఇది చర్మానికి చాలా లాభకరమైనది. ప్రతిరోజు బొప్పాయి తినడం వలన ముఖం ప్రకాశవంతంగా మారుతుంది. యాంటీ ఆక్సిడెంట్లతో కూడిన ఈ పండు చర్మంలోని నలుపును, ముడతలను తగ్గించడంలో, చర్మం పదిలంగా ఉండటంలో సహాయపడుతుంది. దీనిని తినడం వలన చర్మం మరింత కాంతివంతంగా మారుతుంది. బొప్పాయి తినడం వల్ల బరువు తగ్గడం చాలా సులభం. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కానీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ కారణంగా బొప్పాయి తినడం వలన మీకు ఎక్కువసేపు ఆకలి వేయదు. దీనితో బరువు నియంత్రణ సాధించడం చాలా సులభం అవుతుంది. మరొక ముఖ్యమైన అంశం బొప్పాయిలో నీటి శాతం కూడా ఎక్కువగా ఉండడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. బొప్పాయిలో నీటి శాతం, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల మలబద్ధకం సమస్యను తగ్గించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.

మలబద్ధకంతో బాధపడే వారు ఈ పండును నిత్యం తినడం వల్ల శరీరంలోని అవశేషాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. దీనివల్ల జీర్ణక్రియ సజావుగా కొనసాగుతుంది. బొప్పాయిలో ఉండే యాంటీ ఇంఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులు తగ్గించడంలో సహాయపడతాయి. ప్రత్యేకంగా ఆర్థరైటిస్ బాధితులకు ఇది ఎంతో ఉపయోగకరమైనది. బొప్పాయి గుండెకు, కీళ్ల ఆరోగ్యానికి కూడా అనుకూలంగా ఉంటుంది. బొప్పాయిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైనవి. ఇది రక్త ప్రసరణను బాగా మెరుగుపరుస్తుంది. గుండె సంబంధిత సమస్యలు నివారించడంలో, రక్తపోటును నియంత్రించడంలో బొప్పాయి చాలా కీలక పాత్ర పోషిస్తుంది. ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల అనేక ప్రయోజనాలను అందిస్తుంది.

## కొలెస్ట్రాల్ ఉన్న వారు నెయ్యి తినవచ్చా..?



నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. శరీరానికి శక్తి రావాలంటే నెయ్యి తినాలని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. చర్మం, జుట్టు సమస్యలను కూడా నయం చేస్తుంది. నెయ్యి పోషకాలకు పవర్ హౌస్‌గా పేర్కొంటారు. శరీరానికి ఎంతో అవసరమైన విటమిన్–ఎ, విటమిన్–ఇ, విటమిన్–బి విటమిన్ కే తోపాటు విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి.. అంతేకాకుండా.. ఒమేగా –3, ఒమేగా–6 వంటి ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, లినోలిక్, బ్యుటిరిక్ యాసిడ్స్ వంటి పోషకాలు ఉన్నాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, ప్రస్తుత కాలంలో కొలెస్ట్రాల్‌తోపాటు ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు నెయ్యిని తినవచ్చా.. లేదా..? తింటే ఏమవుతుంది..? ఒకవేళ తింటే ఎంత తినాలి.. అనే ప్రశ్నలు సాధారణంగా ప్రతి ఒక్కరినీ వెంటాడుతున్నాయి. ఆయుర్వేదంలో ఔషధ వినియోగం: నెయ్యిలోని పోషకాలు, విశిష్ట లక్షణాల కారణంగా ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారు. నెయ్యి శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతూ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..

కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు కూడా నెయ్యి తినవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.. అయితే.. రోజుకు కేవలం 2 నుంచి 3 స్పూన్ల నెయ్యి మాత్రమే తీసుకోవడం మంచిది.. అంతకు మించి నెయ్యి తీసుకోకూడదని పేర్కొంటున్నారు. కాబట్టి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా జాగ్రత్తపడాలి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు.. కొలెస్ట్రాల్ ఉన్నవారు ముందుగా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని.. వారి సూచనల ప్రకారం.. నెయ్యిని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## ఉదయాన్నే గుప్పెడు తింటే ఇక తిరుగుండదు..



కిస్‌మిస్.. ఎండుద్రాక్షలో ఎన్నో పోషయాలతోపాటు.. ఔషధ గుణాలు దాగున్నాయి.. వీటిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.. ఎండుద్రాక్షలో విటమిన్ సి, ఐరన్, ఫైబర్, యాంటీ–ఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు కనిపిస్తాయి.. ఇవి శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. కిస్‌మిస్.. ఎండుద్రాక్షలో ఎన్నో పోషయాలతోపాటు.. ఔషధ గుణాలు దాగున్నాయి.. వీటిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.. ఎండుద్రాక్షలో విటమిన్ సి, ఐరన్, ఫైబర్, యాంటీ–ఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు కనిపిస్తాయి.. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అందుకే.. వీటిని తినాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. వీటిలోని పోషకాలు శరీరాన్ని దృఢంగా ఆరోగ్యవంతంగా మారుస్తాయి. అంతేకాకుండా తక్షణ శక్తిని అందిస్తాయి. అయితే.. నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని.. పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. డైలీ పరగడుపున నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఈ కథనంలో తెలుసుకోండి. అలసట తగ్గుతుంది: రోజంతా పనిచేసిన తర్వాత, శరీరం తరచుగా అలసిపోయి బలహీనంగా మారుతుంది. ఎండుద్రాక్ష తినడం వల్ల శరీర అలసట, బలహీనత తొలగిపోతాయి. ఎండుద్రాక్ష తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఎండుద్రాక్ష తినడం వల్ల మీ శరీరం అలసట నుండి ఉపశమనం పొందుతుంది. రక్తహీనత నుంచి బయటపడొచ్చు: రక్తహీనతతో బాధపడేవారు ఎండుద్రాక్ష తినడం ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరంలో రక్తం లేకపోవడం వల్ల కలిగే ఒక పరిస్థితిని రక్తహీనత అంటారు. ఎండుద్రాక్ష తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య తొలగిపోతుంది. ఎండుద్రాక్షలను రాత్రిపూట నీటిలో నానబెట్టండి. ఉదయం ఖాళీ కడుపుతో అల్పాహారంగా ఎండుద్రాక్ష తినండి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది: నానబెట్టిన ఎండుద్రాక్షలో అధిక మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా, శరీరాన్ని జలుబు, దగ్గు, వైరల్ వంటి వ్యాధుల నుండి రక్షించుకోవచ్చు. వేసవి కాలంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి.. మీరు ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన ఎండుద్రాక్షలను తినవచ్చు. చర్మం మెరిసేలా చేస్తుంది: ఎండుద్రాక్ష నీరు తాగడం వల్ల శరీరం విషాన్ని తొలగిస్తుంది. ఎండుద్రాక్ష నీరు త్రాగడం ద్వారా, శరీరంలోని విషపూరిత అంశాలు తొలగిపోతాయి. . దీనివల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. అంతేకాకుండా చర్మంపై మెరుపు కనిపిస్తుంది. ఎండుద్రాక్షలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి.. ఇవి ముఖంపై మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి.

## పరగడుపున తింటే ఆ సమస్యలన్నీ మాటాషే..

ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో.. కర్బూజ పండు ఒకటి.. దీనిలోని పోషకాలు శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడటంతోపాటు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కర్బూజ పండులో నీటిశాతం ఎక్కువ.. కావున దీన్ని తినడం ద్వారా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అందుకే దీనిని రెగ్యులర్‌గా తినాలని డైటీషియన్లు చెబుతున్నారు. ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. అనారోగ్యకరమైన జీవనశైలి, ఆహారం కారణంగా గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి.. కావున ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యంపై దృష్టిపెట్టడం మంచిది.. అందుకే మంచి జీవనశైలిని అనుసరించడంతోపాటు.. ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం, పండ్లను తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే.. ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో.. కర్బూజ పండు ఒకటి.. దీనిలోని పోషకాలు శరీరాన్ని హైడ్రెటెడ్‌గా ఉంచడటంతోపాటు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కర్బూజ పండులో నీటిశాతం ఎక్కువ.. కావున దీన్ని తినడం ద్వారా



శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అయితే.. ప్రతి రోజూ ఉదయాన్నే కర్బూజ తినడం వల్ల పలు వ్యాధులకు చెక్ పెట్టవచ్చని చెబుతున్నారు వైద్య నిపుణులు..

ముఖ్యంగా వేసవి కాలంలో కర్బూజను తినడం వల్ల అనేక వ్యాధులను నియంత్రించవచ్చు.. అలాగే.. ఆ వ్యాధుల ప్రమాదం కూడా తగ్గుతుంది. శరీరంలో నీటి కొరతను, పోషకాల కొరతను నివారించాలంటే దీనిని తప్పనిసరిగా తినడం మంచిది. గుండె సంబంధిత వ్యాధుల నుంచి ఉపశమనం: కర్బూజను రోజూ తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా ఉపశమనం లభిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిలో ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది.. ఇది మీ రక్తాన్ని శుద్ధి చేయడంలో.. అలాగే రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడాన్ని నివారించడంలో ఇది మీకు చాలా సహాయపడుతుంది. కడుపు సమస్యలు దూరం: వేసవి కాలంలో ప్రజలకు కడుపు సంబంధిత సమస్యలు పెరుగుతాయి.. వేసవిలో తరచూ గ్యాస్, అజీర్తి, మలబద్దకం, కడుపులో నొప్పి, జీర్ణ సమస్యలతో ప్రజలు బాధపడుతుంటారు.. అయితే, ఈ సీజన్‌లో ఎక్కువ నూనె, మసాలాలు తీసుకోవడం చాలా ప్రమాదకరం. కావున, ఇలాంటి సమయంలో సులభంగా జీర్ణమయ్యే కర్బూజను తినడం ద్వారా.. కడుపు సమస్యలకు చెక్ పెట్టవచ్చు.. కంటి సమస్యలు దూరం: కర్బూజ తినడం వల్ల కంటి సంబంధిత సమస్యలు కూడా దూరమవుతాయి.. దీనిలో విటమిన్ ఎ బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి.. ఇవి మీ కంటి చూపును మెరుగుపర్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇంకా కంటిశుక్లం ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. లైంగిక సమస్యలు దూరం: కర్బూజలో విటమిన్ కె, ఇ కూడా పుష్కలంగా ఉంటాయి. దీని వలన ప్రత్యుత్పత్తి వ్యవస్థ బాగా పనిచేస్తుంది. దీనిని తినడం వల్ల లైంగిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..

## అరటి ఆకులో భోజనం దీని వెనుక అసలు కారణం ఇదే



మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. దక్షిణాది రాష్ట్రాల్లో దాదాపు ప్రతి పండగ, వేడుకలో అరటి ఆకుల్లో భోజనం చేయడం కనిపిస్తుంది. పురాతన కాలం నుంచి అరటి ఆకులను వివిధ ఆచారాలు, వేడుకలు, రోజువారీ ఆహారంలో మనోళ్లు ఉపయోగిస్తున్నారు. మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. ఆకులు కడగడం నుంచి చివరికి తినడం, ఆకులు మడతపెట్టడం వరకు కొన్ని ఆచారాలు ఉన్నాయి. తినడానికి ముందు అరటి ఆకుపై నీళ్లు చల్లడం శతాబ్దాల నాటి ఆచారం. దీనికి వివిధ కారణాలు ఉన్నాయి. అరటి ఆకులు సహజంగా కీటకాలు, సూక్ష్మజీవులను కలిగి ఉంటాయి. నీటితో చల్లడం, శుభ్రపరచడం వల్ల ఆకులపై ఉన్న కీటకాలు, సూక్ష్మజీవులు చనిపోతాయి. ఆకులపై దుమ్ము, ధూళిని తొలగించి శుభ్రంగా ఉంచడానికి కూడా ఇలా చేస్తారు. అంతేకాకుండా నీటిని చల్లడం వల్ల ఆకులు గట్టిపడతాయి. ఇలా చేయడం వల్ల తినేటప్పుడు ఆకులు చిరిగిపోవడం వంటి సమస్యలు ఉండవు. అంతేకాకుండా అరటి ఆకుపై నీరు చల్లడం చాలా పవిత్రమైన కార్యమని కూడా నమ్ముతారు. అరటి ఆకులో తిన్న తర్వాత దానిని లోపలికి మడతపెడతారు. అలా చేయడం ఆహారాన్ని తయారు చేసి వడ్డించిన వారికి గౌరవం చూపించే మార్గంగా పరిగణిస్తారు. కొన్నిసార్లు ఆహార అవశేషాలు ఆకు లోపలి భాగంలో ఉంటాయి. అందువల్ల ఆకును బయటి నుండి లోపలికి మడవటం వల్ల అవి జారి పోకుండా ఉంటాయి. అలాగే ఆకును లోపలికి మడతపెట్టడం వల్ల సూర్యరశ్మి దానిలోకి ప్రవేశించకుండా నిరోధిస్తుంది. దీనివల్ల అందులోని ఆహారం చెడిపోకుండా ఉంటుంది.

## దాల్చిన చెక్క ఆరోగ్య ప్రయోజనాలు

దాల్చిన చెక్క .. మసాలా దినుసుల్లో ఇది కూడా ఒకటి..ప్రతి వంటింట్లోనూ తప్పక ఉంటుంది. వంటకాల తయారీలో ఎక్కువగా ఉపయోగిస్తుంటాం. ఇది ఆహారానికి ప్రత్యేక రుచిని అందిస్తుంది. దాల్చిన చెక్క శరీరానికి చాలా మేలు చేస్తుంది. దాల్చిన చెక్కలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు అధికంగా ఉంటాయి. దాల్చిన చెక్కలో యాంటీ ఇన్‌ఫ్లేమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. దీని వలన ఇన్‌ఫ్లేమేషన్ తగ్గుతుంది. పాలీఫినాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు దాల్చిన చెక్కలో ఉంటాయి. దీని వలన వాపు వంటి సమస్యలు తగ్గుతాయి. ఇవి కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి.దాల్చిన చెక్కలో యాంటీ బాక్టీరియల్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీనిలో సిన్నమాల్డిహైడ్ నూనె బ్యాక్టీరియల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లను దూరం చేయడం సహాయపడుతుంది. దాల్చిన చెక్కలో యాంటీ వైరల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇన్‌ఫ్లుయెంజా, దోమల ద్వారా వచ్చే వైరల్ జ్వరాల నుంచి రక్తణలోదాల్చినచెక్క సహాయపడుతుంది.దాల్చిన చెక్క గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా దాల్చినచెక్క తీసుకోవడం వల్ల ట్రై గ్లిజరాయిడ్స్ తగ్గుతాయి. దాల్చిన చెక్కలో ప్రీబయెటిక్ లక్షణాలు ఉంటాయి. ఇవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో సహాయపడతాయి.దాల్చిన చెక్కను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. షుగర్ రోగులు దాల్చినచెక్క తీసుకుంటే మంచిది. రక్తపోటును కంట్రోల్ చేయడంలో దాల్చిన చెక్క సహాయపడుతుంది. దాల్చినచెక్కను తీసుకుంటే రక్తపోటు తగ్గుతుంది. హైబీపీతో బాధపడేవారు దాల్చినచెక్క తీసుకుంటే మంచిది. దాల్చిన చెక్కను వివిధ రూపాల్లో తీసుకుంటే దీర్ఘకాలిక సమస్యలు తగ్గుతాయి. దంతాల నొప్పిని తగ్గించడంలో, నోటి బ్యాక్టీరియా పెరుగుదలను అదుపు చేయడంలో దాల్చినచెక్క సాయపడుతుంది. దాల్చిన చెక్క తీసుకుంటే దుర్వాసన తగ్గుతుంది. దాల్చిన చెక్కను తింటే మలబద్దకం, అజీర్తి తగ్గుతాయి.

# సినిమా



## అల్లు అర్జున్ కి హీరోయిన్ల సమస్య?

పుష్ప 2 తర్వాత అల్లు అర్జున్ ఎవరితో సినిమా చేస్తాడా అనుకుంటే తమిళ దర్శకుడు అట్లీకే ఓటేశాడు. త్రివిక్రమ్ పేరు కూడా వినిపించింది కానీ అట్లీతో ప్రాజెక్ట్ ఉంటుందని ఈ మధ్య అధికారికంగానూ ప్రకటించారు. ఇక్కడివరకు బాగానే ఉంది. కాకపోతే హీరోయిన్లు ఎవరనే దగ్గర డిస్కషన్స్ జరుగుతున్నాయి. బన్నీ-అట్లీ సినిమాని ఇంటర్నేషనల్ లెవల్లో తీయబోతున్నారు. ఈ మేరకు అనౌన్స్ మెంట్ వీడియోలో దీని గురించి హింట్ ఇచ్చేశారు. కాబట్టి బన్నీకి సరిపోయే హీరోయిన్లని తీసుకోవాలి. ప్రస్తుతానికి తెలుగులో పెద్దగా ఆప్షన్స్ కనిపించట్లేదు. అందుకే బాలీవుడ్ వైపు చూస్తున్నారట. ఇప్పుడైతే జాన్వీ కపూర్, దిశా పటానీ పేర్లు వినిపిస్తున్నారు. వీళ్లు కన్ఫర్మా కాదా అనేది ఇంకా డిసైడ్ కాలేదు. కాకపోతే ఎవరి డేట్స్ అందుబాటులో ఉన్నాయనే దానిబట్టి హీరోయిన్లని తీసుకోవాలని అనుకుంటున్నారట. మొత్తంగా అ?ల్లు అర్జున్ సరసన ముగ్గురు భామలు కనిపించబోతున్నారని తెలుస్తోంది. మరి ఆ లక్కీ ఛాన్స్ ఎవరికి దక్కుతుందో చూడాలి.



## బాలే.. అస్సలు బాలేదు..

## ఎన్టీఆర్ ఎందుకు మరీ ఇంత సన్నగా అయ్యారు..!


యంగ్ టైగర్ ఎన్టీఆర్ పాత్ర కోసం తన బాడీని మార్చుకుంటారనే విషయం మనందరికి తెలిసిందే. ముందు బొద్దుగా కనిపించి ఆ తర్వాత సన్నబడ్డారు. కృష్ణవంశీ రూపొందించిన ఎమోషనల్ రివేంజ్ డ్రామా %-%రాఖీ%-% వరకు ఎన్టీఆర్ కాస్త లావుగానే ఉన్నారు. అయితే రాజమౌళితో సినిమా చేయాలంటే బరువు తగ్గాల్సిందేనని కండీషన్ పెట్టడంతో యమదొంగ చిత్రంలో చాలా స్లిమ్‌గా కనిపించి అందరిని ఆశ్చర్యపరిచారు. రభస వరకు ఎన్టీఆర్ అదే బాడీని మెయింటైన్ చేస్తూ వచ్చారు. టెంపర్ నుండి కాస్త పెరగడం మొదు పెట్టారు.జనతాగ్యారేజ్ లో కొంత బొద్దుగా కనిపించిన ఎన్టీఆర్ ఆ తరువాత కొంత తగ్గినట్టు కనిపించారు. ఇక దేవరలో బాగానే ఉన్నారు. కాని ఆ తరువాత ఎన్టీఆర్ ఫిజిక్‌లో డ్రాస్టికల్ ఛేంజ్ కనిపించింది. ఇటీవల ఎన్టీఆర్ ఎప్పుడు కనిపించిన చాలా సన్నగా కనిపిస్తున్నారు. ఎందుకు ఎన్టీఆర్ ఇంత సన్నాగా మారాడు, జూనియర్ ముఖంలో మునుపటి గ్లో కనిపించడం లేదని, ఇలా తగ్గడం ప్రమాదకరం అని వాపోతున్నారు. ప్రశాంత్ నీల్ సినిమా కోసం ఇలా తగ్గాడా అని కొందరు ముచ్చటించుకుంటున్నారు. ఎన్టీఆర్ స్క్రీన్‌పై కనిపిస్తే ఓ సింహంలా ఉంటాడని, అలాంటి ఆయనని మరీ బక్కపలచకగా చూడలేకపోతున్నామని కొందరు కామెంట్స్ చేస్తున్నారు.దీనిపై కళ్యాణ్ రామ్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం కళ్యాణ్ రామ్.. అర్జున్ %ం/శీ% వైజయంతి మూవీ ప్రమోషన్లలో బిజీగా ఉన్ననేపథ్యంలో ఎన్టీఆర్ ఎందుకు సన్నగా అయ్యారు.. మీరేమైనా ట్రైనింగ్ ఇచ్చారా.. ? అని అడగ్గా.. ఆయన ఆసక్తికర సమాధానం ఇచ్చారు. "ఎన్టీఆర్ ఓ సూపర్ స్టార్. ఇప్పుడు ఆయన పాన్ ఇండియా స్టార్. నేషనల్ లెవల్ కు ఆయన స్థాయి చేరింది. దేశంలోనే టాప్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తో సినిమా చేస్తున్నాడు. వాళ్లిద్దరికీ నేను సలహాలు ఇస్తానా..? నేను, తారక్ ఏం చేసినా సినిమా కోసమే.." అంటూ చెప్పుకొచ్చారు. దీంతో ప్రశాంత్ నీల్ సినిమా కోసమే ఎన్టీఆర్ ఇలా మారాడేమో అని అందరు ముచ్చటించుకుంటున్నారు.



## పెద్దిలో నా రోల్ చాలా స్పెషల్

కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ మరోసారి తెలుగు ప్రేక్షకులను అలరించనున్నారు. రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న పెద్ది సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారు. బుచ్చిబాబు సనా డైరెక్షన్‌లో వస్తోన్న ఈ మూవీ షూటింగ్ ఇటీవలే హైదరాబాద్‌లో జరిగింది. ఈ షెడ్యూల్‌లో శివరాజ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ?అమెరికాలో క్యాన్సర్ చికిత్స చేయించుకుని కోలుకున్న తర్వాత షూటింగ్‌కు హాజరయ్యారు. అయితే తెలుగులో మాత్రమే కాకుండా కన్నడలోనూ పలు సినిమాల్లో నటిస్తున్నారాయన. కన్నడ ?స్టార్ ఉపేంద్ర, రాజ్ బి శెట్టి నటిస్తోన్న 45 మూవీలో శివరాజ్ కుమార్ కీ రోల్ ప్లే చేస్తున్నారు. ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్ శివుడిగా, ఉపేంద్ర యముడిగా, రాజ్ బి శెట్టి మార్కండేయగా కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు మేకర్స్. ఈ సమావేశంలో ఉపేంద్రతో పాటు శివరాజ్‌కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ పెద్ది సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. శివరాజ్‌కుమార్ మాట్లాడుతూ.. 'రామ్ చరణ్ పెద్ది మూవీ కోసం 2 రోజులు షూట్ చేశా. ఆ రెండు రోజులు చాలా సరదాగా అనిపించింది. తొలిసారి తెలుగులో మాట్లాడా. డైరెక్టర్ చాలా గుడ్ పర్సన్. నా షాట్‌ను ఆయన అభినందించారు. రామ్ చరణ్ బిహేవియర్ వెరీ గుడ్. ఈ సినిమాలో తొలిసారిగా తెలుగులో డైలాగ్ చెప్పాను. పెద్దిలో నా రోల్ చాలా స్పెషల్. బుచ్చిబాబు స్క్రిప్ట్ చాలా నచ్చింది. నాకు కీమో థెరపీ కంప్లీట్ చేసిన 4 రోజులకే మళ్లీ షూటింగ్ మొదలుపెట్టాను.. టీమ్ అందరూ ఇచ్చిన సపోర్ట్ తోనే షూట్ చేయగలిగాను' అని అన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తుండడంతో బెంగళూరు కప్ ?కొట్టాలని కోరుకుంటున్నారా? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. ఈ సాలా కప్ నమ్దే అని శివరాజ్ కుమార్ తన మద్దతు ప్రకటించారు. ఆర్సీబీకి కూడా ఒక్కసారి కప్ కొట్టే ఛాన్స్ ఇవ్వండని కోరారు.

## తన సోయగాలతో ఊరిస్తున్న రుక్మిణి వసంత్



## ఆ అమ్మాయిని కలిసేందుకు వైజాగ్ వచ్చేవాడిని..

## హీరో నాని స్టన్నింగ్ కామెంట్స్



నేచురల్ స్టార్ నాని నిర్మాతగా, హీరోగా అదరగొడుతున్నాడు. ఆయన లీడ్ రోల్‌లో హిట్ 3 అనే చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీని దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కిస్తున్నాడు. ఈ మూవీ ట్రైలర్ సోమవారం రిలీజ్ కాగా, ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నేచురల్ నాని తన పర్సనల్ సీక్రెట్స్ బయటపెట్టారు. 'హిట్- 3' సినిమా ట్రైలర్? లాంచ్ ఈవెంట్ విశాఖపట్టణం నగరంలో జరగగా, ఈ సందర్భంగా విశాఖతో తనకి ఉన్న అనుబంధాన్ని షేర్ చేసుకున్నారు. నా పెళ్లికి ముందు దాదాపు 15 ఏళ్ల కిందట ఇక్కడికి ఓ అమ్మాయిని కలవడానికి వచ్చేవాడని. తర్వాత ఆ అమ్మాయినే పెళ్లి చేసుకున్నాను. అలా నాకు వైజాగ్?తో స్పెషల్ బాండ్? ఏర్పడింది. అప్పుడైనా, ఇప్పుడైనా వైజాగ్?కు వచ్చింది ప్రేమ కోసమే. వేరే ఎక్కడికి వెళ్లినా నన్ను వాళ్లు అన్న లేదా తమ్ముడిలా చూస్తారు. కానీ, వైజాగ్ వచ్చినప్పుడు మాత్రం అల్లుడిలాగే చూస్తారు అంటూ నాని తన భార్య, వైజాగ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక హిట్ 3 చిత్రం బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రం కాగా, ఈ సినిమాకి నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషనల్ కార్యక్రమాలు నిర్వహించారు.

# అవసరాలు తీర్చండి

-మొదటిపేజీ తరువాయి

వచ్చిన 16వ ఫైనాన్స్ కమిషన్‌కు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం సచివాలయం మొదటి బ్లాక్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం %-% బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వంటి అంశాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వీడియో రూపంలో ప్రదర్శించి వివరించారు. రాష్ట్ర విభజన ప్రభావం, ఆర్థిక సవాళ్లు, 2014 తరువాత వృద్ధిరేటులో రాష్ట్రం సాధించిన ప్రగతి, ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆర్థిక సంఘానికి సీఎం వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ వైపు ప్రయాణిస్తోంది. ఒకప్పుడు దేశ వృద్ధి రేటు చూసి ప్రపంచం హేళన చేసేది. కానీ నేడు ప్రపంచం గర్వించే స్థాయిలో భారత్ వృద్ధి సాధిస్తోంది. నేడు మనం ప్రపంచంలో 5వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం... 2028 నాటికి మూడవ స్థానానికి చేరుకుంటాం. 2047 నాటికి ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అభివృద్ధి చెందుతాం. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తివంతంగా ఉంటున్నాయి. సంస్కరణలు దేశ ముఖచిత్రాన్ని మార్చే ఫలితాలను ఇస్తున్నాయి. ఉమ్మడి ఏపీలో తెచ్చిన అనేక సంస్కరణలు అనేక మార్పులు తెచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రోత్సహించాం. మంచి ఫలితాలు వచ్చాయి. నేడు ఏఐ గురించి మాట్లాడుతు న్నాం. జనాభా విషయంలో కూడా మేం ఒక పాలసీ తీసుకున్నాం. జనాభా నియంత్రణ నుంచి జనాభా నిర్వహణ వైపు ఆలోచిస్తున్నాం. ఇది భారత దేశానికి కీలకమైన దశ. అమృత్ కాల్ అని చెప్పాలి. దేశం అతి గొప్ప విజయాలు సాధించేలా ఫైనాన్స్ కమిషన్ కీలక భూమిక పోషించాలి అని కోరుకుంటున్నా" అని సిఎం అన్నారు. అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ తూర్పు దేశాలకు గేట్‌వేగా ఉంది. 3 పారిశ్రామిక కారిడార్లు, విశాఖ-చెన్నయ్, చెన్నయ్-బెంగళూరు, బెంగళూరు-హైదరాబాద్ కారిడార్లు ఉన్నాయి. 6 పోర్టులు, 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దేశ ఎగుమతుల్లో 5.8 శాతం రాష్ట్రం నుంచే అవుతున్నాయి. బ్లూ ఎకానమి, ఐటీ, నాలెడ్జ్ ఎకానమి, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్,




ఐవోటీ, బ్లాక్ చెయిన్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవ డంలో రాష్ట్రం ముందుంది. గ్రీన్ హైడ్రోజన్, సోలార్, అమోనియా... ఇలా గ్రీన్ ఎనర్జీకి ఏపీ హబ్‌గా ఉంది. అటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్ వంటి నగరాలు అమరావతికి చేరువలో ఉన్నాయి. ఈ నాలుగు నగరాలను కలుపుతూ దక్షిణ భారత దేశం మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే వికసిత్ భారత్ లక్ష్యంలో భాగం అవుతుంది. ప్రస్తుతం జీఎస్డీపీ రూ.18.25 లక్షల కోట్లు ఉండగా, 2028-29 నాటికి రూ.29.29 లక్షల కోట్లకు చేరుకోవాలనేది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 2029 కల్లా రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు రావాల్సి ఉంది. విభజనతో జాతీయ సంస్థలు, విద్య-వైద్య సంస్థలు, భారత ప్రభుత్వ సంస్థలు ఏపీకి లేకుండా పోయాయి. విభజన చట్టం షెడ్యూల్ 9 ప్రకారం 91 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లకు సంబంధించి రూ.1.63 లక్షల కోట్లు, అలాగే షెడ్యూల్ 10 కింద ఉన్న 142 సంస్థలకు చెందిన రూ.39,191 ఆస్తుల పంపంకం అంశం రెండు రాష్ట్రాల మధ్య విభజన జరిగి పదేళ్లవుతున్నా ఇంకా పెండింగ్‌లోనే ఉంది. రాష్ట్రాభివృద్ధి కోసం కొత్తగా 19 పాలసీలు ప్రవేశపెట్టాం. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎంఎస్ఎంఈ, మేరిటైమ్, క్లీన్ ఎనర్జీ, టూరిజం, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీల ద్వారా పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నాం.

**ఇవీ ఆంధ్రప్రదేశ్ అవసరాలు..**

1. పోలవరం-బనకచర్ల అనుసంధానం
2. తాగునీటి ప్రాజెక్టులు
3. 5 పర్యాటక హబ్‌లు(అమరావతి, విశాఖపట్నం, అరకు, తిరుపతి, రాజమహేంద్రవరం) ఐఐటీ తిరుపతిలో ఇంక్యుబేషన్ సెంబర్, బుద్ధిస్ట్ సర్క్యూట్, అమరావతిలో జాతీయ మ్యూజియం, విశాఖపట్నంలో వరల్డ్ క్లాస్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు
4. నాలెడ్జ్ ఎకానమీలో భాగమైన క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు, స్కిల్ డెవలప్మెంట్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, 100 శాతం అక్షరాస్యత
5. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్ వేలు, రహదారులు
6. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి రీజనల్ గ్రోత్ సెంటర్లు... ఈ ప్రాజెక్టులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి గ్రాంట్లు ఇచ్చేలా సిఫారసులు చేయాలని ఆర్థిక సంఘాన్ని ముఖ్యమంత్రి కోరారు.

## రాష్ట్రాలకు పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వాలి

-మొదటిపేజీ తరువాయి

డాక్టర్ వైవీ రెడ్డి ఉన్నప్పుడు రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పన్నుల వాటాను తొలిసారిగా 32 శాతం నుంచి 42 శాతం వరకు పెంచుతూ సిఫార్సు చేశారు. ఆ తర్వాత 15వ ఆర్థిక సంఘం డాక్టర్ ఎన్‌కె సింగ్ ఉన్నప్పుడు 41 శాతం ఇచ్చారు. అయితే 42 శాతం సిఫార్సు చేసినా, వాస్తవంగా నిధులు వచ్చే సరికి అందులో 10 శాతం తగ్గుతుంది. అంటే మనకు నికరంగా వచ్చేది 32 శాతమే. ఎందుకంటే కేంద్రం సెస్సులు, సర్‌ఛార్జ్‌ల పేరుతో ఆ వాటాలో కోత పెడుతుంది. అందుకే మా పార్టీ నుంచి ఏం కోరామంటే, పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వమని కోరాము. ఎందుకంటే, రాష్ట్రాలకు అవసరాలు, ఖర్చులు ఉంటాయి అని చెప్పాం. అందుకే కనీసం 50 శాతం ఇస్తే, 40 శాతం నిధులు వస్తాయి కాబట్టి.

**ఆ రాష్ట్రాలకు ప్రత్యేక బోనస్ ఇవ్వాలి:**

రాష్ట్రాలకు పన్నుల వాటా నిర్ధారణకు గతంలో 1971 జనాభా లెక్కలు తీసుకునే వారు. కానీ, ఇప్పుడు 2011 జనాభా లెక్కలు పరిగణలోకి తీసుకుంటున్నారు. అయితే పలు రాష్ట్రాలు అనేక విధానాల ద్వారా జనాభా తగ్గించాయి. దీంతో ఆయా రాష్ట్రాలకు ఇప్పుడు నష్టం జరుగుతోంది. కాబట్టి, కుటుంబ నియంత్రణ బాగా అమలు చేసి, జనాభా తగ్గించుకున్న రాష్ట్రాలకు ప్రత్యేకంగా బోనస్ ఇవ్వాలని కోరాం.

**2014-19 మధ్యలోనే రాష్ట్ర అప్పులు ఎక్కువ:**

రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ తర్వాత 14,15 ఆర్థిక సంఘాలు వచ్చాయి. 14వ ఆర్థిక సంఘం సమయంలో టీడీపీ, 15వ ఆర్థిక సంఘం ఉన్నప్పుడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉంది. ఒక కఠోర వాస్తవం ఏమిటంటే.. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 2014%-%19 మధ్యలోనే రాష్ట్ర అప్పులు దారుణంగా పెరిగాయి. కానీ, గత కొన్నేళ్లుగా ఒక సెక్షన్ ఆఫ్ మీడియా, వైయస్సార్‌సీపీ ప్రభుత్వంపై దారుణంగా దుష్ప్రచారం చేసింది. ఇంకా చేస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత, టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 2014%-%19 మధ్యలోనే ఎక్కువ అప్పు చేశారు. అప్పుడే అప్పు శాతం ఎక్కువ. 2019%-%24 మధ్య కోవిడ్ ఉన్నా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేసిన అప్పు శాతం తక్కువ. ఆ లెక్కలు కేంద్ర ప్రభుత్వ విభాగాలే తేల్చి చెబుతున్నాయి. అన్నింటికీ పక్కాగా గణాంకాలు ఉన్నాయి. అయినా ఇష్టానుసారం అప్పుల లెక్కలు చెప్పారు. రూ.14 లక్షల కోట్లు అని, రూ.12 లక్షల కోట్లు అని నోటికొచ్చిన అంకెలు చెప్పారు.

**ఇప్పుడు వారంతా ఏమయ్యారు?:**

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి మంగళవారం అప్పు చేస్తున్నారని, రాష్ట్రం మరో శ్రీలంక అవుతోందని విషం చిమ్మారు. అదే పనిగా దుష్ప్రచారం చేశారు. మరి ఇప్పుడు వారంతా ఏమయ్యారు?. ఇప్పుడు ఈ ప్రభుత్వం అంత కంటే దారుణంగా ఎక్కువ అప్పు చేస్తోంది. పైగా, ఒక్క పథకం కూడా అమలు చేయడం లేదు. అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కోవిడ్ ఉన్నా, ఒక్క పథకం కూడా ఆపలేదు.

**5 ఏళ్లలో ఏం కడతారు?:**

మనకు అధికారం ఇచ్చింది 5 ఏళ్లకా? అంత కంటే ఎక్కువా?. ఆ సమయంలో ఒక రాజధాని కడతారా? లేక ఒక నగరం కడతారా?. అసలు మనకున్న శక్తి ఎంత?. మన దగ్గర ఒక బైక్, ఒక కారు కొనే డబ్బులు ఉన్నప్పుడు విమానం కొంటాననంటే ఎలా? ఇప్పుడు ఈ ప్రభుత్వం చేస్తోంది అదే. మరి ఆ అప్పు తిరిగి ఎవరు చెల్లించాలి. మా పార్టీ విధానం అప్పుడైనా, ఇప్పుడైనా ఒక్కటే. సామాన్యులు బాగుండాలి. వారు అభివృద్ధి చెందాలి. వారికి ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు కావాలి అని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు.

## ఎకరాల్లో అమరావతి మెగా రైల్వే స్టేషన్

**విజయవాడ :** దేశంలోనే అతి పెద్ద రైల్వే స్టేషన్ కి అమరావతి కేరాఫ్ అడ్రస్ గా మారబోతోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని దక్షిణ భారత దేశంలోనే అత్యంత ముఖ్యమైన స్టేషన్లలో ఒకటిగా మార్చబోతోంది రైల్వే శాఖ. దాదాపు 1500 ఎకరాల సువిశాల ప్రాంగణంలో మెగా రైల్వే స్టేషన్ ఏర్పాటు కానుంది. నెక్కల్లు-పెదపరిమి సమీపంలో ఈ స్టేషన్ ఉంటుంది.మెగా రైల్వే స్టేష్ తో పాటు.. దానికి అనుసంధానంగా రైల్వే లైన్లను నిర్మించేందుకు రైల్వే శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తొలి విడతలో ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి అమరావతికి రైల్వే లైన్ నిర్మిస్తోంది. మొత్తం 56.53 కి.మీ. రైల్వే లైన్‌లో తొలి దశలో 27 కి.మీ. ఏర్పాటు చేయబోతున్నారు. దాములూరు-వైకుంఠపురం మధ్య కృష్ణానదిపై 3.2 కి.మీ. పొడవున రైల్వేబ్రిడ్జి నిర్మాణాన్ని కూడా చేపట్టబోతున్నారు. దీనికోసం తొలి దశలో 800 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా అమరావతి సెంట్రిక్ గా జరిగే రైల్వే పనులకోసం 2245 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నారు. రాబోయే నాలుగేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు.ఉత్తరాదికి, మధ్య భారత దేశానికి, దక్షిణాదికి ఒక వారధిగా అమరావతి రైల్వే స్టేషన్ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అమరావతి నుంచి దేశంలోని అన్ని ప్రముఖ నగరాలకు రైల్వే లైన్లు ఉంటాయి. బెంగళూరు, కోల్ కత, నాగపూర్, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, దేశంలోని ఇతర నగరాలకు సైతం కనెక్టివిటీ పెంచుతారు. ఇక కార్గో టెర్మినల్ మరో ప్రత్యేకత. సరకు రవాణాకోసం రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవులైన మచిలీపట్నం పోర్ట్, కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం పోర్ట్ లతో అమరావతికి లింక్ ఏర్పాటు చేస్తారు. మల్టీ మోడల్ కమర్షియల్ కార్గో టెర్మినల్ ని ఎన్టీఆర్ జిల్లాలోని పరిటాల వద్ద ఏర్పాటు చేయబోతున్నారు.అమరావతి ప్రాంతంలో ఉన్న అమరలింగేశ్వర స్వామి ఆలయం, ఉండవల్లి కేవ్స్, అమరావతి స్థూపం, ధ్యాన బుద్ధ విగ్రహం.. ఇలా పర్యాటకంగా కూడా అమరావతి అభివృద్ధికి ఈ రైల్వే లైన్లు దోహదపడతాయని అంటున్నారు. అమరావతితోపాటు ఆంధ్రప్రదేశ్ లో 73 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది.అమరావతి నగరానికి రైల్వేలైన్ ను 2017-18లోనే కేంద్రం మంజూరు చేసింది. కానీ వివిధ కారణాల వల్ల అప్పట్లో అది సాధ్యం కాలేదు. పనులు కూడా ముందుకు కదల్లేదు. వైసీపీ ప్రభుత్వంలో అమరావతి అభివృద్ధి పూర్తిగా మూలన పడింది. తిరిగి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి పనులు చకచకా ముందుకు కదులుతున్నాయి. ఈసారయినా అమరావతిలో శాశ్వత నిర్మాణాలు చేపట్టి, అభివృద్ధి అంటే ఏంటో చూపించి ఎన్నికలకు వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారు. అందుకే ఎన్నికలకు ముందుగానే అమరావతి రైల్వే ప్రాజెక్ట్ ని పూర్తి చేయాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాజధానికి రైల్వే టెర్మినల్ ప్రధాన ఆకర్షణగా మారుతుంది. అమరావతి రైల్వే లైన్ నిర్మాణంపై కేంద్రం కూడా ఉత్సాహంగా ఉంది. ఇప్పటికే పలుమార్లు రైల్వే మంత్రి కూడా అమరావతి రైల్వే పురోగతిపై స్పందించారు.

## విశాఖ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్

**విశాఖపట్టణం :** రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వైజాగ్. రాష్ట్రం విడిపోయిన తర్వాత.. విశాఖ అభివృద్ధిపై ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాయి. పరిశ్రమలను ఆకర్షిస్తున్నాయి. ఐటీ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నాయి. దీంతో విశాఖ చుట్టుపక్కల భూముల రేట్లు క్రమంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో భూములపై పెట్టుబడి పెడితే.. భవిష్యత్తు బంగారం అవుతుందని నిపుణులు చెబుతున్నారు..భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం రాబోతుంది. దీంతో ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ పరంగా చాలా ముఖ్యమైనదిగా మారుతోంది. విమానాశ్రయానికి దగ్గరగా ఉన్నందున నివాస, వాణిజ్య స్థలాలకు డిమాండ్ పెరుగుతోంది. అనందపురం, తగరపువలస వంటి ప్రాంతాలు కూడా భోగాపురానికి సమీపంలో ఉండటంతో అభివృద్ధి చెందుతున్నాయి.మధురవాడ..ఇది విశాఖపట్నంలోని ప్రధాన ఐటీ హబ్. ఇక్కడ అనేక ఐటీ కంపెనీలు, విద్యా సంస్థలు ఉన్నాయి. ఉద్యోగులు, విద్యార్థుల కోసం నివాస స్థలాలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. గత కొన్నేళ్లుగా ఇక్కడ భూముల రేట్లు స్థిరంగా పెరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉంది.యెండాడ కూడా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడ అనేక రెసిడెన్షియల్ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇది ఐటీ హబ్‌కు దగ్గరగా ఉండటంతో ఉద్యోగులకు అనుకూలమైన ప్రాంతంగా మారింది. ప్రశాంతమైన వాతావరణం, మంచి కనెక్టివిటీ ఈ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా మారుస్తున్నాయి. ఈ ప్రాంతంలో భవిష్యత్తులో భూముల రేట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది.గాజువాక, కూర్మన్నపాలెం.. గాజువాక ఒక పారిశ్రామిక ప్రాంతం. ఇక్కడ అనేక పెద్ద పరిశ్రమలు ఉన్నాయి. కూర్మన్నపాలెం కూడా గాజువాకకు దగ్గరగా అభివృద్ధి చెందుతోంది. ఈ ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండటంతో నివాస స్థలాలకు డిమాండ్ ఉంటుంది.పెందుర్తి, సబ్బవరం..ఈ ప్రాంతాలు నగరానికి కొంచెం దూరంగా ఉన్నప్పటికీ.. ఇక్కడ తక్కువ ధరలకు భూములు అందుబాటులో ఉన్నాయి. భవిష్యత్తులో నగర విస్తరణ జరిగే అవకాశం ఉండటంతో ఇక్కడ కూడా భూముల రేట్లు పెరిగే అవకాశం ఉందిఆనందపురం.. ఇది ఐటీ హబ్‌కు, భోగాపురం విమానాశ్రయానికి మధ్యలో ఉంటుంది. ఇక్కడ రెసిడెన్షియల్ ప్రాజెకులు

# చర్చగా మారిన ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం

# ముక్కుసూటితనమే మైనస్సా

**విజయవాడ :** ఏపీ రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారుల మధ్య ఆధిపత్య పోరులో భాగంగా సిసోడియాను అప్రధాన్య పోస్టుకు బదిలీ చేసినట్టు ప్రచారం జరుగుతోంది. గత నెలలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సిసోడియా స్వాగతోపన్యాసం చేయాల్సి ఉన్నా ఆయన మాట్లాడలేదు.ఇటీవలి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆర్పీ సిసోడియా స్వాగతోపన్యాసం చేయకుండా కొందరు సిఎంఓ అధికారులు అడ్డు పడ్డారనే ప్రచారం జరిగింది. అప్పట్లోనే ఏపీ ఐఏఎస్ అధికారుల్లో ఏదో జరుగుతోందనే ప్రచారం జరిగింది. తాజాగా సిసోడియాకు స్థాన చలనం కలగడంతో అధికారుల మధ్య ఆధిపత్య పోరు చర్చనీయాంశంగా మారింది.పలువురు ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోస్టింగ్ లేకుండా ఖాళీగా ఉన్న పలువురు అధికారులకు కూడా పోస్టింగ్ దక్కింది. వీరిలో వైసీపీ హయంలో చక్రం తిప్పిన అధికారులు కూడా ఉన్నారు. జగన్ హయంలో సిఎంఓలో పనిచేసిన అధికారులతో పాటు పలువురు కన్ఫర్డ్ ఐఏఎస్‌లకు పోస్టింగ్ దక్కింది. ఈ క్రమంలో స్పెషల్ సీఎస్‌గా ఉన్న అధికారిని అప్రధాన్య పోస్టుకు బదిలీ చేయడం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం ఏపీ సీఎస్‌గా 1992 బ్యాచ్‌కు చెందిన విజయానంద్ ఉన్నారు. ఈ ఏడాది నవంబర్‌లో విజయానంద్ పదవీ విరమణ చేస్తారు. ప్రభుత్వం మరికొంత కాలం ఆయన పదవీ కాలాన్ని పొడిగించే అవకాశాలు లేకపోలేదు.సీఎస్ కంటే సీనియార్టీలో శ్రీలక్ష్మి ముందు ఉన్నారు. శ్రీలక్ష్మిపై పలు అభియోగాలు ఉన్నాయి. గత ప్రభుత్వం పురపాలక శాఖ బాధ్యతలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీనియార్టీలో ముందున్నా శ్రీలక్ష్మిని పక్కన పెట్టారు. ఆమె తర్వాత సీనియార్టీలో అనంతరాము, సాయిప్రసాద్; అజయ్ జైన్ ఉన్నారు. సాయిప్రసాద్ 2026 మే నెలలో, అజయ్ జైన్ 2026 జులైలో పదవీ విరమణ చేస్తారు. వారి తర్వాత సీనియర్‌గా 1991 బ్యాచ్‌కు చెందిన ఆర్పీ సిసోడియా ఉన్నారు. ఈ క్రమంలో అధికారుల మధ్య నెలకొన్న విభేదాలతో సిసోడియా బలయ్యారని ప్రచారం జరుగుతోంది.అధికారుల పనితీరుపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిఘా వర్గాల నుంచి సమాచారాన్ని సేకరిస్తుంది. ఈ క్రమంలో కీలక శాఖలకు బాధ్యులుగా ఉన్న అధికారుల పని తీరుపై నెలన్నర క్రితం ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారాన్ని సేకరించారు. ఈ క్రమంలో సిఎంఓలో పనిచేసే అధికారుల పనితీరుపై ఇంటెలిజెన్స్ వర్గాలు సమాచారాన్ని సేకరించాయి.పలువురు అధికారుల



వ్యవహార శైలిపై నిఘా వర్గాలు సమాచారాన్ని సేకరించినా కొందరు అధికారులు ప్రత్యేకంగా ఆర్పీ సిసోడియా పనితీరును ప్రభుత్వ పెద్దలకు చేరవేసినట్టు తెలుస్తోంది. దీని వెనుక జరిగిన పరిణామాలపై అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.రెవిన్యూ శాఖ బాధ్యుడిగా జిల్లా కలెక్టర్ల పనితీరుకు స్పెషల్ సీఎస్‌ను బాధ్యుడిని చేసినట్టు ఐఏఎస్‌లలో ప్రచారం జరుగుతోంది. జిల్లాల్లో పెండింగ్ ఫైల్స్ క్లియర్ కాకపోవడానికి సిసోడియాను బాధ్యుడిని చేసి కొద్ది రోజులుగా పక్కన పెట్టినట్టు తెలుస్తోంది. మరోవైపు కీలకమైన రెవిన్యూ శాఖను తమకు నచ్చిన వారికి అప్పగించే క్రమంలోనే సిసోడియాను పదవి నుంచి తప్పించారనే ప్రచారం ఉంది. ఈ క్రమంలో సిసోడియాపై ఇచ్చిన నివేదికలో పలు ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. రెవిన్యూ శాఖలో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం పెరగడం, భూ కేటాయింపులు, అనుమతులను మంజూరు చేయడంలో నిబంధనల ఉల్లంఘనలు తెరపైకి వచ్చాయి.రెవిన్యూశాఖలో పనిచేస్తోన్నఓ రిటైర్డ్ ఉద్యోగిపై పలు ఆరోపణలు రావడంతో కొద్ది రోజుల క్రితం అతడిని పదవి నుంచి తప్పించారు. 73ఏళ్ల సదరు ఉద్యోగి.. రిటైర్మెంట్ తర్వాత కూడా రెవిన్యూ శాఖలో పని చేస్తున్నారు. అనుభవం పేరుతో రెవిన్యూ శాఖలో చక్రం తిప్పుతున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో చేసిన భూ కేటాయింపులు వివాదాస్పంగా మారాయి. జిల్లాల్లో భూముల వ్యవహారాల్లో వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, రెవిన్యూ శాఖ ఉన్నతాధికారి పేరుతో పైరవీలు చేస్తున్నట్టు తెలియడంతో అతడిని తొలగించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఐఏఎస్ అధికారికి మాజీ ఉద్యోగికి మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణ జరిగినట్టు సచివాలయ వర్గాలు చెబుతున్నాయి.తమ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగిని తొలగించడంతో కొన్ని కుల సంఘాలు రెవిన్యూ శాఖ కార్యదర్శిపై సీఎంఓలో ముఖ్యమైన అధికారులకు ఫిర్యాదులు చేశాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోస్టుకు ఆర్పీ సిసోడియా ప్రయత్నాలు చేస్తున్నారని తెలియడంతో ఆయన్ని కీలక బాధ్యతల నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు జరిగినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా వ్యక్తిగత ఆరోపణలతో నివేదికలు ఇచ్చినట్టు తెలుస్తోంది.గుంటూరు జిల్లాకు చెందిన బీజేపీ నాయకుడితో ఐఏఎస్ అధికారి సన్నిహితంగా ఉంటున్నాడని నిఘా వర్గాల ద్వారా గుర్తించాయి. సీఎస్ రేసులో ఉన్న ఇతర ఐఏఎస్‌లు అప్రమత్తం కావడం, సిసోడియాను కీలక బాధ్యతల నుంచి తప్పించేందుకు స్కెచ్ వేసినట్టు తెలుస్తోంది.ఆర్పీ సిసోడియా రెవిన్యూ శాఖ బాధ్యతలు నిర్వహించిన సమయంలో "కవి" పేరుతో ఓ ప్రైవేట్ వ్యక్తి పెత్తనం చెలాయించినట్టు తెలుస్తోంది. రెవిన్యూ శాఖ మంత్రి తాలుకా అంటూ గత పది నెలలుగా రెవిన్యూ శాఖలో చక్రం తిప్పాడని ప్రభుత్వ పెద్దలకు సన్నిహితుడు కావడంతో ఆ శాఖ కార్యదర్శి చూసి చూడనట్టు వదిలేశారు. ప్రైవేట్ సంభాషణల్లో ఐఏఎస్ అధికారి చేసిన వ్యాఖ్యలను రికార్డు చేసి సిఎంఓకు చేరవేయడంతో తాజా బదిలీ జరిగినట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో రెవిన్యూ శాఖలో ప్రైవేట్ వ్యక్తుల నిర్వాకంపై కొందరు రెవిన్యూ శాఖ కార్యదర్శిని అప్రమత్తం చేసినా మంత్రి తాలుకాగా ప్రచారం కావడంతో సిసోడియా తేలిగ్గా తీసుకోవడం ఆయన కొంప ముంచినట్టు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో ఆ శాఖ బాధ్యులు సురక్షితంగా ఉంటే ఐఏఎస్ అధికారి మాత్రం బలయ్యారు. మొత్తంగా ఏపీ క్యాడర్ ఐఏఎస్‌లలో నెలకొన్న విభేదాలు తాజా బదిలీలు అద్దం పడుతున్నాయి

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.